

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES.

OFFICIAL REPORT

Tuesday, 27th September 1955.

VOLUME IX — No. 2.

CONTENTS:

[illegible]

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 27th September 1955

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker, (The Hon. Sri. R. Lakshminarasimham Dora in the chair.)

QUESTIONS AND ANSWERS

Short Notice Starred Question

Village-wise language statistics taken for the border areas.

450 - A.

* 2077-D. Q.— SRI P. SUNDARAYYA:— Will the Hon. the Chief Minister be pleased to state :

(*a*) the border areas between Andhra and Madras States for which village-wise language statistics are taken;

(*b*) whether the statistics and maps prepared will be placed on the Table of the House; and

(*c*) whether similar census figures are taken between the Andhra and Mysore States ?

THE HON. SRI B. GOPALA REDDI:—

(*a*) Village-wise language statistics have been collected in respect of the following 16 bilingual taluks lying on Andhra–Madras border.

Chittoor District.

1. Kalahasti.
2. Puttur.
3. Tiruttani.
4. Chandragiri.
5. Palamaner.
6. Chittoor.

Chingleput District.

7. Ponneri.
8. Trivellore.
9. Saidapet.

North Arcot District.

10. Arkonam.
11. Gudiyattam.
12. Wallajahpet.
13. Tirupattur.

Salem District.

14. Hosur.
15. Krishnagiri.

Nellore District.

16. Sulurpet (Taluk)

(b) It will not be possible now to place the statistics and copies of the maps on the Table of the House as the Government have received only one set. The statistics and maps will be published in the form of brochures shortly.

(c) Yes, Sir.

SRI P. SUNDARAYYA :— మైసూరుకున్నూ, ఆంధ్రకున్నూ సరిహద్దు తాలూకాలలో census లెక్కలు తయారు చేశామన్నారు. చేస్తే, ఏ ఏ తాలూకాలకు తయారు చేశారో చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— I have already answered that question, Sir. The statistics and maps would be published in the form of brochures shortly.

SRI P. SUNDARAYYA :— అది వెంటనే అందజేయలేక పోయినప్పటికినీ శాసన సభ్యులు వాటి యొక్క వివరాలు చూడదలచుకుంటే, వారికైనా అవకాశాలు కల్పిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— Brochures ను తొందరలో యిస్తున్నాము. అప్పుడు అవి చూసుకోవచ్చు. ఈ లోపల కావాలంటే వెంకట్రావు గారిని contact చేయండి.

SRI R. B. RAMAKRISHNA RAJU :— ఈ census figures 1951 census ప్రకారమే చేశారా ? అందులో 1931వ సంవత్సరపు census figures కూడా చేర్చారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— బహుశ 1951 census ప్రకారము చేసియున్నారు.

SRI R. B. RAMAKRISHNA RAJU :— 1931 వ సంవత్సరపు census లెక్కల ప్రకారము చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ప్రయత్నము చేస్తాము.

SRI A. KALESWARA RAO :— 1941 census లోనూ, 1951 census లోనూ చాలా అక్రమాలు జరిగాయని, 1931 census మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవలసిందని ఆంధ్రులు complaint చేస్తున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI B. GOPALA REDDI :— 1951 census అక్రమమైనదని 1931 census క్రమమైనదని ఎవరు ఆందోళన చేస్తున్నారో ప్రభుత్వము వారికి తెలియదు.

SRI A. KALESWARA RAO :— గవర్నమెంటుకు వ్రాసిన మెమొరాండము లోనే యిది వున్నదని ముఖ్యమంత్రిగారికి తెలుసునా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ఆ మెమొరాండము నేను చదవ లేదని ఇంతకుముందుగానే చెప్పానుగదా ?

SRI P. NARASIMHAPPA RAO :—ఇట్టి లెక్కలు ఒరిస్సా బార్డరులో కూడా తీసుకున్నారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ప్రస్తుతంలో లేదు.

SRI R. B. RAMAKRISHNA RAJU :— 1951 census figures సరియైనవి కాదని గవర్నమెంటు వారికి తెలియక పోవచ్చునేమోగాని, యీ ప్రశ్న బయలు దేరిన తరువాత 1951 లో మరల census లెక్కలు తయారైనవి. కాబట్టి, 1931 వ సంవత్సరములో తయారు చేసిన census figures కూడా లెక్కలోకి తీసుకోవలెనని గవర్నమెంటువారు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— రామకృష్ణరాజుగారికి మొదటనే నేను జవాబు చెప్పాను. దాని కోసము ప్రభుత్వం ప్రయత్నము చేస్తుంది.

SRI P. NARASIMHAPPA RAO :— తరువాత అయినా ఒరిస్సా బార్డరులో కూడా census figures తీసుకోటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ఒకటి అయిన తరువాత మరొకటి తీసుకుంటే బాగుంటుందేమో అనుకుంటున్నాను.

SRI P. SUNDARAYYA :— సరిహద్దు తాలూకాలలో చంద్రగిరి పేరుకూడా ఉదహరించారు. చంద్రగిరి ఏ రీతిగా సరిహద్దు తాలూకా అవుతుంది ?

THE HON. SRI B. GOPALA REDDI :— చంద్రగిరి సరిహద్దు తాలూకా కాక పోవచ్చును. అయినప్పటికినీ, భోగట్టా సేకరించడములో తప్పు యేమీ లేదను కుంటాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— 1931 వ census figures correct అని, ఆ తరువాత తీసుకున్నవి అనుమానాస్పదమైనవని Provincial Congress Committee వారుకూడా Fazul Ali Commission కు తెలియపరిచి నారు. అందులో గోపాలరెడ్డి గారుకూడా మెంబరుగానే వున్నారు. అందువల్ల యీ 1931 census figures నే ఆధారంగా తీసుకొని మద్రాసు ప్రభుత్వముతో సంప్ర దింపులు జరుపుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— 1931 figures correct అని మనము అంటే కాదని వారు అంటే, యిది తేలేది ఎట్లా ? అది ఏదో తేల్చుకోటానికి మనము ప్రయత్నము చేయాలిగాని, break కావటానికి కాదు. కాబట్టి యివన్నీ కూడా మనస్సులో పెట్టుకొని వ్యవహారాలు జరిపించ వలసి వుంటుంది.

SRI K. SUBBA RAO :— Reorganization Committee Report రేపో మాపో రాబోతున్నదని వదంతులు వున్నవి. కనుక, యిదంతా జరిగి వారు కోరినప్పుడు దాని చర్చసందర్భములో యీ విషయాలన్నీ గూడా ప్రస్తావనచేస్తే బాగుంటుంది గనుక, అంత లోపల దానికి అవసరమైన యీ లెక్కలు సేకరించివుంచితే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

THE HON. SRI B. GOPALA REDDI :— ఈ లోపల జరపడము అనేది ఏమీలేదు. అందువల్ల ఆ ప్రభుత్వముగానీ, యీ ప్రభుత్వముగాని తొందరపడి ఏ నిర్ణయము చేయడము లేదని అంటున్నాను.

SRI P. SUNDARAYYA :— States Reorganization Committee Report రాబోతుంది. కాబట్టి, దాన్ని మనము చర్చించే సందర్భములో census లెక్కలు అవసరము కాబట్టి యీలోపల ప్రకటించటానికి మంత్రి గారు చూడాలని అంటున్నాను.

(No answer.)

SRI A. KALESWARA RAO :— ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినదానిలో ఆతాలూకాలు అన్నీ ద్విభాషాతాలూకాలు అని వారు చెప్పి నట్లుగా విన్నాను. అయితే యివి అన్నీ ద్విభాషాతాలుకాలు "అవును" అని ఎవరు చెప్పారు ? ఏదో తిరుత్తని తాలూకా అంటే అర్థము వున్నది. అట్లాగే హోస్నేరి, తిరువళ్ళూరు కూడా అయితే అయి వుండవచ్చు. కాని కాళహస్తి, పుత్తూరు, సూళ్లూరుపేట, యివన్నీ కూడా ద్విభాషా తాలూకాలని ఎవరు చెప్పారు ? దేని మీద యీ information ముఖ్య మంత్రి గారు తీసుకున్నారు ?

THE HON. SRI B. GOPALA REDDI:— ప్రతి తాలూకాలో కూడా ఏవో కొన్ని గ్రామాలు వుండ వచ్చు. వారు ఆ విషయము అడిగి నప్పుడు వాటి యొక్క భోగట్టా సేకరించడములో తప్పేమీ లేదు. బెజవాడ తాలూకాను గురించి భోగట్టా సేకరించి నప్పటికీ తప్పేమీ లేదు. కాబట్టి సమాచారము మనము సేకరించాము. దాని వల్ల వచ్చే ప్రమాదము యేమీ లేదు అని నామట్టుకు నేను హామీ యిస్తాను.

SRI PILLALAMARRI VENKATESWRLU :— ద్విభాషా తాలూకా అని భోగట్టా సేకరించి నప్పుడు, బెజవాడ కూడా ద్విభాషా తాలూకా క్రింద consider చేసి భోగట్టా సేకరిస్తే ప్రమాదము వున్న దన్న సంగతి మంత్రిగారికి తెలుసునా ?

(No answer.)

SRI P. GOPALU REDDI :— అధ్యక్షా, చిత్తూరు జిల్లా ద్విభాషాజిల్లా అని గాని, తిరుత్తని ద్విభాషా తాలూకా అనిగాని మన ప్రభుత్వం యొక్క రికార్డులో ఎక్కడైన సూచించబడి యున్నదా ?

THE HON. SRI B. GOPALA REDDI :— కొన్ని గ్రామాలలో కొంత మంది యితర భాషలు మాట్లాడేవారు వున్నారనే విషయము ప్రభుత్వము వారు గుర్తించారు.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా, ఈ మధ్యన మద్రాసు ఆర్థిక మంత్రిగారికిని, మన ముఖ్యమంత్రి గారికిని యీ విషయములో కొన్ని ఒడంబడికలు జరిగినవని మద్రాసు ఎసెంబ్లీలో ప్రకటన చేయడం జరిగింది. అదే విధంగా దానిని యిక్కడ కూడా ప్రకటన చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ఒడంబడికలు ఏమీ జరగలేదు.

SRI N. P. CHANGALRAYA NAIDU :— ఇప్పుడు census figures తయారుచేసేటప్పుడు ఒక్క చిత్తూరు జిల్లాలోనేనా, లేక పోతే సేలంజిల్లాలో కూడా యీ లెక్కలు తీస్తున్నారాండి ?

THE HON. SRI B. GOPALA REDDI :— ఎక్కడెక్కడ ఏ ఏ తాలూకాలలో యీ లెక్కలు అవసరమో, అక్కడ మాత్రమే సేకరించారు.

SRI D. RAMABRAHMAM :— రాష్ట్ర విభజనోద్యమము వచ్చిన తరువాత యీ census అంతా కూడ వారి వారి రాష్ట్రములలో వారివారి ప్రభుత్వాలు యీ విషయములో సరియైన ప్రయత్నాలు చేయకుండా వారికి తగిన ప్రకారము యీ 1951 వ సంవత్సరములో census లెక్కలు తయారు చేశారు. కాబట్టి యీ సంవత్సరము అయినా ఉభయ ప్రభుత్వాలు కూడా సమ్మతించి దీనికిముందు జరిగిన census figures ను basis గా పెట్టుకొని ఆ ప్రకారము విభజించటానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:— Census సేకరించే వ్యవహారము అంతా Government of India వారిది. మన State Government వారిది కాదు. వారే యీ వ్యవహారము జరిపిస్తున్నారు కనుక రామబ్రహ్మం గారు చెప్పినది నాకేమీ అర్థము కాలేదు.

SRI P. SUNDARAYYA :— ఈ సరిహద్దుల సమస్య పరిష్కరించటానికి మద్రాసు ప్రభుత్వము కొన్ని సూచనలు చేసిందనిన్నీ, దీనికి ప్రతిగా ఆంధ్ర ప్రభుత్వము మరికొన్ని సూచనలు చేసిందని పత్రికలలో చదివి వున్నాము. ఇవన్నీ సరియైన వేనా ? అవి సరి అయినవి కాకపోతే వారు చేసిన సూచనలు యేమిటి? ఆంధ్ర ప్రభుత్వము దానికి చేసిన ప్రతి సూచనలు యేమిటో చెబుతారా ?

THE HON. SRI B. GOPALAREDDI:— పత్రికలలో ఏమి వ్రాశారో నాకు తెలియదు. నేను వాటిని చూడలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— పోనీ, మన ప్రభుత్వము యేమైనా సూచనలు చేసిందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— వారు కొన్ని సూచనలు చేశారు. వీరు కొన్ని సూచనలు చేశారు. అవి అన్నీ రహస్యముగావుంచితే మంచిదేమోనని అనుకుంటాను.

SRI P. SUNDARAYYA :— పత్రికలలో ఏమి పడిందో నాకు తెలియదని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. వ్రాసిన పత్రికలు 'ఆంధ్రపత్రిక,' 'ఆంధ్రప్రభ,' 'The Hindu,' 'Indian Express,' 'Madras Mail'. వీటి అన్నిటిలోను పడింది, అన్ని పత్రికలలోనూ యీ విషయములు దాదాపుగా పడినవి. అందువల్ల పత్రికలలో పడిన విషయాలు, యిటువంటివి ప్రభుత్వానికి సంబంధించినవి చాలా ముఖ్యమైనవి కాబట్టి, అవన్నీ authoritative గా తీసుకోవచ్చునా ? ఆ సందేహము నివృత్తి చేసుకోటానికి అడిగాను. ఆ సంగతులు నిజమేనా ? కాదు అని అంటే నిజమైన సంగతులు యేమిటో చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— పత్రికలలో పడిన విషయాలు అన్నీ authoritative గా తీసుకుంటే ప్రమాదము వుంటుందని నా అభిప్రాయమును మనవి చేశాను.

SRI T. PAPA RAO :— ఒరిస్సా బార్డరులో యీ census లెక్కలు తయారు చేయటానికి ఒరియా ఆఫీసర్లను వేసినందువలన చాలా mischief జరిగింది అనినీ, తెలుగు వారిని కూడా ఒరియాలుగా చేసిచూపిస్తున్నారన్న సంగతి ఏమైనా ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI B. GOPALA REDDI :— అక్కడక్కడ complaints చేస్తుంటే, వింటూ వుంటాము. అంతేకాని, అంతకంటె ఎక్కువ భోగట్టా మాకేమీ లేదు.

SRI R. B. RAMAKRISHNA RAJU :— వీలయినంత త్వరలో భోగట్టా సేకరిస్తామని మంత్రిగారు సెలవిచ్చారు. ఆ లెక్కలు తయారు చేసినప్పుడు, ఆ statement లో 1931 లెక్కలు కూడా వేసి తయారుచేస్తే బాగుంటుంది. ఆ ప్రకారము చేయిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— ఆలోచించబడును.

SRI P. RAJAGOPAL NAIDU :— హోసూరు, క్రిష్ణగిరి తాలూకాలలో census figures కూడా సేకరించారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— నా జవాబులోనే 'అవును' అని చెప్పాను గదండి.

SRI L. LAKSAMANA DAS :— అధ్యక్షా, యీ census figures సరిగా లేవు కాబట్టి 1931 వ సంవత్సరపు census figures ప్రకారము ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో, అంటే, ఒరిస్సా, మైసూరు, హైదరాబాదు, మద్రాసు రాష్ట్రములతో మనము ఏదైనా అంగీకారముగా, ఆ గవర్నమెంటు మన గవర్నమెంటు కూర్చుని, నిర్ణయాలు చేస్తే బాగుంటుందేమో దాన్ని గురించి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI·— ముందు ఏదో ఒక వైపు నుంచి ప్రారంభిస్తే అంతా సమగ్రముగా అయినప్పుడు, యితర చోట్లలో గూడా ప్రారంభించటానికి వీలవుతుంది. నిన్నటి వరకూ మనం సంయుక్త మద్రాసు రాష్ట్రములో వున్నాము కాబట్టి మనము ఆ వ్యవహారము అంతా తేల్చుకుంటే మంచిదేమోనని నా అభిప్రాయము.

SRI S. VEMAYYA :— ఈ రకంగా census figuers తయారు చేసే విషయములో మద్రాసు రాష్ట్రములో interest ఉన్న కొంతమంది ఉద్యోగస్థులు న్యాయముగా క్రమ పద్ధతిని సరియైన లెక్కలు సేకరించకుండా, మద్రాసు రాష్ట్రానికే అనుకూలంగా వుండే లెక్కలను తయారు చేసినట్లుగా కొన్ని విజ్ఞప్తులు కూడా వచ్చాయి. ఈ విషయము కూడా అక్కడ జరిగిన శాసనసభ ఎన్నికలలో చూచాము, కాబట్టి అటువంటి లెక్కలను consider చేయకుండా, మరల దర్యాప్తు జరిపించి, సరియైన ఉద్యోగస్థులను వేసి లెక్కలు తయారు చేయించటానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— అది "too wide an allegation" అనుకుంటాను. ఉద్యోగస్థులు అందరు అక్కడ ఏదో ప్రభుత్వానికి అనుకూలంగా, వారు వారి యొక్క భాషకు అనుకూలంగా లెక్కలు తయారు చేశారనేది ఒప్పుకొనటానికి అంత వీలు లేదేమో అనుకుంటాను—

Starred Questions

Family Planning Clinics:

418 -

* 527 Q.— SRI P. RANGA REDDI :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the steps taken by the Goverenement for starting family Planning Clinics and to popularise Family Planning ;

(b) whether any special training is given to medical students; and

(c) how many hospitals in the State are provided with doctors who are specially trained in methods of Family Planning?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Five Family Planning clinics have been opened in the following hospitals:

(1) King George Hospital, Visakhapatnam.
(2) Head-quarters Hospital, Kakinada.
(3) Head-quarters Hospital, Guntur.
(4) Head-quarters Hospital, Kurnool, and in the
(5) Municipal Maternity and Child Welfare Centre and Maternity Home, Kurnool.

(b) No special training is given to Medical students in Family Planning.

(c) The four hospitals and the Maternity and Child Welfare Centre and Maternity Home referred to above are provided with doctors trained in the methods of Family Planning.

SRI P. RANGA REDDI:—ఈ Family Planning కేంద్రాలలో సలహాలు మాత్రమే ఇస్తారా? చికిత్స కూడా చేస్తారా? మంత్రిగారు ఎప్పుడయినా దీని సహాయము పొందినారా?

THE HON. SRI K. VENKATA RAO ;— ఇది అమల్లోకి రాకపూర్వమే ఎన్నో సంవత్సరముల క్రితమే దీనిని అమలులో పెట్టుకొన్నాను. అందులో సృష్టి విధాతలైన రంగా రెడ్డిగారికి సహాయము కావలయునంటే ఇప్పిస్తాము. ప్రస్తుతం అక్కడ సలహా మాత్రమే ఇస్తున్నారు.

SRI P. RANGA REDDI :— ఈ చికిత్సను మొగ డాక్టర్లు చేస్తున్నారా లేక ఆడ డాక్టర్లు చేస్తున్నారా?

THE HON. SRI K. VENKATA RAO :— ప్రస్తుతము ఆడ డాక్టర్లే చేస్తున్నారు.

SRI B. RATHNASABHAPATHI :— మొన్ననే మద్రాసులో మెడికల్ ప్రదర్శనములో ఈ ప్లానింగును గురించి చాలా బాగా చూపించారు. మన ప్రభుత్వము వారు కూడా ఇటువంటి ప్రదర్శనమును కర్నూలులో ఏర్పాటు చేస్తారా?

27th September 1955]

THE HON. SRI K. VENKATA RAO :— ప్రభుత్వము, ఏూపాయిలు లేనందు వల్ల, ఆలోచించడము లేదు.

SRI S. BRAHMAYYA:— ఇట్టివి 5 కేంద్రాలు వున్నాయన్నారు. ఏలూరు పురపాలక సంఘము తరపున కూడా ఒక కేంద్రము స్థాపించారు. వీటిని గురించి ప్రజలకు బోధ పడడము లేదు. అందు వల్ల ప్రజలకు ప్రభోదము చేయడానికి ప్రచారకులను ప్రభుత్వము వారు ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— మంత్రులను అనుసరించ మని బ్రహ్మయ్యగారి ద్వారా ప్రజలకు అప్పీలు చేస్తున్నాను.

SRI P. ANTHONY REDDI :—ఈ కేంద్రాలవల్ల ముఖ్యముగా జాతికే ముప్పు అని గొప్ప గొప్ప డాక్టర్లు చెబుతున్నారు. అందువల్ల ఈ కేంద్రాలను మూసివేస్తే బాగుంటుందేమో ప్రభుత్వము వారు ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— చేయరు.

SRI N. P. CHENGALRAYA NAIDU :— ఈ కేంద్రాలలో పెండ్లికాని స్త్రీలను డాక్టర్లుగా నియమిస్తున్నారు. వారికి బాగా తెలుసునా ?

THE HON. SRI K. VENKATA RAO :— వారు చేసే బోధ బాగా నచ్చుతుందని.

SRI K. BRAHMANANDA REDDI:—'Methods of Family Planning. అన్నారు. అవి ఏమిటో చెప్పగలరా ? Simple and effective methods ఏవైనా రెండు చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :— నేను అందులో శిక్షణపొందలేదు. అందువల్ల నాకు తెలియదు. ప్రశ్న వేసినటువంటి సభ్యులు కూడా అది ఆచరణలో పెడుతున్నారు కనుక వారి అనుభవము ఎప్పుడు అయినావిడిగా మెంబర్లకు ఉపన్యాస పూర్వకంగా వినిపించ వలసినదని కోరుతున్నాను.

SRI S. RANGANATHA MUDALIAR :— If the idea of planning is against religion, instead of the State associating itself with this, is it not better to leave to individuals their own planning ?

THE HON. SRI K. VENKATA RAO :— ఈ సిద్ధాంతములను జాతిపిత గాంధీజీ చాలాకాలము బోధించారు. ఇప్పుడు మనము ఆ విధముగా బోధించగలిగిన సామర్థ్యము లేము. అందువల్ల ప్రభుత్వమే చర్యలు తీసుకోవలసిన అవసరము ఏర్పడుతోంది.

SRI S. BRAHMAYYA :— మంత్రిగారు జవాబు చెబుతూ మంత్రులను అనుసరించమన్నారు. ఏ మంత్రిని అనుసరించ మంటారో అర్థము కావడములేదు. ఈ కేంద్రాల్లో సంతానవంతులు నిస్సంతానవంతులుగాను, నిస్సంతానవంతులు సంతానవంతులుగాను అవడానికి వీలున్నదని విన్నాను. ఆ విషయము గురించి మంత్రిగారు తెలియజేస్తే సంతోషిస్తాము.

THE HON. SRI K. VENKATA RAO :— రెండవ భాగము అక్కడ లేదు. మొదటి భాగమునకు నా మిత్రులకు నన్ను అనుసరించ మని చెబుతున్నాను.

SRI RAJA K. RAMACHANDRA RAJU BAHADUR :— ఇది ఆరోగ్యమునకు భంగకరము అని చెబుతున్నారు. అది ఎంత వరకు యదార్థము ?

THE HON. SRI K. VENKATA RAO :—ఇంతవరకు ప్రభుత్వమునకు వచ్చిన సంజాయిషీ ప్రకారము, శరీరానికి, సంఘానికి ఎటువంటి నష్టము లేదు. పూర్వము దీనిని గురించి ఋషులు బోధించే వారు. ఇప్పుడు డాక్టర్లు బోధిస్తున్నారు. కాని వినే వాళ్లు మాత్రము తక్కువ అవుతున్నారు.

SRI K. SUBBA RAO:— భారతీయ సిద్ధాంతము ప్రకారము అష్టను గర్భంలో పుట్టు శిశువులు ప్రపంచములో మేధావంతులుగానూ, బుద్ధి మంతులుగాను, బలవంతులుగాను వుంటారని తేలింది కనుక దీనిని 8 గర్భములు అయిన వారికి ఆచరణలో పెట్ట వలసినదని నా కోరిక.

THE HON. SRI K. VENKATA RAO :— దానిని ఎవరూ ఒప్పుకోరు. కాని సాధారణముగా ఒకరు ఎప్పుడు మంచిది అంటారో, ప్రపంచములో ఆసిద్ధాంతము గురించి ఏదేశంలోనూ, ఏ మతములోను ఒప్పుకోరు. ఈ సమాచారం సుబ్బారావుగారికి ఎక్కడ నుంచి వచ్చిందో నాకు తెలియడము లేదు.

SRI P. VENKATA SUBBAYYA :— ఈ కేంద్రములలో సంతాన నిరోధానికి సలహా మాత్రమే ఇస్తారా, ఆపరేషనులు కూడా చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:— ఒక గదిలో సలహాలు చెబుతారు. దాని ప్రక్క గదిలోకి వెడితే ఆపరేషను చేస్తారు.

SRI P. RAJAGOPALA NAIDU :— ఈ family planning లాభదాయకము అనుకుంటే, medical students కు స్పెషలు ట్రైనింగు ఇప్పిస్తారా ?

MR. SPEAKER :— That has already been answered in the main question.

SRI V. VISWESWARA RAO :— Family Planning చాలా మంచిదని ప్రచారం చేయాలని మంత్రి గారు అంటున్నారు. రాష్ట్రంలో అయిదు centres మాత్రమే ఉన్నాయి. మిగిలిన 11 జిల్లాలలో ప్రతి హాస్పటలులోనుఉంచ డానికి ప్రయత్నం చేస్తారా.

THE HON SRI K. VENKATA RAO :— ఇప్పుడు చేసే యత్నం సఫలీకృతం అయితే మిగిలిన చోట్ల పెట్ట డానికి యత్నం చేస్తాము.

MR. SPEAKER :— questions No. 426, 427 and 428 will be taken up together.

T. B. cases admitted into Government Sanatorium at Nellore.

426 —

* 158-A. Q.— SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the number of T. B. cases admitted into Government Sanatorium at Nellore ;

(b) the number of deaths; and

(c) the number of cases cured for the year ending 1954 ?

THE HON SRI K. VENKATA RAO :—

(a) 124
(b) 2
(c) 110

Bed strength in the Nellore T. B. Hospital.

427 —

* 265 Q.— SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there are proposals with the Government to increase the bed strength in the Nellore T. B. Hospital now ?

THE HON. SRI K. VENKATA RAO :—

Sri T. Rami Reddi and Sri Laxminarasa Reddi of Nellore have offered contributions respectively of Rs. 40,000 and Rs. 20,000 for the constructions of 40 and 20 bed wards. If the proposals materialise, then the bed strengtn will be increased.

Improvements to the T. B. Hospital at Nellore.

428 —

* 865-A. Q.— SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Government have received any representation, dated 26th April, 1955 from the public at Nellore regarding the improvements to the T. B. Hospital, Nellore; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI K. VENKATA RAO :—
(a) The answer is in the negative.
(b) Does not arise.

SRI S. VEMAYYA :— అక్కడ public డబ్బు ఇస్తాము అని చెప్పారు కదా. ప్రభుత్వం త్వరగా rooms కట్టించి bed strength increase చేయడానికి ఎందుకు పూనుకోరో చెబుతారా ?

THE HON. SRI K. VENKATA RAO :— ఈ విషయంలో రాష్ట్రం మొత్తానికి అంచనా తయారు చేశాము. T. B. sanatoria 10,000 beds తో కట్టితే 150 లక్షల రూపాయిలు maintenance కు ఖర్చు చేయాలి. Recurring expenditure భరించే స్థితిలో లేము కనుక నెమ్మదిగా రెండవ పంచవర్ష ప్రణాళికలో T. B. sanatoriums హెచ్చు చేయడానికి చూస్తున్నాము.

SRI K. V. S. PADMANABHA RAJU :— ఆంధ్రలో sanatoria ఎన్ని ఉన్నాయి ? ఇంకా ఎక్కడ పెట్టాలని proposals ఉన్నాయి ?

THE HON. SRI K. VENKATA RAO :— గుంటూరులోను, విశాఖపట్నంలోను పెట్టాలని ఉన్నది. కర్నూలు జిల్లాలో రెండు లక్షల రూపాయిలు ఇస్తాము అన్నారు. 50 వేల రూపాయిలు వచ్చినట్లయితే దగ్గరలో ఎక్కడో అక్కడ పెట్టాలని అనుకుంటున్నాము.

SRI B. SANKARAIAH :— ఇపుడు నెల్లూరు హాస్పటలులో రోగుల కంపరికి కలిసి ఒక డాక్టరు ఉన్నాడు. Staff తక్కువగా ఉన్నది. Operation facilities కూడా అక్కడ లేవు. దీనిపై చర్య తీసుకుంటారా ?

THE HON. SRI K. VENKATA RAO :— గవర్నమెంటు ఆధీనంలో ఉన్నది నెల్లూరు హాస్పటలు ఒకటే. దాని విషయంలో చేయగలిగింది అంతా చేస్తున్నాము.

27th September 1955]

SRI C. SUBBARAYUDU :— ప్యాపలిలో T. B. Sanatorium ఏర్పాటు చేయడానికి ఇదివరలో. ఆలోచన ఉన్నది ఇప్పుడు ఆఆలోచనఉన్నదా, విరమించ బడినట్లేనా ?

THE HON. SRI K. VENKATA RAO:— ప్యాపలిలోను, తరువాత ఆలోచించ బడిన గాడిద మడుగు అనే గార్గేయపురంలోను కూడా ఫ్లోరిన్ ఉండడం వల్ల నీళ్లు అక్కడ సరిగా దొరక్క పోవడంవల్ల, అదే Sanatorium జగన్నాథ గట్టు దగ్గర పెట్టాలని ప్రస్తుతం ఆలోచనలో ఉన్నది.

SRI MAHAMMAD RAHAMATULLAH SHAIK:— కడపలో sanatorium పెట్టాలని అనుకుంటున్నారా ?

THE HON SRI K. VENKATA RAO :—కడప Municipal Chairman గారు 4 లక్షల రూపాయిలు ఇప్పిస్తే త్వరలో పెట్ట డానికి ప్రయత్నం చేస్తాము.

SRI MAHAMMAD RAHAMATULLAH SHAIK:— మునిసిపాలిటీ దగ్గరనుం ఏ, లక్ష రూపాయిలుఉంటే protected heater, land ఇస్తాము అని రిపోర్టు వచ్చిందా ప్రభుత్వానికి ?

THE HON. SRI K. VENKATA RAO :— ఇచ్చినా మొత్తానికి శతాంశంలో ఒకటి అవుతుంది కాబట్టి సరిపోదు.

SRI M. NAGI REDDI:—ఇందులోచేరిన రోగులను cure కాకముందే పంపించి వేసి, క్రొత్త రోగులను చేర్చుకుంటున్నారు. పూర్తిగా cure అయే వరకు ఉంచాలని instructions ఇస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— సాధారణంగా పనిచేస్తే క్రొత్త patients ను చేర్చుకునే అవకాశం ఉండదు.

SRI B. SANKARAIAH :— నెల్లూరు T. B. Sanatorium లో వందల కొద్ది out patients వస్తే ఉండడానికి షెడ్డుకూడ లేదు. ఒకే డాక్టరు ఉన్నాడు. నర్సులు తొమ్మిదిమందికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. staff ను increase చేస్తారా?

THE HON. SRI K. VENKATA RAO ;— ఉన్నదే నెల్లూరు ఒకటి, ఖర్చు పెట్టవలసింది దానిమీదనే ఖర్చు పెట్టడానికి నిశ్చయించాము.

MR. SPEAKER :— Questions Nos. 529 and 451 will be taken uptogether.

Production of Educational certificates by Elementary School Teachers of West Godavari District :

529 —

* 1397 Q.— SRI VAVILALA GOPALAKRISHNAYYA : } Will the
SRI B. AUDINARAYANA : } Hon. the
Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Elementary School teachers of the West Godavar District Board are not paid their salary unless they produce their educational certificates though they possess the T. S. L. C. certificates; and

(b) if so, why ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The answer is in affirmative.

(b) The Divisional Inspector of Schools Kakinada issued a circular requiring the production of educational certificates in order to verify their genuineness as certain cases of bogus certificates came to notice.

Production of general educational certificates by elementary school teachers :

451 —

* 978 Q.— SRI M. RAJESWARA RAO :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Divisional Inspector of Schools, Kakinada, issued a circular directing all elementary school teachers to produce their general educational qualification certificates before the Inspecting Officers not-withstanding the fact that they possess their Training School-Leaving Certificates with them.

(b) whether instructions were also issued by him to stop the salaries of the teachers who fail to produce them: and

(c) if so, the reasons therefor ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) The circular was issued in order to verify the genuineness of the general educational certificates of the teachers, as certain cases of bogus certificates came to notice.

SRI. VAVILALA GOPALAKRISHNAYYA :—ఇదంతా certificates తీసుకున్నవారు 10, 15 సంవత్సరాలు క్రిందట వాస్తున్నారు. ఇవి చూపిస్తేనే కాని T. S. L. C లో చేర్చుకోరు. ఇవి వారిదగ్గర ఉంచుకుని Transfer certificate మాత్రమే ఇస్తారు, ఇప్పుడు certificate కావాలంటే ఎక్కడనుంచి ఇస్తారు? ఇవి ఉన్నవే కనుక ఆ విధంగా భావించి ఇబ్బంది పెట్టకుండా ఉంటారా?

THE Hon SRI B. GOPALA REDDI :— ఇబ్బంది తగ్గించాలని Director గారికి తెలుసును. మేము కూడా వ్రాశాము. దొంగ certificates దృష్టిలోనికి వచ్చినపుడు verify చేయాలంటారా, అక్కరలేదంటారా?

SRI M. R. APPA RAO :— ఈ certificates verify చేయించటం వల్ల bogus certificates ఎన్ని తేలినాయి?

THE HON. SRI B. GOPALA REDDI :—కొన్ని notice లోనికి వచ్చాయి. దర్యాప్తు చేస్తున్నారు. పోలీసువారికి కూడా complaint చేశారు.

SRI A. BAPINEEDU :— West Godavari జిల్లాలో నిడదవోలు స్కూలు తగులబడి పోయింది. అక్కడ ఉండే Headmaster ఈ bogus certificates ఇస్తున్నారు అని ప్రభుత్వంవారి నోటీసు లోనికి వచ్చిందా? అతని మీద పోలీసుకేసు పెట్టారా?

THE HON. SRI B. GOPALA REDDI :— దానిని గురించి విచారిస్తాము.

SRI N. SREENIVASA RAO :— ఈ bogus certificates company మా West Godavari లోను బయలు దేరింది. అతనిని ప్రభుత్వంవారు పట్టుకుని శిక్షించారు. అతడు మళ్ళీ బైటకువచ్చి అదేకంపెనీ సాగిస్తున్నట్లు rumour గా ఉన్నది. దీనిని గురించి ఏమైనా దర్యాప్తు చేస్తున్నారా?

THE HON. SRI B. GOPALA REDDI :— పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. Educational department వారు కూడా జాగ్రత్తగా ఉంటున్నారు.

SRI V. VISWESWARA RAO :— జీతాలు ఇచ్చినపుడు వీటిని produce చేయాలనే బదులు దానికన్న training schools లో చదువునపుడు general educational qualifications certificates produce చేస్తుంటారు. కాబట్టి వాటిని ఆధారంగా చేసుకుని, వీటిని పరిశీలించడానికి ప్రభుత్వం [illegible]

THE HON. SRI B. GOPALA REDDI :— పరిశీలించడానికి circular ఇచ్చారు. కొంతమందికి ఇబ్బంది ఉన్నసంగతి డైరక్టరు గారికి చెప్పాము. ఏదైనా దర్యాప్తులో ఉండి, అనుమానాస్పదంగా ఉన్న cases withhold చేసి మిగతావారికి grants త్వరంగా ఇవ్వాలని చెప్పాను.

SRI S. VEMAYYA :— దర్యాప్తులో ఉన్న cases లో జీతాలు ఇవ్వకుండా ఉండడం కాని, punishments ఇవ్వకుండాదర్యాప్తు పూర్తి అయిన తరువాత అంతా తేలిన తరువాత punishments ఇవ్వడానికి తాత్కాలిక punishments ఉపసంహరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— Rent మంజూరు చేయకుండా ఉన్నారు. అంత మాత్రమే దొంగ certificates పట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

Payment of grants to teachers of aided schools in Cuddapah district.

452 —

* 989 Q.—SRI P. VENKATASUBBAYYA :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government are aware that the teachers of the aided schools in the Cuddapah district are not paid the grants in time; and

(b) if so, the action taken by the Government to redress their difficulties ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The Government understand that there was delay in the issue of grant bills for January and February 1955.

(b) On complaints received regarding late disbursement of grants to teachers of aided schools in Guntur, East Godavari, Chittoor and Anantapur District, instructions have been issued to the Director of Public Instruction to see that such delays are avoided.

SRI P. VENKATASUBBAYYA :— ఏ మాసము జీతాలు ఆ మాసములో ఇవ్వడంలేదు. గతమాసము జీతం ఈ మాసము 15, 20 తేదీలకు ఇస్తున్నారు. ఒక్కొక్కసారి రెండు నెలలకు వస్తున్నవి. కాబట్టి పోయిన నెలజీతమైనా ఈ నెల ఇచ్చేటట్లు ప్రభుత్వం చేస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— గత నెలజీతాలు ఈ నెల 20 లోపున ఇవ్వాలని strict instructions ఇచ్చి ఉన్నాము.

SRI B. RAJAYYA :— శ్రీకాకుళం జిల్లాలో పనిచేస్తున్న untrained teacher లకు జానువరినుండి నేటి వరకు జీతాలు ఇవ్వడము లేదని ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI B. GOPALA REDDI :— తెలియదండి.

SRI S. NARAYANAPPA :— Aided schools కు building grants, furniture grants ఇవ్వడంలేదు. ప్రభుత్వంవారు చక్కగా పనిచేసే స్కూళ్ళకు ఈ గ్రాంట్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

MR. SPEAKER:— That is a different question; it is not payment of salaries.

Touring and permanent cinema licences.

453 —

* 248 Q.—SRI S. VEMAYYA :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state the number of (i) touring cinema licences, and (ii) fixed cinema licences issued for the year 1954 ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) 148 touring cinema licences and (ii) 250 permanent cinema licences were issued in 1954.

The above figures include renewals also.

SRI S. VEMAYYA :—ఈ టూరింగు సినిమాలకు స్థానికముగా ఉన్న సినిమాలకు పరస్పరము తగాదాలు రాకుండ చెయ్యడానికి ప్రభుత్వము ఎట్టి విధానము అవలంబిస్తున్నదో తెలుసుకోవచ్చా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇన్ని వేల జన సంఖ్యకు ఒక సినిమా అని రూల్సు ఉన్నాయి. కలెక్టరు లైసెన్సు ఇస్తూ ఉంటాడు, ఎక్కువ [illegible] లేకుండా చూసి కంట్రోలు చేస్తూ ఉంటాడు కలెక్టరు. ఆ ప్రకారము rules అనుసరించి ఇస్తూ ఉంటారు.

SRI PRAGADA KOTAIAH :— సినిమాల వ్యాపకము వల్ల అవినీతి హెచ్చుతుంది కాబట్టి సినిమాల సంఖ్య పెరగకుండా చూస్తారా.

THE HON. SRI N. SANJEEVA REDDI:— అవినీతిని ప్రోత్సహించేవి అన్నీ కనుక ఉన్నాయి. చట్టము ద్వారా ఎప్పుడూ కూడా control చెయ్యలేము - నా విశ్వాసము.

SRI SHAIK MOULA SAHEB :— పరదేశపు సినిమాలు ఎక్కువగా చూసి నందువల్ల ఏదో ఒక పని నేర్చుకోవాలనే విధానము చూపిస్తారు. ఈ దేశములో కోటయ్యగారు చెప్పినట్లు దురాచారములు దుర్వృత్తాలు ప్రబలం కాకుండా చూసే విధానము ఆంధ్రరాష్ట్రములో అమలు పరుస్తారా ?

MR. SPEAKER :— There is a Censor Board for it.

THE HON. SRI N. SANJEEVA REDDI:— మన ప్రభుత్వం Cinema field ను control చేస్తుంది. మన ఇష్టం వచ్చిన సినిమా తీయవచ్చునుగాని నష్టపడవచ్చు వ్యక్తులు వ్యవహారము చెయ్యలేరు. వారికి స్వేచ్ఛ ఉంటే వారిష్టంవచ్చేవి తీసుకుంటారు చాలా అవినీతిగా ఉంటే దానిని రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉంది.

SRI M. R. APPA RAO :— కొత్త సినిమాలకు లైసెన్సులు ఇచ్చే టప్పుడు ప్రతి సినిమా Hall కు ఒక stage లేకుండా ఉండ కూడదని ప్రతి Hall నెలకు ఒకసారి అయినా నాటకాలకు ఇవ్వవలెనని కండిషను పెడతారా? నాటక కమిటీ వారు ఆ విధముగా తీర్మానము చేశారు కాబట్టి ప్రభుత్వం వారు ఆ విధముగా ఆర్డరు చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI — నాటకాలు వేసే దానికి అనుమతి ఇవ్వ వచ్చును. కాని వేసే పుణ్యాత్ములు కావద్దూ! నాటకాల విషయం తగ్గిపోతోంది దని అప్పారావు గారికి తెలుసును. అలాంటి కండిషను లేనప్పటికి నాటకాలు వేసినప్పుడు cinema proprietor వద్దకు వెళితే oblige చేస్తారు. Permanent cinema halls కు సరైన stage ఉంటుంది. Touring cinema లకు stage ఉండదు.

SRI S. RANGANATHA MUDALIAR :— Does the Government know that in many of the pictures our gods and saints are parodied? Will the Government see its way to issue instructions that such pictures are banned?

THE HON. SRI N. SANJEEVA REDDI— To my knowledge I have not seen any such Telugu pictures.

SRI A. KALESWARA RAO :— ఆంధ్ర దేశములో చాలా మంది నటకులు ఉన్నారు. Cinema halls వారిని రానివ్వడములేదు. ఇన్నిసార్లు నాటకాలకు ఇవ్వాలనే విషయము ఉపముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఎక్కడనో ఒక hall ఇవ్వనంటే అన్ని cinema halls కు వర్తించేటట్లు చెయ్యడం అనవసరమేమో అనుకుంటున్నాను. కాళేశ్వరరావు గారు దీర్ఘముగా ఆలోచించి కారణాలు [illegible] నచ్చచెబితే ఆలోచిస్తాను.

[illegible]

SRI P. SURYANARAYANA :— అధ్యక్షా, ఈ నాటకపు వాళ్లు సినిమా థియేటర్లకు వచ్చి 300/-, 500/- నిర్ణయించుకొని అద్దెకూడా ఇవ్వకుండా వెళ్ళి పోతూ ఉంటారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

MR. SPEAKER :— ప్రభుత్వం ఏమి చెయ్యగలదు.

SRI B. APPA RAO :— పట్టణాలలో మునిసిపలు ఉద్యోగస్తులు సినీమాలకు ఫ్రీగా వెళ్లి యజమానులను ఇబ్బంది పెట్టడము పరిపాటిగా ఉంది. ఇందు విషయమై ప్రభుత్వానికి ఏమైనా complaints వచ్చినవా.

THE HON. SRI N. SANJEEVA REDDI:—వాళ్లుకూర్చోని స్వీకార్చుంటారు. రావద్దంటే ఎవరూరారు. అలాగైతే M. L. A. ల మీద పోలీసువారి మీద ఇంకెవరి మీదైనా చెప్పవచ్చును. దానిని గురించి ప్రశ్నలు వెయ్యడం బాగాలేదు. రావద్దంటే ఎవరూ రారు. ఇందులో వారికి ఎన్నో obligations ఉండ వచ్చును.

SRI D. KONDIAH CHOUDARI :— మంచి మంచి cinema లు సంఘానికి మేలుచేసేవి ఎవరైనా తీస్తే ప్రభుత్వంవారు గ్రాంట్లు ఇచ్చి అలాంటి pictures తియ్యడానికి సదుపాయాలు కలుగ చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— గవర్నమెంట్లు ఆఫ్ ఇండియా వారు అలాంటిది ఏదో చేస్తున్నారు. Propaganda films తీస్తున్నారు.

SRI P. RAMACHARLU :— సినిమాలకు advertisements చెయ్యడంలో తప్పెట్ల తాళాలు చాలా ఘోరముగా ఉంటున్నవి. అవి ఉపయోగించ కుండా ban చేస్తారా? Paper ల advertisement చేసుకునే వాటికి లైసెన్సు ఇస్తే బాగుంటుందనే నా సలహా. అది ఆలోచిస్తారా?

THE HON. SRI SANJEEVA REDDI :— Advertisements attractive గా ఉండాలంటే శబ్దము ఎక్కువ ఉండాలని వారి భావము. చట్టము ద్వారా నిరోధించ నక్కరలేదు. సలహా ఇస్తే సరి పోతుంది.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—ఆంధ్ర రాష్ట్రంలో Andhra Cinema అనేది వైజాగులో start అయింది. అది ఏ స్థితిలో ఉందో కూడా నాకు తెలియదు. పునరుద్ధరణ చేయిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— వారు వైజాగుకు దగ్గరగా ఉన్నారు వారే వెళ్లి తెలుసు కుంటే బాగుంటుంది.

SRI PRAGADA KOTAIAH ;— అధ్యక్షా, సంస్కారం చట్టములవల్ల సాధ్యము కాదంటున్నారు. అయితే మద్యపాన నిషేధం రద్దు చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— మేము అమ్మము, అది దురాచారం, మేము దానిని ప్రోత్సహించము అన్నాము. ప్రభుత్వమే అంగళ్ళు పెట్టి వ్యభిచారం అవినీతి ప్రోత్సహించము అన్నాము.

Opening of a Deputy Tahsildar's office at Amaravathi.

454 —

* 596 Q.—SRI G. RAMASWAMI REDDI :— Will the Hon. the Minister for Revenue be pleased to state whether there is any proposal to have a Deputy Tahsildar's office at Amaravathi ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

The answer is in the negative

SRI K. BRAHMANANDA REDDI:—అమరావతి సత్తెనపల్లి తాలూకాలో ఉంది. అమరావతి నుంచి సత్తెనపల్లి రావలెనంటే గుంటూరు మీదుగా తప్ప వేరే మార్గము లేదు. చాలా మూలలో ఉన్నది. అది historic place, ప్రాముఖ్యత ఉన్నది కాబట్టి ప్రభుత్వం తిరిగి Deputy Tahasildar's office పెట్టడం గురించి ఆలోచిస్తారా ?

THE HON. SRI K. CHANDRA MOULI ;— అమరావతి సత్తెనపల్లి తాలూకాలో ఉంది. అమరావతి నుంచి సత్తెనపల్లి వెళ్ళ డానికి గుంటూరు మీదుగా రావలెనని నాకు కూడా తెలుసును. అమరావతి సత్తెనపల్లి తాలూకాలో ఉండే కన్న అమరావతి, నరుకుళ్ళపాడు, ఆ ప్రక్క నున్న ఒకటి రెండు గ్రామాలను గుంటూరు తాలూకాలో కలిపి తాడికొండ firka లో ఉంచ డానికి అవకాశం ఉండేటెలా ఆలోచిస్తాము. అటువంటిది సాధ్యము కానప్పుడు అది కూడా ఆలోచిస్తాము.

SRI G. RAMASWAMI REDDI ;— అధ్యక్షా, ఆలోచించేవరకు చాలా కాలయాపన జరుగవచ్చును. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ప్రజలకు తాత్కాలిక వసతి కలుగచేసే ఉద్దేశము ఉన్నదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇప్పుడు అదే ఆలోచిస్తు న్నాము, త్వరలోనే ఆర్డరు ప్యాసుచేస్తాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— సత్తెనపల్లినుంచి అమరావతి వెళ్లడానికి చాలా కష్టముగా ఉంది. తాడికొండ ఫిర్కాలో కలిపేబదులు పెదనందిపాడు నుంచి అమరావతి రోడ్డు బాగు చేయించుతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— రోడ్డు వేసినా అమరావతి వారికి గుంటూరు రావడము తేలిక; కాని సత్తెనపల్లి పోవడంకష్టం.

Malaria allowance granted to District Board Servants.

455 —

* 79 Q.—SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether all the District Board servants are granted malaria allowance; and

(b) if so, the locality wherein such payment is made at present ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) No, Sir,

(b) Does not arise.

SRI S. VEMAYYA :— మలేరియా ఉన్న ప్రదేశాలలో ముఖ్యంగా coastal areas లో మలేరియా allowance ఇవ్వాలని 1951వ సంవత్సరములో గవర్నమెంటు వారు ఒక ఉత్తరువు పాస్ చేశారు. కాని ఆ ఉత్తరువు ప్రకారం జిల్లా బోర్డు ఉపాధ్యాయులకు మలేరియా allowance ఇవ్వ లేదు. ప్రస్తుతం malaria allowance వాళ్ళకి ఇవ్వడానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తుందా ?

THE HON SRI K. VENKATA RAO:—క్రమేణా మలేరియా రాష్ట్రం అంతా వ్యాపించింది. మలేరియాను అరికట్టడానికి లక్షలాది రూపాయిలు W. H. O వారూ, Government of India వారూ, ఆంధ్ర ప్రభుత్వం వారూ ఖర్చు పెడుతున్నారు. మళ్ళీ allowance లు కూడా ఇవ్వడం మొదలు పెట్టినట్లయితే మనకు శక్తిసామర్థ్యాలు లేవు గనుక ఆ విషయమై ప్రస్తుతం ఆలోచించడానికి వీల్లేదు.

SRI S. VEMAYYA :— అధ్యక్షా, 1951 వ సంవత్సరంలో మలేరియా allowance ఇవ్వమని ప్రభుత్వం pass చేసింది. కాని జిల్లాబోర్డు ఉపాధ్యాయులకు తప్ప మిగతా గవర్నమెంటు ఉద్యోగస్తులకు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి జిల్లా బోర్డు ఉద్యోగస్థులకు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకుంటుందా అని ప్రశ్నిస్తున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :— పూనుకోదు అని ఇదివరకే మనవి చేశాను.

SRI N. C. SESHADRI:—ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పుడు కొన్ని తాలూకాలలో malarial tracts అని declare చేసి అక్కడ malaria allowance ఇస్తున్నారా? ఐతే ఇప్పటిలో అక్కడ లేకుండా Malaria ఉండే ఇతర ప్రదేశాలున్నాయి. కాబట్టి మరల ప్రభుత్వం సర్వే చేయించి కొత్తగా malarial, non-malarial tracts అని ఏర్పాటు చేస్తుందా ?

[27th September 1955

THE HON SRI K. VENKATA RAO :— ఇవన్నీ చేసే బదులు అసలు Malaria ని మటుమాయం చేయడానికే ప్రయత్నం చేస్తోంది.

SRI B. SANKARAIAH :— ఇప్పుడొక ప్రదేశంలో మలేరియా ఉందని తక్కిన Government servants అందరికీ ఇచ్చినప్పుడు ఒక్క District Board ఉద్యోగస్థులకు మాత్రం ఇవ్వకుండా ఉండడం న్యాయమా ? దాన్ని గురించి మళ్ళీ ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— న్యాయాన్యాయం పుట్టడాన్ని బట్టి ఉంటుంది. దాన్ని ఈ రోజు సర్దేటటువంటి ఆదర్శం ఈ ప్రభుత్వానికి లేదు.

Hostels for Harijan and Girijan students in Srikakulam District.

456 —

* 564 Q.—SRI P. GUNNAYYA :— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether there is a proposal to provide more Hostels for Harijan and Girijan students in Srikakulam District ?

THE HON. SRI G. LATCHANNA :—

The matter is under consideration.

Opening of a hostel for Hill Tribes in Mrutyanjayanagaram of Parvathipuram taluk.

457 —

* 583 Q —SRI P. GUNNAYYA :— Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether the Collector of Srikakulam submitted any report to the Government for the opening of a hostel for Hill Tribes in Mrutyanjayanagaram of Parvathipuram taluk; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The Collector of Srikakulam has not recommended the opening of a hostel at Mrutyanjayanagaram.

(b) The matter is under consideration.

SRI P. GUNNAYYA :— అధ్యక్షా ! జిల్లా కలెక్టరు కరియప్ప గారు ఆ report వ్రాసినప్పుడు కూడా నేనున్నాను. Collector గారు సిఫార్సు చెయ్యలేదంటున్నారు. పోనీ చెయ్యక పోయినా అక్కడ hostel పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

MR. SPEAKER :— ఆలోచిస్తున్నాం అని చెప్పారు.

THE HON. SRI K. VENKATA RAO :— కరియప్ప గారికి తెలుగులో report వ్రాయడం అలవాటుందని అనుకోను. పైగా ఆయన Deputy Commercial Taxes officer ఐనారు. గున్నయ్య గారికి english లో వ్రాస్తూంటే ఎల్లా తెలిసిందో నా కర్థం కావడం లేదు.

Misappropriation of funds by the Presidents of Co-operative Societies.

458 —

* 973 Q.—SRI M. RAJESWARA RAO :— Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) the number of prosecutions launched during the period 1st October 1953 to 31 st March 1955 against the Presidents of Co-operative Societies on charges of misappropriation of funds of the societies and the result of those prosecutions;

(b) the amount of money misappropriated in such cases; and

(c) whether any portion of the misappropriated amountwas recovered during the said period ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) 83. There were 57 criminal cases against the Presidents of co-operative societies prior to 1—10—1953, making a total of 140 cases, out of which 19 ended in acquital, 46 in conviction and the other cases are under trial.

(b) The amount of money misappropriated in the above cases was Rs. 3,39,175—8—7.

(c) Rs. 98,838—2—10. Action is being taken to recover the balance through coercive processes ?

SRI M. NAGI REDDI :— 83 mis appropriation కేసులు పెట్టారనీ చెప్పారు. పల్నాడు తాలూకా దాచేపల్లి society ప్రసిడెంటుగారు కొన్ని ప్రత్యామ్నాయ రశీదుల పుస్తకాలు కూడా అచ్చు వేయించుకుని వాటి మీద రశీదులు ఇచ్చారు. వారి మీద కూడా కేసు పెట్టారా.

THE HON. SRI D. SANJIVAYYA :— ఏ ఊరిలో ఎవరి మీద కేసులు పెట్టారో వివరాలు లేవు. ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే వేరుగా వివరాలు తెప్పిస్తాం.

SRI S. RANGANATHA MUDALIAR :— When the Goverment know that there is failure in prosecution of many cases due to delay

in investigation, will the Government see to it that when a case of fraud is discovered, investigation is straight away placed in the hands of the police instead of it being taken over by the Co-operative Department to avoid delay ?

THE HON. SRI D. SANJIVAYYA:— It is more often due to some other causes than the delay.

SRI A. KALESWARARAO ;— ఇన్ని ద్రవ్యాపహరణ కేసులు రావడం ఇన్ని కేసులు పెడితే కొన్నింటిలో శిక్షపడడం, కొన్ని విడుదల చేయడం ఇదంతా ఆ department లో ఉండేటటువంటి అలసత్వంవల్ల అనగా సరిగా ఎప్పటి కప్పుడు సరియైన అజమాయిషీ చెయ్యక పోబట్టి జరుగుతున్నదేమో ! ఎక్కువ strict గా ఉండే పద్ధతులు అవలంబించడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— Strict గా ఉన్నారనే కారణం చేతనే ఎప్పటి కప్పుడు దొంగతనం పట్టుకుని ఇన్ని కేసులు పెట్టారు. లేకపోతే ఇన్ని కేసు మనకు చిక్కేవికావు.

Survey of unemployment among the ex-tappers.

459 —

* 428 Q.—SRI P. RANGA REDDI :— Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether the Government have ordered the survey of the extent of unemployment among ex-tappers; and

(b) if so, the stage at which the matter stands and if not why ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) Yes, Sir,

(b) The Collectors are collecting data for a complete enumeration of the ex-tappers through the village karnams and the survey will be taken up soon after the information on enumeration is received by the Board from the Collectors.

SRI P. RANGA REDDI :— మాజీ గీతపనివారిలో యుండేటటువంటి నిరుద్యోగాన్ని తీర్చడానికి survey చేయిస్తున్నా ఈ నిరుద్యోగం సమసి పోయేటట్లు చేసేటటువంటి విధానమేమన్నా ప్రభుత్వం ఆలోచిస్తోందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— Enumeration, survey అంతా పూర్తి ఐన తరువాత, Board దగ్గర నుంచి ప్రభుత్వానికి వారి report వచ్చిన తరువాత ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

Municipal Health Officers.

460 —

* 143 Q.—SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of Municipal Health Officers; and

(b) the number of Harijans out of them in the State ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The sanctioned posts of Municipal Health Officers is twentyfive.

(b) N i l.—

SRI S. VEMAYYA :— ఈ Municipal Health Officers, District Medical Officers కు సబార్డినేటా లేక Municipal Chairman కు సబార్డినేటా అనేది తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI K. VENKATA RAO:—Municipal Health Officer గారు Municipality కి subordinate, దాని పైన ప్రభుత్వానికి subordinate, ఇద్దరికీ మధ్యన Director of Public Health గారికి సబార్డినేటు.

SRI A. C. SUBBA REDDI :— చాలా మునిసిపాలిటీలలో 5,6 నెలల నుంచి Municipal Health Officer లు లేరు. వెంటనే వెయ్యడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— 4, 5 రోజుల క్రితమే selection ఐంది. 24 గురిని select చేశారు. అందులో అందరూ చేరేటట్లు లేరు. వారికి నంత మందినీ తక్షణం అన్ని Municipalities కీ పంపించే యత్నంలో . ఉంది గవర్న మెంటు. ఈ వేళే ముగ్గుర్ని వేస్తున్నాం.

SRI P. SURYANARAYANA :— అధ్యక్షా ! ఇప్పుడు మంత్రిగారు ముగ్గుర్ని వేస్తున్నాం అని సెలవిచ్చారు. అందులో శ్రీకాకుళం మ్యునిసిపాలిటీకి ఒకరినైనా ఏర్పాటు చేస్తున్నారా.

THE HON. SRI K. VENKATA RAO :— ముసల్వాణ్ణి ఐనాను. జ్ఞాపకశక్తి తగ్గింది. కాగితం చూస్తేగాని చెప్పలేను.

Sri Venkateswara University.

461 —

* 982 Q.—SRI M. RAJESWARA RAO :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the total amount spent up to 31 st March 1955, on the establishment of Sri Venkateswara University at Tirupati;

(b) the manner in which it was spent;

(c) the total amount of contribution to the University by the Tirumalai-Tirupati Devasthanam up to 31 st March 1955;

(d) the courses started in the University; and

(e) the number of admissions to the various courses of the University ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The Government have sanctioned the following amounts to the Sri Venkateswara University :

1954—55	Grant Rs.	3.5 lakhs.
Recoverable Advance	Rs.	4.0 lakhs.
Provision made in B. E. 1955—56	Grant Rs.	11 lakhs.

(b) The information is not available.

(c) Nil. upto 31—3—1955.

(d) Courses : B. A. (Hons.) Degree :—

(i) Mathematics.

(ii) Philosophy.

(iii) Economics.

B. Sc. (Hons.) Degree.

(i) Physics.

(ii) Chemistry.

(iii) Zoology.

(e) Number of admissions : 30 (Thirty only.)

Pamula Kaluva Scheme.

462 —

* 633 Q.—SRI P. GOPALAKRISHNA REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Pamula Kaluva Scheme in Sullurpet taluk in Nellore district was sanctioned; and

(b) if so, when its execution will be taken up ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Scheme has not yet been sanctioned.

(b) Does not arise.

SRI P. VENKATASWAMI REDDI :— కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడినది మొదలుకొని ఈ పాముల కాల్వ స్కీమును గురించి ప్రభుత్వానికి అనేక దఫాలు represent చేసుకొని ఉన్నారు. అందులోను కొద్ది ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు ఉపయోగ పడే scheme కాబట్టి సాధ్య మైనంత త్వరలో implement చేయ డానికి ప్రయత్నం చేస్తారా.

THE HON. SRI N. SANJEEVA REDDI :— పరిశీలనలో చాలా స్కీములు ఉన్నాయి. అందులో ఇది కూడ ఒకటి. తప్ప కుండా ఇది మిగతా వాటి కన్న మంచిదని ప్రభుత్వ పరిశీలనలో తేలితే ప్రభుత్వం దానిని అంగీకరించి ప్రారంభించ డానికి ఆక్షేపణ ఏమీ లేదు.

MR. SPEAKER :— Questions Nos. 463, 464 and 465 will be taken up together.

Mineral deposits in the State.

463 —

* 282 Q.—SRI S. VEMAYYA :
SRI M. NAGI REDDI :—

Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the various mineral deposits traced out and mapped in this State so far by the Geological Survey of India; and

(b) the minerals that are proposed for the exploitation by the State government at present; and

(c) whether the Report of the Survey, if any, will be placed on the able of the House ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) A systematic geological and mineral survey of Andhra by the Geological Survey of India has been in progress. A statement showing some of the more important mineral occurrences that have been investigated by the Geological Survey of India in this state, is placed on the table of the house. †

(b) There are no proposals for State exploitation of any minerals.

(c) The Geological Survey of India has sent a large number of reports on the survey of mineral resources in this State but it is not considered necessary to print and place on the table of the house all the reports. Reports containing useful information are being published in the Andhra Gazette and also in the newspapers as and when they are received from the Geological Survey of India.

Location of Beryl ore in the State.

464 —

* 351 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there are proposals with the Government to take intensive survey to locate the 'Beryl' ore?

THE HON. K. VENKATA RAO :—

This Government have no proposals at present to take intensive survey to locate the Beryl ore in this State. On the recommendation of this Government the item "Investigation of Beryl in Kuruppam area of Parvathipuram Taluk of Srikakulam District" was however included in the field programme of the Geological Survey of India for 1954—55. The item was taken up by the Geological Survey of India in the year 1954—55 but not completed yet. The Geological Survey of India proposes to carry forward this item during the year 1955—56.

Monazite material in the Andhra State Coastal areas.

465 —

* 532 Q.—SRI S. VEMAYYA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether there is any report regarding the availability of monazite material in the Andhra State coastal areas; and

(b) if so, whether it will be placed on the table of the House ?

† Vide Appendix at p. infra.

27th September 1955]

THE HON. SRI K. VENKATA RAO :—

(a) This Government have no information regarding the availability of monazite material in the coastal areas of this State. The Superintending Geologist, Southern Circle has stated that streaks of black sand with monazite are known to occur along the coast near Waltair and near Bhimilipatnam in the Visakhapatnam District but so far they have not been investigated by the Geological Survey of India.

(b) Does not arise.

SRI S. VEMAYYA :— Gypsum, Kanite అనేవి నెల్లూరు district లో ఎక్కడ ఉన్నాయి ? వాటిమీద పరిశోధన ఏమి జరుగుతుందో తెలుసుకో వచ్చునా ?

THE HON. SRI K. VENKATA RAO :— Gypsum అందరికి తెలిసినదే. Sulurpet తాలూకాలో ఉంది. ఇదైనా నాకు జ్ఞాపకం వచ్చిందంటే, కారణం ఈ వేళ ప్రొద్దున ఎవరో mining licence కు దరఖాస్తు పెట్టారు. దానిపై ఆర్డరు వేయడంవల్ల జ్ఞాపకంగా ఉంది. Kanite ఉదయగిరి తాలూకాలో ఉంది.

SRI M. NAGI REDDI :— ప్రభుత్వం ఇచ్చినటువంటి స్టేటుమెంటులో 'diamonds in Anantapur and Kistna Districts' అనిఅన్నారు. ఇందులో గుంటూరు district పేరు లేదు. ఇది వరకు ఆంగ్ల ప్రభుత్వ హయాములో కూడ గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో మల్లవరం, కాట్రపాడు గ్రామాల వద్ద diamonds దొరికినట్లు, వాటిని వెతికి తీసినట్లు చిహ్నములు ఉన్నాయి. అందువల్ల ఇప్పటికి ప్రభుత్వం పరిశీలించి ఉండక పోతే యిప్పుడైనా పరిశీలన చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— ఆ ప్రశ్న నాగిరెడ్డి గారు పంపించారు. అది వరుసలో వచ్చినపుడు ఆ వేళ answer చేస్తాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— కోట్లూరు area లో కలెక్టరు విచారణచేసి రత్నాలగని ఉందని చెప్పినట్లు తెలిసింది. ఆ రిపోర్టు తమకు అందలేదా ?

THE HON. SRI K. VENKATA RAO :— లేదు.

SRI A. KALESWARA RAO :— క్రిష్ణా జిల్లాలో జగ్గయ్యపేటకు సమీపంగా రెండు వేల ఎకరాలలో గవర్నమెంటు భూమిలో ఇనుపరాయి ఉందట. దానిని గురించి ప్రభుత్వంవారు ఏమిచేస్తున్నారు? ఏదైనా ఒక factory పెట్టుతారా లేకపోతే భూములన్నీ కాళ్లకు ఇస్తున్నారా ? ఏమి చేస్తున్నారు ?

[27th September 1955

MR. SPEAKER :— It was already answered.

Transfer of District Board High School building in Proddaturpet to the District Board, Chittoor.

466 —

* 1013 Q.—SRI P. GOPALU REDDI :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the building in which the District Board High School is run in Proddaturpet, Tiruttani taluk, has been given to the District Board, Chittoor, by the High School Committee; and

(b) if so, (i) why a sale deed has not been demanded in favour of the District Board;

(ii) what is the value of the building; and

(iii) what is the amount collected by the High School Committee for the school building ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) (i) A gift deed has been demanded and not a sale deed.

(b) (ii) The building constructed by the School Committee was valued at Rs. 25,000/-by the Divisional Engineer (Highways), Chittoor.

(b) (iii) Definite information is not available. It is however, understood that the School Committee raised a sum of about Rs. 30,000/- by way of subscriptions for the construction of the school building.

SRI P. GOPALU REDDI :— ఆ School building committee వసూలు చేసిన మొత్తం public donation కాబట్టి, ఆ స్కూలుకుగాను ఎంతడబ్బు వసూలు అయింది? ఖర్చు అంతా క్రమంగా పెట్టారా, లేదా అనే విషయాన్ని కొంచెము దర్యాప్తు చేసి, అందులో లోపాలు ఉంటే దాని కర్తలను దండించ డానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI B. GOPALA REDDI :— దర్యాప్తు చేస్తాము.

Number of cases referred to X branch.

467 —

* 1586-A Q.—SRI N. C. SESHADRI:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of cases referred to the X branch for investigation in respect of—

(i) Gazetted Officers;

(ii) Non-Gazetted Officers for the year 1953-54;

(b) the number of cases out of clause (a) in which there was prima facie case; and

(c) the number of cases out of (a) and (b) which were sent to the Tribunal and the number of cases out of (a) and (b) in which the guilt was proved ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

The following are the details :

	Period	Cases of Gazetted Officers	Cases of Non-Gazetted Officers.
(a)	1953	37 (include 11 pending cases of 1952)	70 (include 25 pending cases of 1952)
	1954	52 (include 12 pending cases of 1953)	92 (include 25 pending cases of 1953)
(b)	Period	Cases of Gazetted Officers	Cases of Non-Gazetted Officers.
	1953	13	22
	1954	17	37
(c)	Period	Cases of Gazetted Officers.	Cases of Non-Gazetted Officers.
	1953	8	7
	1954	6	7
	Period	Cases of Gazetted Officers.	Cases of Non-Gazetted Officers.
	1953	1	1
	1954	—	—

SRI N. C. SESHADRI :— అధ్యక్షా ! ఇన్ని కేసులలో prima facie కేసులుగా ఉన్నప్పటికి కూడా ఒక కేసులో మాత్రం guilt prove అయిందన్నారు. ఇది methods of investigation లో ఉండే లోపమా లేక మరేమైనా కారణమున్నదేమో సెలవిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— Prima facie కేసు ఉన్నంత మాత్రాన Tribunal కు పంపవలసిన అవసరంలేదు. Deparmental గానే కొంత punishment ఇవ్వగలిగినవి కొన్ని ఉన్నాయి. కొన్ని మాత్రమే serious crimes, corruption కు సంబంధించినవి మాత్రమే పంపుతారు. Prima facie కేసు ఉండి irregularities ఉన్నప్పుడు, departmental గా action పుచ్చుకొని వారిని punish చేయడం జరుగుతూ ఉంటుంది. Tribunalకు పోయిన అన్నిటిలో కూడా, వారి recommendation ను ప్రభుత్వం accept చేస్తూ ఉంటుంది.

SRI S. VEMAYYA :— నేరారోపణ తీసుకొనిరాబడిన Gazetted Officers ఎవరో వాండ్ల పేర్లు చెప్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— పేర్లు అనవసరం.

Shifting of the Anantapur Headquarters Hospital.

468 —

* 581 Q.—SRI S. NARAYANAPPA :— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether there is any proposal for shifting the Headquarters Hospital at Anantapur;

(b) if so, whether any suitable site has been selected for the purpose;

(c) when the actual shifting of the hospital to the selected site will take place; and

(d) the amount allotted for the construction of the buildings ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) & (b). The answer is in the affirmative.

(c) & (d). The details for the shifting of the Hospital and construction of new buildings for the hospital are being worked out. The actual date on which the hospital will be shifted to the selected site and the amount required for the construction of new buildings cannot be anticipated now.

SRI S. NARAYANAPPA : అనంతపురం జిల్లా head-quarters hospital ను చాల కాలము నుండి ఇపుడు ఉన్నటువంటి స్థలము నుంచి వేరే ఆరోగ్యవంతమైన స్థలమునకు మార్చవలెనని చెప్పి కృషి చేసిన ఫలితంగా ప్రభుత్వం చర్య తీసుకొన్నదా ? అయితే వెంటనే shift చేసే దానికిప్రయత్నం చేసి కావలసిన buildings వెంటనే కట్టించే దానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తారా అని నేను ప్రశ్నిస్తున్నాను.

THE HON. SRI K. VENKATA RAO : అనంతపురంతో సరిసమానంగా బాగా లేనటువంటి జిల్లా head-quarters hospitals ఏడు ఉన్నాయి. ఈ ఏడింటిని మార్చే యత్నం చేస్తున్నాం. Second plan లో సరియైన డబ్బు దొరికితే ఏడింటికిని బాగు చేస్తాం. లేకపోతే తక్కువ వాటినే చేస్తాం.

SRI N. C. SESHADRI : Shift చేయడానికి కనీసం ఎంత కాలం పట్టుతుందో శెలవిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO : ఈ ఏడు hospitals కు కూడ, రెండో పంచ వర్ష ప్రణాళికలో అభివృద్ధి జరుగకపోవచ్చును.

SRI C. SUBBARAYUDU : ఇంతకు ముందు అనంతపురం town కు మూడు మైళ్ళ దూరంలో hospital ను locate చేయవలెనన్న ఆలోచన ఉన్నట్లు మేము విన్నాము. అటువంటిది లేకుండా గ్రామానికి దగ్గరగా ఉండేటట్లు చేస్తారండీ ?

THE HON. SRI K. VENKATA RAO : అది అనంతపురం పట్టణంలోనే ఉన్నదే.

SRI A. C. SUBBA REDDI : నెల్లూరులో Chief Minister గారు ఉండినారు. Hospital కూడా బాగా లేదు. స్థలము కూడా చాల తక్కువగ ఉంది. అక్కడ నుంచి వేరే ఎచ్చటయినా కట్టే దానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO : ముఖ్య మంత్రి గారి పూరు బుచ్చిరెడ్డి పాళెం. నెల్లూరు కాదు. ఆ గౌరవం సుబ్బారెడ్డి గారు దక్కించుకునే యత్నం చేయడం ధర్మం కాదు. నెల్లూరులో ఒక hospital ను బాగు చేయాలనే ఉద్దేశం నేను చెప్పిన ఏడింటిలో సమ్మిళితమై యున్నది.

Unstarred Questions.

State and National Highways in the State.

33 —

883 Q.—SRI M. RAJESWARA RAO : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the total length of (i) Provincial and (ii) National Highways in each of the districts (i) on 31st March 1953 and (ii) on 31st March 1955;

(b) the total length of (i) Provincial and (ii) National Highways in each of the taluks of Krishna district (i) on 31st March 1953 and (ii) on 31st March 1955;

(c) the total amount spent on (i) Provincial and (ii) National Highways in each of the districts during the financial years 1953–54 and 1954–55; and

(d) the total amount spent on (i) Provincial and (ii) National Highways in each of the taluks of Krishna district during the financial years 1953–54 and 1954–55 ?

33 883 —

A.-Clauses (a), (b), (c) and (d). Attention is invited to the paper * placed on the Table of the House.

Indoor and out-door patients treated in Municipal and Local Fund hospitals.

34 —

263 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the number of indoor and out-door patients treated in Municipal and Local Fund hospitals in the State for the year ending 1954 ?

34 263 —

A.—The number of indoor and out-door patients treated in the Municipal and Local Fund hospitals of modern medicine in the State for the year ending 1954 is as given below :—

Municipal hospitals.		*Local Fund hospitals,*	
Indoor patients.	*Out-door patients.*	*Indoor patients*	*Out-door patients.*
3,144	1,57,544	7,270	17,19,749

The number of out-door patients treated in the Municipal and Local Fund Dispensaries of Indigenous Medicine in the State for the year ending 1954 is 11,13,686.

Harijan Hostels subsidized by the Government in Krishna district.

35 —

962 Q.—SRI M. RAJESWARA RAO:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) the number and the names of the Harijan Hostels subsidized by the Government in Krishna district during the year 1954–55 and the number of grants given to each of those hostels; and

(b) the amount of subsidy granted to each of those hostels with corresponding figures for the year 1953–54?

35 962 —

A.—(a) & (b).—The information * is placed on the Table of the House.

Co-operative Societies of all kinds in Andhra State.

36 —

974 Q.—SRI M. RAJESWARA RAO: Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state on a district-war basis—

(a) the total number of co-operative societies of all kinds;

(b) the membership of those societies;

(c) the total assets of those societies;

(d) the total working capitals of those societies;

(e) Reserve Fund of the societies under investment in the Central Co-operative Banks; and

(f) the number of such societies exclusively run by the Harijans or Harijan Christians [with all the particulars required in (b), (c), (d) and (e) above] with the total extent of land leased out to them on 31st March 1955?

36 974 —

A.—Clauses (a) to (f).—Sir, it is not possible to gather particulars required in the question as on 31st March 1955, as figures are gathered at the end of each co-operative year, i.e., for the year ending with 30th June. Hence the particulars as on 30th June 1954 are now furnished in the Statements * I and II placed on the Table of the House.

Clerks employed by District Boards and Municipal Councils.

37

28-A Q.— SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) the number of clerks

(1) in District Board Service,

(2) in Municipal Service in the State now; and

(b) the number of Harijans out of them ?

37 28-A—

A.—Thirty-four out of the 919 clerks employed by District Boards and nine out of the 614 clerks employed by Municipal Councils are Harijans.

Cases on the files of the Subdivisional Magistrates, etc., of West Godavari.

38—

912 Q.—SRI M. RAJESWARA RAO: Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the total number of cases on the files of each of the Sub-divisional Magistrates, Magistrates of the First-Class and the District and Additional District Magistrates (all Executive), West Godavari, during the calendar year 1952; and

(b) the number of cases disposed of by eaeh of them during the year ?

38 912—

A—(a) & (b).—The information is furnished below:—

	Serial number and name of the court.	*Number ef cases.*	*Number of cases disposed of in the year.*
	(1)	(2)	(3)
1	District Magistrate, Eluru.	9	9
2	Joint Magistrate, Narasapur.	478	455
3	Subdivisional Magistrate, Eluru.	500	489
4	Subdivisional Magistrate, Bhimavaram.	431	378
5	Honorary Special First-Class Magistrate, Eluru.	269	202
6	Subdivisional Magistrate, Kovvur.	315	303
7	Additional First-Class Magistrate, Tanuku.	1,066	806
8	Additional First-Class Magistrate, Tadepalligudem.	553	494

Cess Schemes sanctioned for the year 1955–56.

39—

710 Q.— Sri PRAGADA KOTAIAH: Will the Hon. the Minister for Planning and Industries be pleased to State—

(a) the Cess Schemes sanctioned for the year 1955-56 and the amounts sanctioned for their implementation; and

(b) to place on the Table of the House information regarding the implementation of the Cess Schemes during the past two years ?

39 710—

A.— (a) & (b).—A statement † containing the information is placed on the Table of the House.

Funds allotted to the Social Welfare Department, Anantapur.

40—

1131 Q.— SRI M. RAJARAM : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state the amount surrendered under each head out of the funds allotted to the Social Welfare Department, Anantapur, for 1954-55 ?

40 1131—

A.—A statement † is placed on the Table of the House.

Ex-tappers in the State.

41—

217 Q.— SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) the number of ex-tappers in this state;

(b) the number of licences granted;

(c) the number of licences cancelled for the year 1954 in the State; and

(d) the number of licences granted and cancelled during the previous year ?

41 217—

A. (a) The correct number of ex-tappers in this State is not available. The Board of Revenue has, however, estimated the number to be between 70,000 to 80,000.

(b) During the co-operative year 1953-54 (i. e., from 1st July 1953 to 30th June 1954), 20,751 licences were issued.

(c) During the co-operative year 1953-54, 788 licences were cancelled.

(d) Eighteen thousand eight hundred and ten licences were issued and 986 licences were cancelled during 1952-53.

[*Note* :— asterisk at the commencement of a speech indicates revision by the Member.]

II. Motion under Rule 11 of the Assembly Rules.

SRI R. B. RAMAKRISHNA RAJU :— Mr. Speaker, Sir, I move:

"That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Y. B. Raja Veerabasava Chikka Royal, for this session from the date of his absence".

మహాశయా; సభ్యులలో ఒకరైన శ్రీ రాజా వీరబసవ చిక్కరాయలు బహదూరువారు కొంతకాలముగా జబ్బుగా ఉన్నట్లు తెలుస్తున్నది. బడ్జెట్ session కు కూడ వారు రాలేదు. ఇప్పుడు ఈ sitting లో కూడ ఇంతవరకు వారు రాలేదు. కాబట్టి వారి absence ను leave of absence గా ఈ సభవారు పరిగణించవలసిందని ప్రార్థిస్తున్నాను.

The motion was duly seconded.

Mr. SPEAKER :— The rule says : Leave of absence from the sittings of the House may be granted by the House to a Member on a motion made by him or any other Member in his behalf, stating the period of absence." Thererefore, can we give it retrospective effect - for the past period also ?

SRI R. B. RAMAKRISHNA RAJU : Yes Sir. That is my request.

MR. SPEAKER :— From this time onwards, we shall grant him leave of abscnce.

SRI P. SUNDARAYYA : ఫలానా తేదీనుండి అని చెప్పినప్పుడు తమరు చెప్పినట్లే ఇవ్వవచ్చు.

SRI R. B. RAMAKRISHNA RAJU :— బడ్జెటు సమావేశంనుంచి వారు రాలేదండి. వారు వ్రాసుకున్న ఉత్తరం తమవద్దనే ఉన్నది.

MR. SPEAKER :— The question is :

"That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Y. B. Raja Veerabasava Chikka Royal, for this session from the date of his absence."

The motion was carried.

III. Government Bills.

(1) The Madras General Sales Tax and the Madras Tobacco (Taxation of Sales and Registration) (Andhra Amendment) Bill, 1955. (contd.)

MR. SPEAKER : The above Bill which was referred to Select Committe yesterday will consist of the following Members ;

1. THE HON. SRI A. B. Nageswara Rao.
2. THE HON. SRI D. Sanjivayya.
3. SRI Rahimtulla Saheb.
4. SRI N. Ramulu

27th September 1955]

5. SRI V. Kurmayya
6. SRI P. Ramacharlu
7. SRI J. Chandramouli
8. SRI N. Ramabhadra Raju
9. SRI G. Venkata Reddi Naidu
10. SRI R. B. Ramakrishna Raju
11. SRI B. P. Sesha Reddi
12. SRI M. Nagi Reddi.
13. SRI Pillalalamarri Venkateswarlu
14. SRI B. Adinarayana
15. SRI G. Suryanarayana

Under rule 13 of the Assembly Rules I nominate the Hon. Sri D. Sanjivayya as the Chairman of the Comittee.

(2) The Madras District Municipaliti;s (Andhra Second Amendment) Billl, 1955.

MR. SPEAKER : We shall take up the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955. The general discussion is already over and we shall now take up clauses.

The question is :

"That clause 2 do stand part of the Bill."

THE HON. Minister for Local Administration will move his amendment which is more comprehensive.

SRI PILLALAMARRI VENKATESWARLU :— నా amendment కూడ ఉన్నది. కనుక నేనుకూడ move చేస్తాను.

MR. SPEAKER : There is the amendment of the HON. Minister which is more comprehensive than yours.

THE HON SRI A. B. NAGESWARA RAO :— రెండవ క్లాజుకు ఈక్రింది సవరణలు ప్రతిపాదిస్తున్నాను.

(a) లో 'January' బదులు 'July' అని చదువమనిన్నీ

(b) లో 'October, November, and December, బదులు 'April, May, and June' చదువమనిన్నీ

(c) లో 'February and March' బదులు 'August and September' చదువమని

(d) లో 'October and November' బదులు 'April and May' చదువమని

(e) లో 'November' బదులు 'May' చదువవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

27th September 1955]

MR. SPEAKER : I am not closing the amendment of Mr. Venkateswarlu. The choice is left to the chair. The Hon. Minister's amendment is more comprehensive in the sense that it prescribes a longer period while that of Mr. Venkateswarlu prescribes a shorter period. He may speak on his amendment.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Shorter period అయినప్పటికికూడ నా amendment ను ఎందుకు move చెయకూడదని అంటున్నాను. ప్రభుత్వము ఒక amendment ఇచ్చింది. అది కాదు అని చెప్పుకున్నాను.

MR. SPEAKER :— If the Hon. Minister's amendment is carried, your amendment does not arise at all, since his amendment is more comprehensive. I am expected to put it first. I cannot put two inconsistent amendments to the vote of the house.

SRI PILLALAMARRI VENKATESWARLU :— You have a fundamental right.

MR. SPEAKER :— My discretion is to see that the amendments fit in with the main provisions of the Bill. The Hon. Minister's amendment is 'July' for 'January' and your amendment is to go back to much shorter period, 'December'. If 'July' is accepted, how does your amendment arise?

SRI PILLALAMARRI VENKATESWARLU :—అసలు గవర్నమెంటు సవరణ pass అయితే అనే foregone conclusions ఎందుకు తీసుకోవాలంటు న్నాను. అది కాదు, ఇది right అని ఈ amendments తీసుకొని వస్తున్నాను.

MR. SPEAKER :— How can we move two inconsistent amendments?

SRI PILLALAMARRI VENKATESWARLU : But the amendment must be moved.

MR. SPEAKER : Such amendments cannot be moved.

SRI P. SUNDARAYYA:— ఒకటి move చేస్తే ఇంకొకటి move చేయకూడదన్నట్లయితే, మంత్రిగారి సవరణకు ఎంత ప్రాముఖ్యత ఉన్నదో, సభ్యులు ఇచ్చిన సవరణకు కూడ అంతే ప్రాముఖ్యత ఉంటుంది.

MR. SPEAKER :— It is not that. While putting the amendments to the vote of the House, we have to observe certain rules. The

27th September 1955]

amendments cannot be inconsistent. Rule 64 of the Madras Assembly Rules says :

"64 (1) An amendment must be relevant to, and within the scope of, the subject-matter of the Bill or motion to which it relates.

(2) An amendment may not be moved which has merely the effect of a negative vote.

(3) After a decision has been given on an amendment to any part of a Bill, clause or motion, no amendment, which arises at an earlier point of the Bill, clause or motion shall, except with the leave of the House, be moved.

(4) An amendment on a question must not be *inconsistent* with any previous decision on the same question given at any stage of the same Bill or motion.

(5) The speaker may refuse to put an amendment which is, in his opinion, frivolous."

SRI P. SUNDARAYYA: ఇప్పుడు వెంకటేశ్వర్లుగారు సవరణ move చేస్తే తప్పేమి లేదు. రెండింటిమీద కూడ మాట్లాడవచ్చు.

MR. SPEAKER: Supposing the Hon. Minister asks Rs. 10/- and you ask Rs. 2/-, if Rs. 10/- is passed, how does Rs. 2/- arise?

SRI P. SUNDARAYYA: మంత్రిగారు పది రూపాయలు అడగవచ్చు, నేను రెండు రూపాయలు అడగవచ్చు, నిర్ణయించే హక్కు శాసనసభ్యులది.

MR. SPEAKER: I will consider it when it is put.

SRI P. SUNDARAYYA: ఆ clause కు ఉన్న సవరణలన్నీ ప్రతిపాదించిన తరువాత...............

MR. SPEAKER: Suppose that is passed I cannot put your amendment.

SRI P. SUNDARAYYA: సవరణలన్నీ ఏ order లో ఉన్నాయో చూచి, ముందు వచ్చినవాటిని వోటుకు పెట్టండి.

MR. SPEAKER: They are inconsistent and I cannot put both the amendments to the vote of the House.

SRI P. SUNDARAYYA: ఒకటి pass అయితే, అప్పుడు రెండవది inconsistent కావచ్చు. అంతేగాని ఇప్పుడు ఆ విధంగా అనుకోడానికి లేదు.

27th September 1955]

MR. SPEAKER: If it is rejected I shall put yours. If it is accepted how does your amendment arise ?

SRI P. SUNDARAYYA: ఒక clause కు 3, 4 సవరణలువస్తే, వాటన్నిటిని move చేసి general discussion చేస్తే తరువాత ఏదైనా నెగ్గవచ్చు. కాని, ఒక్కొక్క సవరణతీసుకోవాలని ruling ఇచ్చినట్లైతే ఒక్కొక్క clause కు ఎన్నో సవరణలు వచ్చినప్పుడు ఆవిధంగా ఒక్కొక్క సవరణను తీసుకొని వేరువేరుగా discuss చేయడమనేది సాధ్యంకాదు. ఆ విధంగా చేస్తే మన సభాకార్యక్రమమే జరిగేది కష్టము. అది సాధ్యంకాదు. కాబట్టి అన్నిటిని move చేసి వాటిమీద discuss చేసి తరువాత వోటుకు పెట్టడం సరిగా ఉంటుంది.

MR. SPEAKER: You want me to put the two amendments to the House however inconsistent they are. When a comprehensive question has been answered by the House, either negative or positive, how can I put another amendment ? When the discussion is regarding 'July', it will naturally cover the intervening period, March, April and June also.

SRI P. SUNDARAYYA: ఔను. అది answer అయిపోయిన తరువాత మిగిలినవి పెట్టరు. ఎందుకంటే అది ఇదివరకే నిర్ణయింపబడింది. కాబట్టి అప్పుడు అవి యీ sub-rule క్రిందకు రావు. కాని చర్చించటానికి యీసవరణలు అన్నీ కూడ పెట్టకుండా ఏ రకంగా చర్చించబడతాయి ?

MR. SPEAKER: Does not 'July cover December? When the discussion is regarding July, it will naturally cover all the intervening months.

SRI P. SUNDARAYYA: అదికాదని చెబుతున్నారు. ఇప్పుడు నవంబరు ఒకటవ తేదీన మునిసిపల్ ఎన్నికలు జరగాలి అంటే, వారు July దాకా postpone చేయమని అంటున్నారు. మేము జులై నెలదాకా postpone చేయవద్దు, నవంబరు వరకూ వద్దు, డిశంబరు మొదటి తేదీకి చేయండి అని మేము చెబుతున్నాము. మేము డిశంబరు మొదటి తేది అని ఎందుకు చెబుతున్నామని అంటే, చర్చ జరగాలి అనే కదా ! చర్చ జరిగినతరువాత త్రోసివేయవచ్చు.

MR. SPEAKER: It is a different question, I am not concerned with the merits of the amendment. I am only concerned with part thereof. Where an amendment for a longer period is before the House, can I put a shorter one also at the same time ?

27th September 1955

SRI P. SUNDARAYYA: ఇప్పుడు అట్లాఅయితే మంత్రిగారు జూలై మొదటి తేది అని అంటే, నేను 1958 July ఒకటవ తేదీ వరకు అని సవరణ పెట్టినట్లైతే, యీ రకంగా అక్కడకూడ జరగడము లేదు.

MR. SPEAKER: I will certainly put that first.

SRI PILLALAMARRI VENKATESWARLU: అధ్యక్షా, మొట్టమొదట బిల్లు పబ్లిషు చేశారనుకోండి. దానికి సవరణలు వస్తాయి. మేము సవరణలు పెట్టాము అనుకోండి. మంత్రిగారు కాని, మేముకాని, ఎవరు amendment యిచ్చినా బిల్లుకే సవరణలు అవుతాయి. మంత్రిగారు యిచ్చిన సవరణలలో అది కొంచెము longer period గా వున్నది గనుక యింక ఏ amendment కూడా move చేయకూడదు అనగలమా ?

MR. SPEAKER: I am keeping it. I am not going to throw it out.

SRI PILLALAMARRI VENKATESWARLU: Amendments can be moved. They may seem to be inconsistent when they are moved...

MR. SPEAKER: I quite see your point, Mr. Venkatetwarlu. You want to move all the amendments. Then, what about the 'questions'?

SRI PILLALAMARRI VENKATESWARLU: Any one question can be put. After that question is decided, the others go.

MR. SPEAKER: Having allowed all the amendments, I must follow it up with a question.

SRI P. SUNDARAYYA: On one motion House has given a decision. Every other motion which is inconsistent with the decision taken by the House falls through automatically. They are debarred.

MR. SPEAKER: If the Government amendment is negatived, we shall certainly go to your amendment.

SRI P. SUNDARAYYA : ఎట్లా అవుతుంది? మంత్రిగారు జూలై ఒకటి అని అన్నారు. దానిమీద చర్చ జరుగుతుంది. తరువాత ఓటింగు జరుగుతుంది. అప్పుడు మా డిశంబరు amendment automatic గా వీగిపోయినట్లే. అందుచేత యిప్పుడు ముందు ఒక బిల్లు యివ్వడం, దానిమీద వారికి కావలసిన amendment వారు పెట్టడము అయితే, అప్పుడు మా amendments త్రోసివేయబడతాయి అన్నమాట. ఎందుకంటే వారి amendments కు prority వుంటుంది. కాబట్టి యిక మా amendments కు దిక్కు వుండదు. ఆవిధంగా చేస్తే, యీ బిల్లుయొక్క పనికిమాలినతనం చూపటానికి అయినట్లు కనబడుతుంది. 1956 లో కాదు. 1969 లో

ఎలెక్షన్సు జరుపుతామని సవరణపెట్టి ప్యాసు చేయించుకుంటే, అప్పుడు యీమునిసి పాలిటీలు అన్నీ రద్దు అయ్యేదానికోసము యిది ఒక ఉపాయము పన్నారు అన్నమాట. ఆవిధంగా చేస్తే, నాకేమీ అభ్యంతరము లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: అధ్యక్షా, అసలు సాంప్రదాయము ఎట్లావుంది అంటే, వచ్చిన amendments అన్నీ తీసుకొని, మీరు question decide చేసేటప్పుడు ఏ తేదీ ఐతే remoteగా వుంటుందో అది ముందుగా చేస్తారు. ఉదాహరణకు Capital issue మీద విశాఖపట్టణం తీర్మానాలువచ్చినప్పుడు, అన్నిసవరణలు గూడా మూడుతారీఖులక్రింద విభజించివేశాము. ఆఖరుతారీఖు ఎప్పుడుఅయితే ప్యాసుఅయినదో, దానికిలోగావున్న తారీఖులు arise కావు. కాబట్టి, అవి త్రోసివేశామని చెప్పారు. అదేమాదిరి యిప్పుడు కూడా ఆఖరు తారీఖు ప్రభుత్వము తీసుకొని వస్తున్నది. గనుక అది ప్యాసుఅయితే యీ question arise కాదు. ఒక్కసారి యీ pointను substantial గా decide చేస్తే ఆ తరువాత యిటువంటి చర్చ మరల రాదు. అప్పుడు అసలు యీ amendments ను move చేయకుండా వుండడమనేది సరియైన పద్ధతికాదు. Amendments అన్నీ move చేసితీరాలి. అన్నిటిని over rule చేసే amendment accept అయితే, తక్కినవి arise కావు అనేది సాంప్రదాయము అని మీకు జ్ఞాపకము చేస్తున్నాను.

SRI PILLALAMARRI VENKTESWARLU: అధ్యక్షా, ఈవిషయములో ఒక సంగతి మీ దృష్టికి తీసుకొని రాదలచాను. Amendments ఓటుకు పెట్టేటప్పుడు కూడా, వాటిఅన్నిటిమీద అందరు opinion express చేయటానికి వీలుగా వుండేటట్లు ఓటుకు పెట్టాలని "May's Parliamentary Practice" లో కొన్ని చోట్లలో వున్నది. అది నేను వెదికి చూపించాలి. చూపమంటే చూపిస్తాను. అందువల్ల మనంకూడా ఆ విధంగా చేయాలంటాను. దానిమీద మెంబర్ల opinion తీసుకొన్న తరువాత మంత్రిగారి amendment. నా amendment కన్న యింకా దీర్ఘకాలముగా వుంది కాబట్టి, ముందు నా amendment పెట్టిన తర్వాత, మంత్రిగారి amendment పెట్టాలి.

May's Parliamentary Practice లో చూస్తే యీ విషయముకూడా కనబడుతుంది. అందువల్ల ఏది ఎట్లా వున్నప్పటికినీ, result ఏమి ఆయ్యేది మనకు తెలుసును గనుక మినిస్ట్రులను మీ రూలింగు యివ్వమని నేను అడగను కాని, amendment move చేయ

దానికి మార్గాలు తప్పకుండా ఏ proceedure చూచినప్పటికిని, అవకాశము వుంది. దానికి inconsistency ఏమీలేదు అనుకుంటాను.

MR. SPEAKER : It is only for convenience that we are putting all the amendments to the House at one time. Strictly speaking, we must deal with them one after another. The mover first comes up with his main motion. If there are a number of amendments, the main motion will be put only after all the amendments are put But the Speaker has got the discretion to select and that selection is not arbitrary and the Speaker has got to observe the principle of *consistency*.

Now, no more discussion on this. The Members can move their amendments.

SRI PILLALAMARRI VENKATESWARLU: Mr. Speaker, Sir I move:

" (a) For the word 'January' wherever it occurs, substitute the word 'December',

(b) For the words 'October, November and December', substitute the words 'September, October and November.'

(c) For the words 'February and March', substitute the words 'January and February'.

(d) For the words 'October and November', substitute the words 'September and October'.

(e) For the word 'November', substitute the word 'October'.']

"In clause 2, sub-clause (ii) (I-A) delete the following-(last three lines)

'.........the State Government may, from time to time, by notification, alter such date and fix another date instead.'

SRI S. VEMAYYA: I second the amendments, Sir.

SRI S. VEMAYYA: Sir, I move:

"For the word 'January', substitute the word 'April'.

SRI A. VENKATARAMA RAJU: I second the amendment, Sir.

MR. SPEAKER: You cannot dissect them and put one after another making them inconsistent to each other.

(At this stage, Sri Vavilala Gopalakrishnaiah was seen standing.)

MR. SPEAKER: I will come to your amendment later because there is the question of admissibility. Let us first finish the dates We can later go to amendments regarding deletion of clauses.

THE HON. SRI A. B. NAGESWARA RAO: అధ్యక్షా, ఈ బిల్లులోని రెండవ క్లాజుకు "జనవరి" అనే దానికి "జులై" అని, "అక్టోబరు, నవంబరు, డిసెంబరు" అనే వాటికి "ఏప్రిల్, మే, జూన్" అని "ఫిబ్రవరి, మార్చి"కి బదులు "ఆగష్టు, సెప్టెంబర్" అని, "అక్టోబర్, నవంబర్" బదులు "ఏప్రిల్, మే" అని "నవంబర్" బదులు "మే" అని చదువవలసిందిగా amendments వున్నవి. ఇవి మామూలుగా అసలు ఒకదానిమీదనే ఆధారపడి వున్నవి. మామూలుగా యిదివరకు "నవంబరు ఒకటవ తారీఖు"కు బదులు బిల్లులో "జనవరి ఒకటవ తేదీ" అని చేర్చబడింది. అందుకు amendment మీద "జులై" అని వున్నది. Act లో consequential గా వచ్చే మార్పులేగాని యివి అన్నీకూడా అసలు ఒక్కటే main amendment గా వున్నది. "జనవరి" అనేది "జులై" గా మార్చేటప్పటికి మామూలుగా యీ నెలలు అన్నీ మారినవి. అంతేకానీ, ఇవి అన్నీకూడా వేరేవేరే amendments కాదని శాసన సభ్యులకు మనవి చేస్తున్నాను.

తరువాత వేమయ్యగారు "ఏప్రిల్"కు మార్చమని అన్నారు. వెంకటేశ్వర్లుగారు యింకను కొంచెము వెనుకకు వెళ్లి "డిశంబరుకు" మార్చమని అన్నారు. కాబట్టి యివి అన్నీకూడా మొదటి బిల్లు ప్యాసు చేసినప్పుడు "జనవరి"లో ఎలెక్షన్సు పెట్టాలనే అభిప్రాయముతోనే ప్రభుత్వము వున్నది కాని, కొన్ని మునిసిపాలిటీలలో redistibution of Wards చేయవలసిందిగా కోరికలు వచ్చిన మీదట. ప్రజా ప్రతినిధులైన కౌన్సిల్సు కౌన్సిలర్సు యొక్క కోరికలను మన్నించి ప్రభుత్వము యీ మార్పులు తెస్తున్నదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి amendment ను నేను ఇచ్చినటువంటి amendment ను చూచినప్పుడు మంత్రిగారు మునిసిపలు ఎన్నికలు ఇంకా 5 నెలలవరకు వాయిదా వేయాలనే ధోరణితో ఇచ్చారు. ఆవిధంగా 5 నెలలవరకు వాయిదా వేయడము అనవసరము. ఈ మంత్రివర్గానికి, మన ప్రభుత్వానికి, ప్రభుత్వ సిబ్బందికీకూడా ఈ డిశంబరులోపలే ఎన్ని

Sri Pillalamarry Venkateswarlu] [27th September 1955

కలు జరిపించే శక్తి సామర్థ్యములు వున్నవనే సత్యాన్ని గమనించి ఈ amendment ను move చేయడము జరిగింది. కాని ఈ విధముగా మొట్ట మొదట బిల్లు publish చేసేప్పుడు వారి వుద్దేశ్యము ఏమిటి ? Bill publish చేసి 2, 3 రోజులు కాకముందే బిల్లు ప్రవేశ పెట్టినతరువాత వెంటనే దానినిపూర్తిగా మార్పుచేస్తూ మరొకబిల్లులాంటిది తీసుకువచ్చి మనముందు పెట్టారు. ఎందువల్ల ఈ బిల్లును తీసుకురావలసివచ్చిందో అర్థముకావడంలేదు. వారియొక్క సిబ్బంది గాని, మంత్రివర్గము గాని ముందు ఆలోచించిన తరువాత బిల్లు publish చేస్తారు అని ఊహించుకుంటాము. అది నిజమో అబద్ధమో మనకు తెలియదు మంత్రివర్గముయొక్క approval తో బిల్లు వచ్చినతరువాత దానిని కనీసం ఆ బిల్లు రూపంలో రెండురోజులు strike out కాకుండా publish చేసినటువంటి policy మీద ప్రజానీకముగాని, అపోజిషనుపార్టీగాని ఏవిధంగాను దానిమీద realiseకాలేదు. సాధారణంగా ప్రభుత్వముతరఫున వచ్చిన amendment ఒక సంవత్సరము లోనో, $1\frac{1}{2}$ సంవత్సరములోనో వుంటుంది. దానిని మొత్తంగా మార్చివేసి మరల మీరు తీసుకువస్తు న్నారు. అంటే దీనియొక్క అర్థమేమిటి ? మీరు బిల్లును తయారుచేసినప్పుడు, బహుశ 2, 3 నెలల క్రిందట మీరు బిల్లును frame చేయాలనుకుంటె అప్పటికి కార్యక్రమను అంటూకూడా ఎప్పుడు wards ను redistribute చేయాలనేటటువంటి కార్యక్రమము అంతాకూడా తీసుకొని పనులు సంకల్పించుకుంటూ వుండాలి. అదేమీలేకుండా మేము బిల్లు publish చేశాము. మాపని అయిపోయింది, సెక్రటరీగారు బిల్లు తయారుచేశారు, నేను సంతకము చేశాను. అదిఆచ్చుకు పోయింది, వస్తుంది, అనేటటువంటివిధంగా దానిని అట్టి పెట్టి wards redistribution ఓటర్ల list publish చేయడను అంతకంటె కాదు. ఇంకా 6 నెలలవరకు కాలయాపన చేస్తున్నారంటే దీనిని కేవలము ఈ బిల్లులో statement of objects and reasions లో ఇచ్చినటువంటి కారణాలు మాత్రము సరైనటువంటివి కావనే విషయము ఎవరికైనా సరే తెలుస్తుంది. ఈ సందర్భంలో ఎవరో ఒక్కరు ఎన్నికలకు భయపడుతున్నారని ఒకరు భయపడటములేదని చెప్పికాదు. ఎవరికీ భయములేదు. మునిసిపల్ కౌన్సిలర్సుగా ఎవరో వస్తూవుంటారు, పోతూవుంటారు. అంతే గాని భయమువున్నదని. లేదనే సమస్యకాకుండా ఏదిన్యాయము, ఏదిఅన్యాయము అనేది సక్రమంగా చేయగలము. ఏది చేయలేము అనే విషయాన్ని మనము అంతా ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు 6 నెలలవరకు ఎందుకు పొడిగించాల్సివచ్చింది? బిల్లు publish చేసిననాడు మీకు గాని, మీడిపార్టుమెంటుకు గాని మంత్రివర్గం కూర్చొని చర్చించినప్పుడు కూడా ఎందువల్ల ఈఆలోచన లేకపోయిందో అప్పుడు లేనివిషయం ఇప్పుడు తక్షణం ఎందు వల్ల వచ్చిందిఅంటే ఎవరికేమి అనుమానాలు కలిగినాయి అంటే ఏమిసమాధానము చెబు తారు ? అందువల్ల ఇవన్నీ మనం ఆలోచించుకొన్నప్పుడు ఈ బిల్లును ముఖ్యముగా ఇక్కడ మనకు ఇచ్చినటువంటి సవరణలు అన్నీచూస్తే ఇంకా 6 నెలలు కాలము

వృధాగా పొడిగించాలనే వుద్దేశ్యం తప్ప ఇంకే కారణాలు కనిపించడము లేదు. -ర్డు లను పునర్విభజించాలన్నప్పుడు, ప్రతిజిల్లాకు ఒక సెపరేటు కలెక్టరు, సెపరేటు సిబ్బంది వున్నది. నిజముగా serious గా take up చేయాలనుకున్నట్లయితే రెండు రోజుల్లో వార్డుల విభజన చేయవచ్చును. అది అయినతరువాత ఓటర్లలిస్టులలో అన్నీ ప్రతిసంవత్సరము ఎన్నోమార్పులు వుంటూవుంటాయి కాబట్టి అవి ఎప్పుడుపడితే అప్పుడు మార్చడంకుదరదు. 500 మందో, 200 మందో కొత్తగా చేరితే చేరవచ్చును లేకపోతే లేదు. దానికోసం whole set up ను whole administration ను మీ ఇష్టమువచ్చినట్లు మారుస్తూవుండటం అనేది ఏవిధంగాసబబో అర్థముకావడంలేదు. సాధారణంగా మనయొక్క Constitution లో ఎంతచూచుకున్నా ఏదో ప్రమాదకరమైనటువంటి, అత్యవసరమైనటువంటి పరిస్థితులు వస్తేనేగాని ఎన్నికలు వాయిదా వేయరు. అధికారంలోవున్న పార్టీ తమకు అధికారం వున్నదిగదా అని ఎన్నికలను తమ ఇష్టప్రకారం వాయిదా వేయడము తేలిక. పార్లమెంటు ఎన్నికలు అక్కడవున్న పార్టీకి బలమువుంటేకాని వాయిదావేసుకోరు. అట్లా వాయిదా వేసుకోవడం అనేది ఎవరూ సవ్యము అని అనరు. దానిని ఎవరూ హర్షించరు. మన అసెంబ్లీలో ఈనాడు కాంగ్రెసుపార్టీకి ఎక్కువ బలము వున్నదిగదాఅని, ఇటువంటి బలము మరల రాదేమో అని ఎన్నికలను 10 యేండ్లు వాయిదా వేస్తాము అంటే ఎవ్వరూ అంగీకరించరు. ఆరునెలలపాటు పొడిగించాల్సిన అవసరము ఎందుకువచ్చిందని అంటాను. మునిసిపాలిటీలకు ఒకపర్యాయము ఎన్నికలు జరిపిస్తే మరల 3 యేండ్లదాకా రావు. వార్డులలో వున్నటువంటి స్థానికమైనటువంటి సమస్యలమీద ఎన్నికలుజరుగుతాయి. ఇందులో బ్రహ్మాండమైన పాలసీలు, విధానాలు ఏమీ వుండవు. ప్రభుత్వమువారు ఇచ్చినటువంటి అధికారాలను అమలుజరిపేటటువంటివి మునిసిపాలిటీలు. వాటికి మీరు ఎన్నికలు జరపడానికి తటపటాయిస్తున్నారు. దీనిమీద ఈవిధమైనటువంటి అనుమానం కలిగిందంటే జిల్లాబోర్డులమీద మీ కాంగ్రెసుపార్టీ తీసుకున్నటువంటి వైఖరియే కారణము. ఎన్నికలు జరుపడానికి భయము అనేది వుంటేవుండవచ్చును. లేకపోతే లేకపోవచ్చును. అది వేరే విషయము. ఎన్నికలు వాయిదా వేసేందుకు రాజగోపాలాచారిగారు 1953 సంవత్సరములో మద్రాసు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, ఇప్పుడు ఒక పర్యాయము ఎన్నికలు వాయిదావేస్తే ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత మరలఎన్నికలు జరుగుతాయో లేదో అనే అనుమానము మాకు వున్నది. అందువల్ల ఎన్నికలు వాయిదా వేయవద్దు అని చెప్పాము. ఆ విషయం తిరిగి చూచుకుంటే మీకు కన్పించగలవారు మా అనుమానాలను ఖాయపరుస్తున్నారు. ఈ పంచాయితీ బోర్డులకు, మునిసిపలుకౌన్సిల్సుకు, జిల్లాబోర్డులకు ఎన్నికలు మనము చెప్పినటువంటి కాలములో జరుపలేకపోతున్నాము అంటే అర్థమేమిటి? దాంట్లో పార్టీరాజకీయాలను ప్రవేశపెట్టి దానికోసం చూసుకోవడముకాకపోతే ఎందువల్లచేస్తున్నారు. అసలు ఎందువల్ల ఈ వాయిదా వేయడానికి అవసరమువచ్చింది? ఎటువంటిపరిస్థితుల్లోనైనా సరే 3 సంవత్సర

Sri Pillalamarri Venkateswarlu] [27th September 1955

ములలో జరగాలంటే 3 సంవత్సరాలలోనే జరిగితీరాలి. 5 సంవత్సరాలు అంటే 5 సంవత్సరాలలోనే జరిగితీరాలి. అంతేగాని ఎన్నికలను వాయిదా వేయడమంటే ఒక నెల అయినప్పటికికూడా obstruct అయ్యేటటువంటి ప్రమాదము వుండనే విషయము మరిచిపోకూడదు. అధికారంలో వున్నాముగదా అని మీకు వీలైనప్పుడు పెట్టుకోవడం అనేది మీ పార్టీకి సౌకర్యము కలుగుతాయి అనేటటువంటి ఉద్దేశ్యంచేత అనేక చోట్ల జరుగుతున్నది. మీవిషయం మాత్రమే నేను చెప్పడంలేదు. ఇదివరకు జరిగాయి. పూర్వము లోకల్ బోర్డ్సు మంత్రిగా వున్నటువంటి వారికికూడా ఈ విషయం అనుభవమే. వారిచేతుల్లో వున్నదికాబట్టి చేశారు. చెప్పడము అనవసరము. అలాంటిదాన్ని తీసుకున్నప్పుడు ఈనాడు ఎందువల్ల చేయాల్సివచ్చింది? నిశ్చితంగా జరుగుతే ఈపాటికి అయిపోవలసినది. చైర్మన్లకు కౌన్సిలర్సుకు మనము ఇచ్చినటువంటి విస్తృతమైన అధికారాలను అమలుజరిపేటటువంటి సంస్థలు తప్ప అవి ఏమీ కావు. బ్రహ్మాండమైనటువంటి పాలసీలను నిర్ణయించేటటువంటి సంస్థలు కావు, అలాంటప్పుడు ఇవి ఏమీ తెలుసుకోవడము మేము దానిని వాయిదా వేస్తున్నాము అని amendment సవరణ తీసుకురావడము అసలు బిల్లును కొంతకాలము పొడిగించడము ఈ రెండూ చూచినట్లయితే తప్పనిసరిగా వారికి అనుకూలంగా వుండేట్లు చూచుకుంటున్నారనే విషయంతప్ప ఇంకేదీకాదు. ఓటర్ల లిస్టు తయారుకాలేదు, మాకు వార్డుల పునర్విభజన కాలేదు అని ఈరెండు కారణాలు చెబుతున్నారు. దీనిని ప్రజానీకంకూడా విశ్వసించలేనటువంటి విషయం అని దీనిని మీదృష్టికి తీసుకు వస్తున్నాను. అందువల్ల అలాచేయకుండా నిర్ణీతకాలముప్రకారం ఎన్నికలు జరిపిస్తామని దానికి అందరుకూడా, అన్నిపార్టీల వారు కూడా శాంతియుతంగా సక్రమముగా జరిపించేందుకు సహకరించేట్లు చూద్దాము. గతంలో వచ్చినటువంటి కొన్ని కొన్ని మునిసిపల్ కౌన్సిల్సును చూచుకుంటే. ముఖ్యంగా బెజవాడలో వచ్చినటువంటి కౌన్సిల్సు అనేక రూపాలు, అవతారాలు దాల్చింది. అందువల్ల ఇటువంటి కౌన్సిల్సు అనేకము ఉంటున్నప్పుడు ఎందువల్ల ఈ ఎన్నికలను వాయిదా వేయవలసి వచ్చింది. వెంటనే ఎన్నికలు జరుపడం బ్రహ్మయ్యగారికికూడా ఇష్టమేనని అనుకొంటున్నాను. ఒక చిన్న మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలు జరిపేందుకు అందులో బ్రహ్మాండమైన పాలసీలు ఏమిటో ఇమిడివున్నాయని దీనికి 6 నెలలు చాలవు 3 నెలలు చాలవు, దీంట్లో వున్న amendment ప్రకారము ఇంకో 6 నెలలు, ఇంకో 3 నెలలు ఇట్లా 3 సంవత్సరములవరకు extend చేసుకుంటూ [illegible] అధికారము [illegible]చేతులలో పెట్టుకొని దీనిని వాయిదావేయడం ముఖ్యముగా స్థానికసంస్థలకు న్యాయముకాదనే విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. మనప్రక్క వున్నటువంటి మద్రాసురాష్ట్రములో ఎన్నికలు జరుపుతున్నారు. వాళ్ళకు లేనటువంటి బ్రహ్మాండమైన ఇబ్బంది మనకేమివచ్చిందో నాకు అర్థంకావడములేదు. బ్రహ్మాండమైన పరిస్థితులు, తలక్రిందులు అయ్యే పరిస్థితులు వున్నప్పుడు, ఏ కొట్లాటలూ లేక ఏహిందూముస్లిముల కలహాలలో వున్నప్పుడు, ఎన్నికలు శాంతియుతంగా జరగడము కష్టము, అందువల్ల వాయిదా వేస్తున్నాము అంటే

అది సబబుగా వుంటుంది. అంతేకాని వోటర్ల list లు కాలేదని, వార్డుల విభజన కాలేదని, అందువల్ల వాయిదా వేస్తున్నాము అంటే, అది సబబుగాలేదు. వోటర్లవిభజన కాకుండా అనేక ఆటంకాలు పిటీషనలుపెట్టి జరుగకుండా చేయడానికి అనేక మార్గాలు వున్నాయి. మీకుకూడా తెలుసు. నాకూతెలుసు. బెజవాడలో వార్డులు విభజనలు సరిగా లేక అనేక అన్యాయాలు జరిగినాయని కాశీశ్వరరావుగారు చెప్పారు. వారు చైర్మనుగా వున్నప్పటినుంచి ఇప్పటివరకు అనేక అన్యాయాలు జరుగుతున్నాయి. అన్యాయాలు జరుగలేదనికాదు. ఆ అన్యాయాలను తొలగించటానికి ఎంతో ఎక్కువ కాలముకూడా పట్టదు. ఫలానావార్డులో ఇంతమంది ఎక్కువ ఎందుకువున్నారు' వీరందరిని సరిచేయండని చెప్పి కలెక్టర్లకు ఒక చిన్న ఉత్తరువు నాగేశ్వరరావుగారు పంపించివుంటే ఈపాటికి ఆ పని పూర్తిఅయివుండేది. ఆ అన్యాయాలను సవరించడానిక్ 6 నెలలు కావాలని కోరడము ఆశ్చర్యంగా వున్నది. కాని అన్యాయాలు జరుగలేదని కాదు. ప్రతి మునిసిపాలిటిలో ఎక్కడో ఏదో ఒక అన్యాయము అనేది ప్రపంచములో వున్నట్లు మన మునిసిపాలిటీలలోనూ, పంచాయితీబోర్డులలోనూ కూడా జరుగుతూనే వున్నది. అందువల్ల దానికోసం ఈ విధంగా పొడిగించడము ఏమీ సవ్యముగా లేదు ఇప్పటికైనా మించిపోయింది యేమీలేదు. ఈ బిల్లును వుపసంహరించుకొని పూర్తిగా ఎన్నికలువెంటనే జరిపే కార్యక్రమము తీసుకొంటే సరిపోతుంది. దానికి కావలసిన సిబ్బందిలేదు అనే భయంకూడా అక్కరలేదు. మనకు పోలీసు బలము అంతా వస్తేనే గాని మునిసిపల్ ఎన్నికలు జరగవేమోననే గాబరాకూడా ఏవిధంగా అవసరములేదు. సాధ్యమైనంతవరకు సౌమ్యంగా అన్నివిధాల జరిగితే అన్నిపార్టీల సహకారముకూడా వెంటనేపెట్టుకోవచ్చును. వోటర్ల list లు ఏమాత్రము సరిగాలేనని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ నేను ఇచ్చిన సవరణను అంగీకరించినట్లయితే నేను చెప్పినవిషయాలుకూడా పరిష్కారంఅవుతాయి. మంత్రిగారి సవరణలు ఎవరూకూడా ఎప్పుడూకూడా ఏ పార్టీ కూడా అంగీకరించకూడదనికూడా సలహా మీకు ఇస్తున్నాను. అందువల్ల ఇవన్నీకూడా ఆలోచించి మంత్రిగారు ప్రవేశపెట్టిన. సవరణను వ్యతిరేకిస్తూ నేను ఇచ్చినటువంటి సవరణను అందరూ బలపరచాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI S. VEMAYYA:— అధ్యక్షా, ఈ బిల్లులో ఇచ్చినదానినిబట్టి నవంబరుకు బదులు జనవరిలోనే ఎన్నికలు జరుపుతారని భావించాను. కాని ఏ అవాంతరంవల్లనో మంత్రిగారు మరొక సవరణ తీసుకువచ్చి జూలైవరకు ఎన్నికలు నెట్టివేయడానికి చూస్తున్నారు. ఏకారణంవల్లనో అర్థంకావడంలేదు. జనవరిలోపల ఎన్నికలు పెట్టడానికి మేము time కోరుతున్నాము, వార్డుల విభజనకు, Electoral rolls సరిగా తయారుచేయడానికి ఇది అవసరం అనిచెప్పారు, నేను ఇచ్చిన స్వల్పమైన సవరణ ఏమిటంటే, ఏప్రెలు 1 నాటికైనా ఎలెక్షనులు పెట్టాలని. కాని వెంకటేశ్వర్లుగారిసవరణ ప్రభుత్వంవారికి ఆమోదం కాని పక్షంలో, ప్రభుత్వంవారు తలపెట్టిన పనులు పూర్తిచేసుకునే రీతిగా ఏప్రెలు 1 సరిపోతుందని, అది ఎక్కువ reasonable గా వుంటుందని నేను భావిస్తున్నాను.

SRI L. LAKSHMANADAS :— On a point of information, Sir, వెంకటేశ్వర్లుగారి సవరణకంటే తనది reasonable అన్నారు. వెంకటేశ్వర్లుగారు చెప్పింది reasonable గా లేదా లేనేనా వారి అభిప్రాయం?

SRI PILLALAMARRI VENKATESWARLU :— లక్ష్మణదాసు గారికి ఏది ఇష్టమో అదే ఒప్పుకోవచ్చును.

SRI S. VEMAYYA :— వెంకటేశ్వర్లుగారి సవరణను ఒప్పుకుంటే నా సవరణను ఉపసంహరించుకుంటాను. లేనియెడల నా సవరణ ఇంకా ఎక్కువ ఉదారంగా ఉంది కాబట్టి నా సవరణనైనా ఒప్పుకోమని కోరుతున్నాను. మునిసిపల్ ఎన్నికలను ఈ విధంగా పొడిగించడం వల్ల మరింత సందేహాన్ని కూడా మీరు ప్రజలలో కలిగిస్తున్నారు. మునిసిపల్ కౌన్సిళ్ళ పదవీ కాలాన్ని మూడు సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలవరకు పొడిగించాలని ప్రభుత్వానికి నివేదించారు కొంతమంది సభ్యులు. అయిదు సంవత్సరాలకు పొడిగించడానికి ప్రభుత్వానికి ఆలోచన ఏమైనా ఉన్నదా అనే సందేహం కలుగుతోంది. అటువంటి అభిప్రాయం ఉంటే, అయిదు సంవత్సరాలకు ఎన్నికలు జరగాలనే చట్టం ఇప్పుడే తీసుకువస్తే తిరిగి legislation తీసుకువచ్చి ఈసభ కాలం వృథాకాకుండా ఉంటుంది. మంత్రిగారు ఇచ్చిన సవరణను ఉపసంహరించుకుని నేను ఇచ్చిన సవరణనైనా ఒప్పుకోనవలసిందిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

(At this stage Mr. Deputy Speaker occupied the Chair)

SRI A. VENKATARAMA RAJU:—ఉపాధ్యక్షా, మంత్రిగారు తీసుకువచ్చిన ఈ సవరణ బిల్లును ఆమోదించడానికి వీలు లేదని అభిప్రాయపడుతున్నాను. కారణమేమిటంటే మంత్రిగారు ఈవేళ చెప్పినదానిలోకాని మొన్న మాట్లాడినదానిలోకాని కొన్ని ప్రధానమైన విషయాలు వారు వివరించలేదు. అందుచేత అంగీకరించడానికి వీలులేదు. అసలు గవర్నమెంటు తీసుకువచ్చే సవరణలను తీవ్రంగానూ, అనుమానాస్పదంగానూ, ప్రతి నిమిషం చూస్తే పరిస్థితులు ప్రభుత్వవిధానాలవల్లనే కలుగుతున్నాయి కాని మరొకటి కాదు. ఉదాహరణకు ఈ voters list 1954 సంవత్సరపు అవనపు voters list finallise కాలేదు కాబట్టి ఎన్నికలు వాయిదా వేయవలసివస్తోందని చెప్పారు. ఇదివరకు విభజించిన వార్డులలో వోటర్లు 1000,750 ఈ మాదిరిగా వ్యత్యాసముగా ఉన్నారు కాబట్టి వాటిని సరిచేయడంకోసం ఈ మాదిరిగా వాయిదా వేయాలని చెబుతున్నారు. ఏ principles మీద ఆధారపడి వోటర్లు విభజించబడుతుందో వారు వివరించలేదు. Double seats ఏ principle మీద ఆధారపడి నిర్ణయిస్తారో వివరించలేదు. 7, 8 సంవత్సరాలుగా తమ హయాంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం ఈ విషయంలో నిర్దుష్టమైన principle మీద ఆధారపడి voters list ఎందుకు తయారుచేయలేదో తెలియదు. ఒకరకమైన పొరపాటులు 8 సంవత్సరాలుగా కొనసాగిస్తూ దానిని సవరించడానికి మరొక పొరపాటు జరిగితే అది మేము అంగీకరించడానికి సిద్ధంగా లేమనే సంగతి తెలుసుకోవలసియున్నది. మొన్నసారి చాలా

మంది సభ్యులు చెప్పారు. ప్రతిసంవత్సరం క్రొత్త list వస్తూనే ఉంటుంది. ఆ కారణం చేతనే వాయిదా వేయాలని చెప్పడం అసందర్భంగా ఉంది. దీని వెనకాల ఒకరకమైన అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని దీనిని తీసుకువచ్చారని నేను అభిప్రాయపడుతున్నాను. వాయిదా వేసినట్లైతే మరొక ఆరుమాసాల్లో genaral elections వస్తున్నాయి కాబట్టి అప్పుడు మునిసిపల్ ఎన్నికలు జరిపించడం అసంభవమైన విషయం అని సభవారందరిచేత వెంటనే తేలిగ్గా ఆమోదింపచేయవచ్చునని, ఒకేసారి ఒకటి రెండు సంవత్సరాలు పొడిగించాలని కోరితే ఆమోదించడం అసంభవం అవుతుందనే ఉద్దేశంతో దీనిని తీసుకువస్తున్నారని నా అభిప్రాయం. అందుకే మంత్రిగారు సరియైన సమాధానం చెప్పలేకపోతున్నారు. 1957 మొదటి భాగంలో general elections వస్తున్న సందర్భంలో మునిసిపల్ ఎన్నికలు జూలైలో ఎట్లా జరుపుతారో మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. వెంటనే ఎన్నికలు జరపాలని ప్రతిపక్షం కోరడంలేదు. సుందరయ్యగారు మొన్న తీసుకువచ్చినదానిలో జనవరి దాకా తప్పనిసరి అయినపక్షంలో ఏప్రిలుకు ముందుగా నిర్దిష్టంగా జరుపుతామని స్పష్టపరచినట్లయితే దానిని అంగీకరించడానికి వీలుంటుంది. ఏప్రిలు 1 అంటే ఇప్పటికి రమారమి ఆరుమాసాలు ఉన్నది. ఓటర్ల లిస్టు సరిచేయడానికి, వార్డుల విభజన నిర్వహించడానికి ఈ అవకాశం చాలుతుందనుకుంటాను. మీరు చెప్పిన కారణాలు నిజమైతే, దీనిని అంగీకరించి జనవరినాటికి ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను. మంత్రిగారి సవరణను ఏ పరిస్థితులలోను అంగీకరించడానికి వీలు లేదని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

SRI A. KALESWARA RAO :— అధ్యక్ష మహాశయా, నేను అనుకున్నది ఏమిటంటే ప్రతిపక్ష సభ్యులైన కమ్యూనిస్టు పార్టీవారు ఎందుకు మునిసిపల్ ఎన్నికలు పొడిగిస్తున్నారు, అనుకున్న ప్రకారం ఎన్నికలు పెట్టవలసిందే; ఓటర్ల హక్కులకు నష్టం వస్తోంది; మూడు సంవత్సరాలు తరువాత తిరిగి పరీక్ష చేయాలి; అటువంటి హక్కును చెడగొడుతున్నారు అని పట్టుబడుతున్నారేమో అనుకున్నాను. వారనేది ఏప్రిలులో పెట్టాలని, ఏప్రిల్ అయితేనేమి, జూలై అయితేనేమి? ఎడమచేయి తీసి పుర్రచేయి పెట్టాలన్నట్లు, ఉన్నది. ఎన్నికలు ఇప్పుడే పెట్టవలెనా, వాయిదా వేయవలెనా, వాయిదా అన్న తరువాత మనిషి మనిషికి ఒక బుద్ధి పుడుతుంది. ఒకరు ఏప్రిలు మరొకరు జూన్ అంటారు. ఇందులో ఏమీ సబబు లేదు. అసలు పొడిగించాలా, లేదా అన్నదే ప్రశ్న. మంత్రిగారు చెప్పారు, ఓటర్ల లిస్టులు సరిగా లేవని. ఓటర్ల లిస్టులు ఏవిధముగా ఉన్నాయి. Ward ల విభజన ఒకచోట 400 ఉంటే ఒకచోట 500 ఓట్లు ఉన్నవి. ఇవి పూర్వం జరిగాయి. వాటి నన్నింటిని సరి చెయ్యవలెను. ఏ వార్డులలో స్త్రీలకు, హరిజనులకు ఎక్కడ ప్రత్యేక స్థానము ఉండవలెనో చూడవలెను. కొత్త ఓటర్లను బట్టి కొత్త ward లను నిర్ణయించటం జనవరిలోపల

కాదు కాబట్టి ఇంకా ఆరు నెలల వ్యవధి కావలెనని వారు అనుకున్నారు. అయితే జనవరి లోపున బెజవాడకు ఈ పని పూర్తి కావడం కష్టము. ఉన్నదిఉన్నట్టు కాదు గాని ఇక్కడి హరిజనులను అక్కడ, ఇక్కడ స్త్రీ ఓటర్లను అక్కడ పెట్టవలెనంటు న్నారు. ఇప్పటి కౌన్సిలు పోవలె నంటున్నారు. ఓటర్ల లిస్టు సక్రమము కావడం, ward ల విభజన సరిగ్గా జరగడం, స్త్రీలకు, హరిజనులకు సీట్లు ఏర్పాటు చెయ్యడం వంటి వాటికి ఎంతో కాలము పడుతుంది. ఆరు నెలలైనా కావలసిఉంటుంది. ప్రతి మూడు సంవత్సరాలకు పరీక్ష జరుగుతుంది. కాంగ్రెసుపార్టీ ఏర్పాటు చేస్తున్నదని ప్రతిదానికి ప్రభుత్వాన్ని తప్పుపట్టడం తప్ప వేరేపనిలేనట్లున్న వెంకటేశ్వర్లు గారికి మా సోదరులకు ఔనంటే కాదనడంగా ఉంది. మేము రామయ్య అంటే సుబ్బయ్య అనడమే విధానముగా ఉంది. ఈ సవరణలో బొత్తిగా అర్థము లేదు. ఆలోచించి వ్యవహారం చెయ్యాలి. December లోగా ప్రభుత్వం ఇవన్నీ సరి చేస్తామంటున్నారు. ward లను సరిచేసి స్థానములను సరిచెయ్యడానికి కొంత వ్యవధి కావాలి.

ఇది అర్థములేని సవరణ కాబట్టి ప్రతిపక్షాలు పెట్టిన సవరణ త్రోసివేసి మంత్రిగారు పెట్టినది అంగీకరించవలెనని నేను కోరుచున్నాను.

SRI S. NARAYANAPPA:— అధ్యక్షా, ఇప్పుడు స్థానిక సంస్థల మంత్రిగారు తెచ్చినటువంటి సవరణను బలపరుస్తూ ప్రతిపక్ష సభ్యులు వెంటనే ఎన్నికలు మునిసిపాల్టీ లలో జరపవలెననే ప్రతిపాదనను నేను ప్రతిఘటిస్తున్నాను. మంత్రిగారు తెచ్చిన సవరణ సదుద్దేశాన్ని శంకించ పనిలేదు. వారు సవరణ సకాలంలోనే తెచ్చేరు. ఈ అమెండుమెంటు పాసైన తరువాత తిరిగి వాయిదాకోసము సవరణ తెస్తే బాగాఉండేది కాదు. ఈ వర్షసందర్భములోనే July మాసానికి ఎన్నికలు వాయిదా వేస్తే ఆంధ్ర దేశం మొత్తంమీద అన్ని మ్యునిసిపాలిటీలలో వార్డులయొక్క విభజన జరిపించి ఓట్ల జాబితా నమోదు చేయించి ప్రజల ఆందోళన లేకుండా చేసి సమగ్రమైన ఎన్నికలు జరి పించడానికి వీలుగా ఉంటుంది. ప్రతిపక్ష సభ్యులకు అభ్యంతరము ఉండదు. తెలిసి కూడా ఆక్షేపణ చేస్తున్నారు. అన్ని మ్యునిసిపాలిటీలలో ప్రతివార్డులో దాదాపు 1000, 1500. 2000 ఓటర్లు ఉన్నారు. ఒక్కొక్క వార్డుకు 700, 1000 ఓటర్లు కూడా ఉన్నారు. అసమగ్రంగా ఉన్నవాటిని సమగ్రంగా చెయ్యడానికి పరి శీలన చెయ్యాలి. మూడు మాసాలు టైము చాలదు. కౌన్సిలులో పెట్టి తీర్మానం చేసి అక్కడ ప్రజా అభిప్రాయం తీసుకొని, స్త్రీల, హరిజన స్థానములను ప్రత్యేకించ డానికి కొంతకాలము పడుతుంది. ఈ పొద్దు ఎన్నికలు పెడితే పరాజయము కలుగు తుందనే భయము ప్రభుత్వానికి లేదు. రాబోయే రెండవ ప్లానుక్రింద మురుగునీటి పారుదల మంచినీటి సరఫరా ఇంకా ముఖ్యమైన కార్యక్రమము జరిపించవలెను కాబట్టి

ఆంధ్రదేశం మొత్తంమీద 35 మ్యునిసిపాలిటీలు పరిపాలన సరిగా జరగడానికి స్త్రీలకు, హరిజనస్థానాలకు సీట్లు ప్రత్యేకించి ఏవిధమైన లోటుపాట్లు లేకుండా చెయ్యాలనే సదుద్దేశముతో ఈ ఎన్నికలు వాయిదా వెయ్యవలెనని ఈ సవరణ మీముందుకు తీసుకు వచ్చేరు. ఇందులో దురభిప్రాయముగాని, మరే అభిప్రాయంగాని లేదు. కనుక శాసన సభ్యులు తమ అనుభవాలను పురస్కరించుకొని ఈ వాయిదాను బలపరచవలెనని కోరుచున్నాను. Ward ల విషయం లోను, ఓటర్ల నమోదు విషయం లోను ప్రభుత్వానికి తోడ్పడితే July 1957 లోపున ఎన్నికలు జరపడానికి కృషిచేసి కొత్త కౌన్సిల్సు, కొత్త చైరుమను July 1957 నాటికి వచ్చేటట్లు చేస్తే చాలా బాగుంటుంది. దానిపై చర్చ జరపడం, కాలయాపన చెయ్యడం, సమంజసంకాదు. మంత్రిగారు తెచ్చిన సవరణ ఆమోదించవలెనని కోరుచున్నాను.

SRI M. NAGI REDDI :— అధ్యక్షా, ఇప్పుడు మ్యునిసిపాలిటీలలో ward ల విభజన జరుగవలెనని ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలను వాయిదా వెయ్యడం న్యాయం, సమంజసం కాదని మంత్రివర్గానికి మనవి చేస్తున్నాను. నవంబరు, డిశంబరులో 4000 పంచాయతీలు constitute చెయ్యవలసి ఉంటుంది. పార్లమెంటుకు ఎన్నికలు రాబోతున్నవి. అందుచే మ్యునిసిపలు ఎన్నికలు పొడిగించడము న్యాయంకాదు. ఓటర్ల list ల తయారు, ward ల విభజన, స్త్రీల, హరిజనుల సీట్ల కేటాయింపు జరుగవలసి ఉన్నది. ఈ పని జులై వరకు పోతే జరిగే పని కాదు. ఇప్పుడు constitute కావలసిన 4000 పంచాయతీలు ఎప్పటికి తయారు అవుతాయి. జనవరిలో పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయి. ఇంకా నాలుగైదు నెలలుమాత్రము ఉంది. అవి అయిన తరువాత జిల్లాబోర్డుల పంచాయితీల ఎన్నికలు వస్తాయి. అసెంబ్లీ కాల పరిమితి అయ్యే లోగా జరుగుతవని చెప్పడానికి వీలులేదు. ఇదివరకు అనుకున్నట్లు December లోపున ఎన్నికలు పూర్తి చెయ్యవలెను కాబట్టి వాటినన్నింటిని స్థానికసంస్థల మంత్రి గారు, Inspector of Local Boards ఆలోచించి ఎన్నికలు త్వరలోనే జరిగేటట్లు చెయ్యవలెను. ఇప్పుడు మళ్ళీ మ్యునిసిపలు ఎన్నికలను పొడిగించడము వల్ల వాటిని Parliament ఎన్నికలు అయ్యేవరకు Prolong చెయ్యడానికి అవకాశం ఉంది. దాని అర్థము 1957-58 పార్లమెంటు ఎన్నికలయిన తరువాత ఏర్పాటు చెయ్యగలము అంటే అసెంబ్లీ అంగీకరించవచ్చును. కాళేశ్వరరావుగారు జనవరికి, జులైకి ఏమీ తేడా లేదన్నారు. ఎడమ చెయ్యికి, కుడిచెయ్యికి పెద్ద తేడా ఏమిటి అన్నారు. జనవరికి, జులైకి తేడా లేదంటే ఎలాగ. జనవరి జనవరే, జులై జులైయే. జులై తరువాత పార్లమెంటుఎన్నికలు జరగాలి.

SRI A. KALESWARA RAO :— January కి July కి తేడా లేదన లేదు. April కి July కి తేడా లేదన్నాను.

[27th September 1955

SRI M. NAGI REDDI :— ఒంగోల్లు ఆ నెల ఆ నెలే, ఈ నెల ఈ నెలే. దానికీ, దీనికీ తేడాలేదు, ఎడమ చెయ్యి, పుర్ర చెయ్యి ఒకటే అని సామెత ఉందికాబట్టి అంటున్నారు. ఆ తేడా అనేటటువంటిది ఏదో ఒకరకంగా prolong చేసి పెట్టుకై పెట్టు వేసేటటువంటిదిగా కనబడుతోంది కాని మరొకటి కాదు. ఇది ఏ విధంగానూ సమర్థనీయమైనటువంటిది కాదు. నిజంగా కాశేశ్వరరావుగారు గ్రూపేకనుక బెజవాడ మ్యునిసిపాలిటీ వచ్చిఉండకపోయినట్లయితే తొందరిగా జరగాలి అనేవారో లేదో మనకు తెలియదు. ఇది ఏదో ఒక రకంగా వార్డు మొదలు ఎన్నికలైపోయిన తర్వాత జరపాలి అని చేసేటటువంటి ఎత్తుగా కనబడుతోంది. ఇప్పటినుంచే మళ్ళీ పంచాయితీ ఎన్నికలకు కూడా ward ల విభజన, seat ల reservation మొదలుపెట్టి మార్చి లోపల మిగలా వీలైనా complete చేసి April నుంచైనాసరే అవి పూర్తి చెయ్యడానికి ప్రయత్నం చెయ్యాలని మీద్వారా స్థానిక సంస్థల మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI P. SUNDARAYYA :— అధ్యక్షా! పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన సవరణను బలపరుస్తూ మంత్రి నాగేశ్వరరావుగారిచ్చిన సవరణను నేను వ్యతిరేకించవలసి యుంటుంది. ఆరోజునే ఈ బిల్లు పాసు చేసియుండవచ్చు ననుకోండి. పోనీ ఒక అరగంట ఆలస్యంగా కూర్చున్నా సరే మంత్రివర్గం Congress party యొక్క executive committee తో సంప్రతించి ప్రతిపక్షాల తరఫున మేము చేసిన సూచనలు ఆలోచించి ఈ బిల్లు మొదట తెచ్చిన రూపంలో అంగీకరించి అవసరమనుకున్నట్లయితే మరో మూడు నెలలు పొడిగించుకుని April 1 వ తేదీకైనా చేస్తారేమోనని ఆరోజున 5 గంటలకే పూర్తిచేశాం. కాని వారు చర్చించినట్లు గాని ఆలోచించినట్లుగాని ఏమీ కనబడలేదు. వారు పట్టిన కుందేలుకు మూడే కాళ్ళనే వాదిగానే ఉన్నారు. జనవరి ఒకటినుంచి జూలై ఒకటికి మారుస్తున్నాం. కారణమేమిటంటే వార్డులన్నీ ఈరోజున సక్రమంగా విభజింపబడలేదు. ప్రతి వార్డులో కూడ దాదాపు ఒకటేసంఖ్య కలిగిన ఓటర్లుండేటట్లుగా ward లను పునర్విభజన చేసేదానికి 6 నెలలైనా కావలసియుంటుంది. అందుచేత జూలై 1 కి వాయిదా వేస్తాం అంటున్నారు. శాసన సభలో చెబుతూఉంటారు కాని శాసన సభలో చెప్పడం వేరు, అమలు జరగడం వేరు. పోనీ ward లన్నీ ఈ విధంగా సమానమైన ఓటర్లు గలిగిన రీతిగా విభజించాలనే సవరణేమైనా బిల్లులో తెచ్చారా అంటే అదీ చెయ్యలేదు. జనవరి ఒకటిని తీసేసి July ఒకటని త్వరత్వరగా amendment ఇచ్చారు. పోనీ ఆ సమానమైన voter లు గలిగినవిగా ward లు విభజించాలనే సవరణ Municipal Act లో ఏదైనా తెచ్చి ఉన్నట్లయితే దానికి ఇంకో 6 నెలలు పట్టిందని సంతృప్తి పడవచ్చు. అప్పుడు ప్రజలకైనా వివరించి చెప్ప వచ్చును. ఈ ward లన్నీ చాలా అవకతవకగా ఉన్నాయి. మన

[illegible] delimitation చేయాలి అనేదానికి [illegible] చేసేకోసం మేము అవకాశం తీసుకున్నాం, అని చెప్పాము. ఈ సవరణ Act లో [illegible] అంతే లేదు. మంత్రిగారు చెప్పినదాన్ని బట్టి మనం అంగీకరించాలి. [illegible] మనం చేయగలిగిందేమీ లేదు. మేము ఒకటి చేస్తాం మీరు నమ్ముతారా అంటే [illegible] దానికి సాధ్యం కాదు. ఈ విషయాన్ని కాంగ్రెసు పార్టీ నాయకులతో, బాధ్యతగల వారితో చర్చించాం. కాంగ్రెసు పార్టీలో Municipal Chairman గా ఉన్న వారందరూ కూడా చెప్పేది ఏమిటంటే ఈ 6 నెలల లోపల వార్డుల పునర్విభజన సాధ్యంకాదు. ఇంకా ఒక సంవత్సరమో, సంవత్సరంనరమో కావాలి. 1957 సంవత్సరానికైనా మనం చేయలేము. మీరు ఇప్పుడు బిల్లు pass చేసినా ఆ రూల్సు పెట్టడాని మాత్రం సాధ్యం కాదు అంటున్నారు. Department వారు కష్టపడి పనిచేసి [illegible] April 1 కి చేయ సాధ్యం [illegible] అంగీకరిస్తూ కూడా, వార్డుల విభజన ఆలస్యమవుతుంది కాబట్టి ఎందుకైనా మంచిదని July 1 కి అంగీకరించాలనుకున్నాం. April ఒకటికి అయినట్లయితే Budget సమావేశంలో వచ్చి మా department [illegible]. వార్డుల పునర్విభజన ఎలా కాలేదు కాబట్టి 1957 కి [illegible] చేయవాని మీరు మళ్ళీ ఒక బిల్లు తెస్తే ఆ రోజు మేము ఏం చెయ్యాలి.

THE HON. SRI K. VENKATA RAO :— ఊహాగానానికి ఏమని చెప్పం

SRI P. SUNDARAYYA :— ఊహాగానం కాదండి. కాంగ్రెసు పార్టీలో ప్రముఖస్థానం వహిస్తున్నటువంటి Municip l Chairman అభిప్రాయం తీసుకొని United Congress Legislative Party నాయకులతో చర్చించి వారి అభిప్రాయం కూడా తీసుకుని ఆ తరువాత వచ్చిన అనుమానాన్ని బట్టి నేను చెబుతున్నాను. అందుచేత ఏదీ వ్యతిరేకించక తప్పదు. జాతకే, April కి ఛేదం ఏమంత ఉంది, 3 నెలలే కదా అని అంటూ ఉంటారు. ఒక క్రమమైన కారణం చెప్పారు: ward లు అవక తవకగా ఉన్నాయి, సక్రమంగా పునర్విభజన చేసి ఎన్నికలు జరపాలని. మేము ఇప్పుడే జరపాలని అర్థంలేని పొరపాటు మాటలు చెప్పడానికి తయారు కాం. తయారైన వాళ్ళు చెప్ప వచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు. ఇది November ఒకటికి తేదీకి సాధ్యం కాదని April ఒకటవ తేదీకి అంగీక రిస్తున్నాం. అంటే ఈ మంచిపని చెయ్యడానికి ఎంత కనీస time అవసరమో అంతవరకూ మాత్రమే ఒప్పుకుంటున్నాం. కాని ఇంకో మూడు నెలలు మీరు అదనంగా తీసుకున్నప్పుడు, అది సరియైన పని కాదని మేము వ్యతిరేకించ వలసివుంటుంది. అందుచేత April ఒకటికి అంగీకరిస్తాం కాని, July ఒకటికి అంగీకరిం

Sri P. Sundarayya] [27th September 1955

చడం లేదు. జిల్లా బోర్డుల విషయంలో వాయిదాల మీద వాయిదాలు, బిల్లుల మీద బిల్లులూ, ordinance ల మీద ordinance లు చేస్తూంటూరు. మీరు మాదంతా ప్రజా స్వామికం అంటూరు. జిల్లా బోర్డులను Special officer ల క్రింద పడేసి సంవత్సరం తరువాత సంవత్సరం పొడిగిస్తూ ఉంటూరు. ఈ అనుభవం తరువాత ఈ మ్యునిసిపాలిటీల విషయంలో మేము ఎట్లా నమ్మేది. ఈ మధ్యనే ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులతో కూడిన శాసనసభ ఉన్నది కాబట్టి, ఈ శాసనసభ యాజమాన్యం క్రింద Municipality లన్నిటికీ కూడా కమిషనర్లనో, లేక Special officer లనో వేసి పరిపాలిస్తామని ఇంకో సవరణ తెస్తారా? ఈ రీతిగా ప్రజా తంత్రానికి పూర్తిగా వ్యతిరేకంగా ఒకచోట అనుసరించిన సూత్రం ఇంకొకచోట అనుసరించకుండా ఇవన్నీ చేస్తూ ఉండడంవల్ల ఈ అనుమానాలు వస్తూఉంటాయి. మాకు అనుమానాలు వచ్చినా రాకపోయినా ప్రజలలో అనుమానాలు వచ్చి తీరతాయి. ఇంకా ఏమైనా కారణాలు చెప్పి వాయిదా వేయ దలచుకుంటే 57 July అనండి 58 July అనండి, మీయిష్టం. దానికి ఎవరూ ఏమీ చేయగలిగింది లేదు. మేము మాత్రం July ఒకటికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

SRI B. V. SUBBA REDDI: Mr. Speaker, Sir, you will pardon me if I make a few observations, which perhaps may not be strictly relevant to the issue now before the House. I am not seriously opposing the amending Bill now under consideration. But in this connection I would certainly like to make a few observations. It has been our experience in the past for the Hon. Ministers, who are very responsible, to make observations both inside the House and outside the House, as often as possible, saying that they will complete the elections to the district boards, panchayats and the municipal councils within a certain period. We, Sir, as also the public in general, certainly attach some importance and sanctity to the statements made by our Ministers inside and outside the House. But, now from our experience, we find, it looks as though the Hon. Ministers don't strictly attach much importance to these statements. Our experience has been that when the District Boards Amending Bill was under consideration in the composite State, Mr. Rajaji, the then Chief Minister made a categorical assurance on the floor of the House that the elections to the district boards would be completed before next March or April. But our experience has been completely otherwise. It does not certainly redound to the credit of the Government that time and again they should come to this House seeking to extend the term of district boards, panchayats and muncipal councils. Whenever

they make a statement, we expect them to do so after taking in to consideration all the difficulties they have got to meet. Certainly they will be justified in seeking to extend the term of local bodies in times of emergency and national contingencies like war, or due to Acts of God like pertilence, epidemics etc., and certainly not on grounds like that the division of wards has not been fairly done and so on. Certainly they had enough time to do all that. They could have foreseen all that before and done with in this time. So now at the last minute to come and say that a proper division of wards has not been done and so the term of muncipal councils should be extended is certainly not fair. If I remember right, I may be excused if I am wrong, Hon. Minister for Local Adminstration himself made a statement some time back that the elections to the municipal councils would be completed before the end of December next. So, now to come forward with a Bill like this certainly does not redound to the credit of the Government. Thank you. Sir.

THE HON. SRI. A. B. NAGESWARA RAO: అధ్యక్షా, గౌరవ సభ్యులకు, ప్రతిపక్షసభ్యులకు నామనవి ఒకటే. ఇది ప్రభుత్వంతరఫున ఏదో intention తో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టిపెట్టు తామనే అభిప్రాయంతో ఇది అంతా ప్రభుత్వం చేస్తుందని ఒక దురభిప్రాయంలో ప్రతి పక్షసభ్యులు ఉన్నట్లు నాకు అర్థమవుతుంది. కాని అది కాదని వారికి వినయ పూర్వకముగా మనవి చేస్తున్నాను. ఇది మొట్టమొదట objects and reasons లో చెప్పినట్లుగా voters lists 1955వ సంవత్సరం సెప్టెంబరు 30 తారీఖుకు మామూలుగా normal revision జరుగుతుంది. October 15 తారీఖుకు intensive revision జరుగుతుంది. తరువాత ఆలిస్టును బట్టి ఎలక్షను జరిగితే న్యాయం ధర్మం అనే అభిప్రాయంతో మొట్టమొదట కౌన్సిల్సు జనవరి 1st వరకు extend చేయవలెననే అభిప్రాయంతో August 26 తేది బిల్లు publish చేయుబడింది. తదనంతరం వివిధ మునిసిపల్ కౌన్సిల్సువద్దనుంచి అర్జీలు రావటంమూలాన తరువాత ఈ మూడు నాలుగు నెలలు మునిసిపల్ కౌన్సిల్సు వారు యిచ్చిన అర్జీలను బట్టి, Chairmen of Municipal Councils చేసిన representations బట్టీ ఈమాటు చేయవలసి వచ్చింది. ఈ redistribution మొట్టమొదట్లో బిల్లు పెట్టేటప్పుడు మాత్రం చేయాలనే అభిప్రాయంతో ప్రభుత్వం లేదని మాత్రం మనవి చేస్తున్నాను. Bill publish అయిన తరువాత కౌన్సిల్సుయొక్క representation ను వారి కోరికలను మన్నించే అభిప్రాయంతోనే ప్రభుత్వం బిల్లులో మార్పుచేసిందని మనవి చేస్తున్నాను. ఇది ఏదో కాలయాపన చేసి, ఇంకా తరువాత మూడు నెలలో, మళ్ళా తరువాత 6 నెలలో ఆ తరువాత

పార్లమెంటు electionలు వస్తున్నాయని ఎన్నికలను వెనుకకు నెట్టుతున్నారనే అభిప్రాయం మాకు ఎన్నడూ లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU: Councils కోరిక మన్నించేటట్లయితే - వాండ్లు ఇంకొక తీర్మానం చేశారు. పూర్వపద్ధతిగానే, వోటింగు జరగాలి కొత్తపద్ధతి వద్దని - అదికూడా మన్నిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO: అవి అన్నీ తరువాత ఆలోచించబడుతాయి. ఈ బిల్లుకు సంబంధించినంతవరకే నేను మాట్లాడుతున్నాను. P. Venkateswarlu గారు Ramakrishna Raju గారు కూడ దీనికి గూర్చి పురపాలక సంఘాలలో సభ్యులుగా ఉండి వుంటే వారు చేసిన విమర్శ న్యాయంగా ఉండేదనే నా మనవి. వారు ఈపని కలెక్టరు చేతికి ఇచ్చినట్లయితే redistributain of wards రెండు రోజులలో చేస్తారని మనవి చేశారు. కాని అది సక్రమం కాదు చట్ట ప్రకారం. చట్ట ప్రకారంగా redistribution of wards కౌన్సిల్సు ద్వారానే జరగాలి. ఆ కౌన్సిల్సు తీర్మానం pass చేసిన తరువాతనే గవర్నమెంటుకు రావాలి. గవర్నమెంటు చేతిలో అధికారం ఉంది. ఇది సరిగా సక్రమంగా జరపాలని మా అభిప్రాయం.

SRI PILLALAMARRI VENKTESWARLU: కౌన్సిలు ఫలాని టైములో జరపాలని పంపించడానికి ఏమన్నా అవకాశం ఉన్నదా? వాండ్లకు ఇష్టం వచ్చినపుడు ఎప్పుడైనా పూనుకో వచ్చునా?

THE HON. SRI A. B. NAGESWARA RAO: టైముకూడ fix చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. తరువాత, రామకృష్ణ రాజుగారు మాట్లాడుతూ ఒక wardకు ఇంతమంది ఓటర్లు ఉండాలి. ఇంతమంది ఉండ నక్కరలేదు, అని minimum, maximum limit prescribe చేయలేదా అని అడిగినారు. వారు అనుభవం లేకపోవడం మూలాన అలా చెప్పారను కొంటూను. ఈ limits అన్నీ wards equal గా ఉండాలని double seats ఇచ్చేచోట జనాభా ఎక్కువ ఉండాలని ఇటువంటివి ఇదివరకే చట్టంలో prescribe కాబడి ఉన్నాయి. వాటి నన్నిటిని ప్రజా ప్రాతినిధ్యం కోసం వ్యతిరేకంగా చేయమని ఇపుడు సుందరయ్యగారు చెప్పారో, ఆ ప్రజా ప్రాతినిధ్య మయమైనట్టి కౌన్సిలుయొక్క కోరిక ప్రకారమే ఇది జనవరి నుంచి జూలైకి మార్చబడింది అని మనవి చేస్తున్నాను. తరువాత నా సోదరులు, గౌరవ సభ్యులు పద్మనాభ రాజుగారు కూడ ఒక విషయం నన్ను అడిగారు. ఇది మీ ఇష్టం వచ్చినట్లు మళ్ళీ extend చేస్తారేమో? ఈ సభకు హామీ ఏమిటి అని అడిగినారు. ఏదైనా మళ్ళీ దీనిని extend చేయవలసిన అవసరం వస్తే మళ్ళీ సభవారి ముందుకు మాత్రం

రావలసి ఉంటుందనికూడా మనవి చేస్తున్నాను. అందుకని ఇది ఏమీ దురభిప్రాయంతో చేస్తున్న పని కాదని ప్రతిపక్ష సభ్యులకు మనవి చేస్తున్నాను. తప్పకుండా దీనిని అంగీకరించ వలసిందని కోరుతున్నాను. దీంట్లో basic principle ఒకటే ఉన్నది. అది November 1 వ తారీఖున రావలసిన కొత్త కౌన్సిల్సు July 1 వ తేదీకి existence లోనికి రావాలని. దానిని బట్టి consequential గా వచ్చిన alterations తప్ప, ఏదో 5, 6 చదివారు. ఇన్ని amendments ఏమిటి అని సభ్యులు అనుకోనరాదు. ఒక నెల మార్పును బట్టి తక్కిన నెలలు మార్చినిదే సావకాశం లేదు. అంతకంటే ఏమీకాదు. కాబట్టి ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన సవరణలను రెండింటిని నేను వ్యతిరేకిస్తున్నాను.

SRI K. V. S. PADMANABHA RAJU : Six months కు extension తీసుకొన్న తరువాత మళ్ళీ 6 months అయిన తర్వాత permimission కు ఈ House లోకి రావాలి. ఇది House లోకి రానక్కరలేదంటే extend చేయడానికి వీరికు అధికారం ఉందా లేదా అని అడుగుతున్నాను.

MR. SPEAKER : That is a hypothetical question.

SRI P. SUNDARAYYA : నా point of order ఇది. మంత్రిగారు ఈ బిల్లు ఇక్కడికి తీసుకొచ్చారు; జూలై ఒకటవ తారీఖున ఎన్నికలు ఖచ్చితంగా జరుపుతామని అన్నారు. కాని ఆఖరున, చర్చ అంతా జరిగిన తర్వాత సమాధానం ఏమి చెప్పుతున్నారంటే, చేయలేకపోతే, దీనినిమారుస్తూ ఇంకొక వాయిదా వేస్తూ బిల్లు తీసుకువస్తామంటున్నారు.

THE HON. SRI A. B. NAGESWARA RAO : నేను చెప్పలేదు అది.

THE HON SRI K. VENKATA RAO : ఏ బిల్లు అయినా pass చేసి Local Boards Act ను amend చేసేటటువంటి సంపూర్ణమైన అధికారము శాసనసభకు ఉన్నది. శాసనసభముందు పెట్టే అధికారము గవర్నమెంటుకు ఉన్నదని చెప్పారేగాని, ఈ 6 నెలలైన తరువాత, మళ్ళీ ఇంకొక ఆరునెలలకు ఇంకొక బిల్లు తీసుకువస్తారని చెప్పలేదు.

MR. SPEAKER : I shall now put the Government amendment to the vote of the House. The question is :

In clause 2—

(a) For the word 'January' wherever it occurs, substitute the word 'July' :

(b) For the words, 'October, November and December, substitute the words, 'April, May and June'.

(c) For the words, 'February and March' substitute the words 'August and September';

(d) For the words, 'October and November' substitute the words 'April and May'

(e) For the word 'November' substitute the word 'May'.

The motion was carried.

SRI Pillalamarri Venkateswarlu demanded a poll and the House divided thus:

(During the poll SRI K. Brahmananda Reddi was not in his seat. He was asked to take his proper seat. Thereby he lost his vote, as before that, the voting in his block was over.)

AYES

1 HON. SRI B. Gopala Reddi
2 HON. SRI N. Sanjeeva Reddi
3 HON. SRI K. Chandramouli
4 HON. SRI Kala Venkata Rao
5 Srimathi N. Venkataratnam
6 Srimathi B. Rukmini Devi
7 SRI M. R. Appa Rao
8 SRI Kalluri Subba Rao
9 SRI Y. Audinarayana Reddi
10 SRI E. Ayyapu Reddi
11 SRI G. Bapaiah
12 SRI P. Bapaiah
13 SRI Alluri Bapineedu
14 SRI Basi Reddi
15 HON. SRI D. Sanjivayya
16 HON. SRI A. B. Nageswara Rao
17 SRI S. Brahmayya
18 ,, J, Chandramouli
19 ,, Y. Channaiah
20 ,, N. Chenchurama Naidu
21 ,, N. P. Chengalraya Naidu

22 SRI Chitambara Reddi
23 „ Marupilla Chitti alias Appalaswami
24 „ V. Gopalakrishna
25 „ T. Gopalakrishnayya
26 „ P. Thimma Reddi
27 „ P. Gunnayya
28 „ Gadiraju Jagannadharaju
29 „ A. Kaleswara Rao
30 „ P. Kodandaramayya
31 „ Divi Kondiah Chowdary
32 „ K. V. Krishnavatharam
33 „ Raja V. V. Krishnam Raja Bahadur
34 „ L. Lakshmana Dass
35 „ J. Laxmayya
36 „ Mahaboob Ali Khan
37 „ E. Nagayya
38 „ Sanda Narayanappa
39 „ P. Pamideswara Rao
40 „ P. Parthasarathi
41 „ M. Potha Raju
42 „ N. Ramabhadra Raju
43 „ H. Rajaram
44 „ T. Ramachandra Reddi
45 „ P. Ramacharlu
46 „ Kunda Ramaiah
47 „ H. Ramalinga Reddi
48 „ M. Ramayya
49 „ N. Ramulu
50 „ P. Ranga Reddi
51 „ M. Rangayya
52 „ K. Appa Rao
53 „ Raja Sagi Suryanarayana Raju
54 „ Seshadri
55 „ B. Subba Rao
56 „ A. C. Subba Reddi
57 „ Shaik Moula Saheb
58 „ Challa Subbarayudu

27th November 1955[

59 SRI T. Veerarrghavulu
60 „ A. Venkatramaiah
61 „ M. Venkataraju
62 „ B. V. Subba Reddi
63 „ G. Rami Reddi
64 „ G. Venkata Reddi
65 „ P. Venkata Subbaiah
66 „ P. Venkataswami Reddi
67 „ M. Matcharaju
68 „ Nachu Venkatramayya
69 „ R. B. Ramakrishna Raju
70 „ C. V. Suryanarayana Raju
71 „ S. Ranganatha Mudaliar
72 „ P. Narasimhappa Rao

NOES

1 SRI Vavilala Gopalakrishnayya
2 „ K. V. S. Padhmanabha Raju
3 „ Gottumukkala Jagannadha Raju
4 „ M. SatyanarayanaRaju
5 „ P. Sundarayya
6 „ Pillalamarri Venkateswarlu
7 „ B. Ratnasabhapathy
8 „ S. Vemayya
9 „ A. Venkatarama Raju
10 „ B. Sankarayya
11 „ V. Visweswara Rao
12 „ G. Bussanna
13 „ S. Seetharamayya
14 „ Mahammad Tahseel
15 „ M. Nagi Reddi
16 „ G. Ramunaidu

Ayes 72, Noes 16

The motion was carried.

[27th September 1955

MR. SPEAKER: The other two amendments, one moved by Sri Venkateswarlu and the other by Sri Vemayya do not arise as a result of the voting. There is one amendment of Sri Vavilala Gopalakrishnayya. It runs thus:

"Add the following to new sub-section (1-B) (a) after third line and before the fourth line:

"thorugh the method of one ballot box to one candidate whose symbol will be pasted on the box as being done in the elections of the State Legislative Assembly, Lok Sabha and to the District Muncipalities last time."

I do not think this amendment is in order as there is a provision already for the conduct of the election of the Chairman, ViceChairman and Councillors. So the amendment is inconsistent with that provision. I therefore rule out the amendment as out of order.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: అధ్యక్షా, దీనిలో మీరు ఒక directive యివ్వవచ్చు. కారణమేమిటంటే యిదివరకు యాక్టులోవున్న దానికన్న యిప్పుడు కొత్తగా ఎన్నికలు వస్తున్నవి కాబట్టి దానిలో మార్పులు చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందువల్ల రంగుపెట్టె పద్ధతిలో, ballot paper మీద గుర్తుపెట్టే పద్ధతి కాకుండా, గీటువేసే పద్ధతి పెట్టడానికి అవకాశము వున్నది. గనుక......

MR. SPEAKER: You please come in with an amending Bill and agitate for it.

As regards the amendment of Sri Venkateswarlu I feel there is no need for it, as the purpose of his amendment is already provided in the clause. His amendment says: in clauses 2, sub-clause (ii) (1-A) delete the following:

"........ the State Government may, from time to time, by notification, alter such date and fix another date instead."

SRI PILLALAMARRI VENKATESWARLU: అధ్యక్షా ఈ amendment చాలా simple గా వున్నది. దీనియొక్క spirit మంత్రిగారు కూడా అంగీకరించారు. కాని బిల్లులో మాత్రము provision అట్టేపెట్టారు. ఎందుకంటే, దీనిలో ప్రభుత్వానికి వారి యిష్టప్రకారము, యిష్టము వచ్చినపుడు, from time to time పొడిగించడానికి వీలుగా అవకాశము పెట్టుకున్నారు. I am not pressing my amendment.

27th September 1955]

MR. SPEAKER: The question is :—

Clause 2 as amended do stand part of the Bill.

The motion was carried.

Clause 3.

THE HON. SRI A. B. NAGESWARA RAO: SIR, I beg to move that for the word 'January' substitute the word 'July' This is a consequential amendment.

The amendment was put to vote and carried.

MR. SPEAKER: The question is :

Clause 3 as amended do stand part of the Bill.

The motion was carried.

Clause 4.

THE HON. SRI A. B. NAGESWARARAO: Sir, I beg to move:

For the word 'January', in lines 8 and 11 substitute word 'July' This is also a consequential amendment.

SRI. P. SUNDARAYYA: ఎన్నికలు ఎప్పుడు జరగాలి అనేది యింతకుముందు వున్న clauses యొక్క ఉద్దేశము. ఇప్పుడు చర్చిస్తున్న క్లాజులుయొక్క వుద్దేశ్యము ఎట్లావున్నదంటే ఎన్నికలు అయ్యేదాకా యీ Councils తిష్టవేసుకొని, "జూలై" నెల దాకా కూర్చోవచ్చు నన్నట్లుగా వున్నది.

THE HON. SRI K. VENKATA RAO: ఏమి చేయమంటారు?

SRI P. SUNDARAYYA: అది చెప్పేదానికే లేచాను. అది వేరు, ఇది వేరు. మొన్న ఒక తీర్మానము ప్యాసుచేశాము. మునిసిపల్ కమీషనర్లనందరినీ provincial ఉద్యోగస్థుల క్రిందకు వచ్చేటట్లు చేసి, సర్వాధికారాలు దాదాపు వారికి అప్పజెప్పేటట్లుగా చేశాము. ఇప్పుడు వున్న కౌన్సిలర్సుకు టరము మూడుసంవత్సరాలు అయిపోయింది. ఆ councillors కు యింకొక రెండు సంవత్సరాలు వున్నప్పటికినీ ఫరవాలేదు అన్నట్లుగా చేస్తున్నారు. బెజవాడ మునిసిపాలిటీవారు ఒకప్పుడు రద్దు చేయాలని తీర్మానం చేశారు. మరొకప్పుడు, వారికి అనుకూలమైన అధ్యక్షుడు వస్తే, వద్దు, వద్దు, రద్దుచేయవద్దు, పొడిగించమని అంటారు. ఈగొడవకన్నా మొన్ననే శాసన సభకు ఎన్నికలు జరిగినవి. కాబట్టి, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు యీ శాసన సభకు సర్వాధికారాలు కలిగినవి గనుక మూడేళ్ళనాడు ఎన్నికలు జరిగిన యీ

మునిసిపాలిటీలు యీ రాద్ధాంత, సిద్ధాంతాలకు బదులు ఇది అంతా లేకుండా వాటి నంద రిని వూడబెరికి special officers ను వేస్తే, అప్పుడు మనం నిష్పక్షపాతంగా వుంటాము. ఆవిధంగా జిల్లాబోర్డులకు చేసివేస్తాము, మునిసిపాలిటీలకి చేసి వేస్తాము అంటారు. పంచాయితీబోర్డులను దాదాపు రద్దుచేస్తున్నాము. దానుదాను అన్నిపోతాయి. స్థానిక స్వపరిపాలన అంటే పంచాయితీలు అవసరముండవు. మునిసిపాలిటీలు అవసరముండవు, District Boards అవసరముండవు. ఇక పోతే శాసన సభ ఒకటే మిగిలివుంటుంది. అది రద్దు చేయటానికి మన చేతులలో లేదు కాబట్టి, అదిమాత్రము వుంటుంది. అందుచేత జులైదాకా ఉండవలసిన అవసరము లేదు. అసలు యీ ఆగష్టు అనేమాటను తీసివేస్తే, నవంబరు ఒకటవ తేదీదాకా వారు వుండవలసిన అవసరము లేకుండా, యీ కౌన్సిల్సు అన్నీ రద్దు అయిపోతాయి.

MR. SPEAKER: Then a vaccume will be created.

SRI P. SUNDARAYYA: వ్యాక్యూము వుంటేవుంటుంది. మనము కనీసము వున్న సంగతినైనా ప్రజలకు చెప్పవచ్చు. ఏమని అంటే జిల్లాబోర్డులు లేవు, పంచాయతీ బోర్డులు కొద్ది కొద్దిగా రద్దు చేసి, ప్రెసిడెంట్లను తొలగించి supersede చేస్తున్నాము అని ఈ సంగతులన్నీ ప్రజలకు నిర్మొగమాటముగా చెప్పడానికి వీలుంటుంది. కాబట్టి యీ క్లాజును తీసివేస్తే నవంబరు ఒకటవ తారీఖుతో యీ మునిసిపాలిటీల నాటకము అంతా సమాప్తమయి పోతుంది. ఆ తరువాత కొత్తనాటకము మనము ఆరంభించుకోవచ్చు అన్న వుద్దేశ్యము కన్పిస్తున్నది. అందువల్ల నేను దీన్ని వ్యతిరేకిస్తున్నాను.

MR. SPEAKER: the queston is:

For the word 'January' in lines 8 and 11 substitute the word 'July'

The motion was carried.

MR. SPEAKER: The question is:

Clause 4 as amended do stand part of the Bill.

The motion was declared carried. Sri P. Sundarayya demanded a poll. A vote was taken by counting the heads both in favour and against the motion and the result was

Ayes 73, Noes 15.

The motion was carried.

7th September 1955]

CLAUSE 1

THE HON. SRI A. B. NAGESWARA RAO : Sir I beg to move--

For the brackets and words,

"(Andhra Amendment)" substitute the brackets and words

"(Andhra Second Amendment)".

The motion was put to vote and carried.

The preamble was put and carried.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, on a point of personal explanation నేను democracy ని వ్యతిరేకించేవాడను కాను, Special officers ను [illegible] పక్షంలో, [illegible] Local Boards కు elected bodies [illegible] కాని Special officers ను మాత్రము [illegible]. I am against it. That is why I vote in its favour.

THE HON. SRI A. B. NAGESWARA RAO : Sir, I beg to move

" That the Madras District Municipalities (Andhra Second Amendment) Bill, 1955, be passed into law."

Mr. Speaker:—Motion moved:

"That the Madras District Municipalities (Andhra Second Amendment) Bill 1955, be passed into law."

SRI P. SUNDARAYYA: అధ్యక్షా, ప్రజా తంత్రంగా ఈ మునిసిపల్ ఎన్నికలు అన్నింటిని వాయిదా వేస్తున్నారు. మన తెలుగులో సామెతలు వాడుకలు, [illegible] పద్ధతి ఒక [illegible] అని ఒక సామెత ఉన్నది. అదేవిధంగా [illegible] బోర్డులన్నింటిని ఒకదాని తరువాత ఒకదానిని రద్దుచేస్తున్నారు. జిల్లాబోర్డులో ప్రజాస్వామికము అవసరములేదు. స్పెషల్ ఆఫీసర్లు అక్కడ ఉన్నప్పుడు ప్రజాభిప్రాయం ఎందుకు? మునిసిపలు కౌన్సిలును రద్దుచేసి దానికి ప్రజాస్వామికము [illegible]. ఇక్కడ వావిలాల గోపాలకృష్ణయ్య గారికి ప్రత్యేకంగా ఈ special ఆఫీసరు ఎక్కడ నుండి వచ్చిందో అర్థము కావడము లేదు. వారు ఇష్టము వచ్చినట్లు ఓటు చేసుకోవచ్చును. మా [illegible] అభ్యంతరము లేదు. ఇతర పార్టీలు కూడా ప్రజాస్వామ్యమును వ్యతిరేకముగా special officer [illegible] కోరినట్లుగాని, దానిని వ్యతిరేకించడము న్యాయముగా [illegible] గాని ఎక్కడా అవసరము లేదు. అది చెప్పవలసి ఇక్కడ [illegible] చెప్పాల్సివచ్చింది. ఈ ప్రభుత్వమువారు [illegible] [illegible] [illegible] జిల్లాబోర్డుల [illegible], తరువాత మునిసిపాలిటీల ఎన్నికలు

వాళ్ళందరూ వేలాది [illegible] స్పష్టముగా [illegible] ప్రజాస్వామిక [illegible] అని [illegible] మార్చేస్తే [illegible] ఎన్ని కాలం [illegible] బిల్లు [illegible] అని ప్రజలను [illegible] కాలం ప్రజలకు [illegible] మార్చేస్తే వాళ్ళు [illegible] నిజమైన ప్రజాస్వామికం కాదు. [illegible] అస్పష్టను [illegible] మాత్రాన ప్రజాస్వామికాన్ని [illegible] special officers ను వేయడాని ఎక్కడ వున్నది? [illegible] ఏమైనా [illegible] మేము ముందుగానే బిల్లులో వేస్తామని మంత్రిగారు కూడా చెప్పారు. లేదా వచ్చే [illegible] లోపల మరొక బిల్లును తీసుక వస్తామన్నారు. అందుచేత నిజమైన ప్రజాస్వామికంగా ఉన్నటువంటి వాళ్ళు ఈ స్థానాలను తప్పకుండా ఓడించినట్లయితే నవంబరు ఒకటోతే తప్పకుండా ఎన్నికలు పెట్టాల్సివచ్చేది. లేకపోతే మరొక బిల్లులో ప్రభుత్వము మన దగ్గరకు రావలసిన పరిస్థితి ఏర్పడివుంటుంది. అందుచేత ప్రజాస్వామిక వాదులంతా ఈ బిల్లును ఇప్పటికి కూడా అంగీకరించడము సాధ్యము కాదు. అందుచేత ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: అధ్యక్షా, ఒక సమస్య వచ్చింది కనుక నేను మాట్లాడవలసిన అవసరము ఏర్పడింది. లేకపోతే మాట్లాడేవాడిని కాను. ఈ బిల్లును పూర్తిగా నేను వ్యతిరేకించడము లేదు. ఈ వేళ extend చేయడమువల్ల చాలా ప్రాథమిక సూత్రాలకు అన్యాయము చేస్తున్నారు అన్నమాట. ఎన్నిక పెట్టెల పద్ధతి కాకుండా గుర్తు పద్ధతి ప్రారంభించబోతున్నారు. ఆ రెండింటిని కూడా నేను వ్యతిరేకిస్తున్నాను. తరువాత క్రిందటి పర్యాయము శాసన సభలో వార్డులను విభజించే ఆలోచన ఏమీ లేదు, పాత వార్డుల ప్రకారమే మేము అమలు జరుప బోతున్నాముని స్థానిక స్వపరిపాలనా మంత్రిగారు వివరంగా చెప్పారు. కావలయునంటే పాత ప్రొసీడింగులో దీని కూడా చూపించగలను. దానిని గురించి నేను పత్రికల్లో వ్యాసముకూడా వ్రాసినాను. అయితే వెంటనే ఎన్నికలకు తయారుకావచ్చునా, అని ఒక ప్రశ్నకూడా వేశాను. డిశంబరులో ఎన్నికలు జరుప తీసుకొన్నాము, అనుమానము లేదు, తయారుకడంని జవాబుకూడా చెప్పారు. ఇప్పుడు పరిణామాలలో మార్పులేమి వచ్చాయో గాని మనకు తెలియదు. అమాంతంగా మార్చవలసిన పరిస్థితి ఎం[illegible] వచ్చిందో కాని, ఒకపర్యాయము 4 నెలలు అని మరొక పర్యాయము 6 నెల[illegible] పొడిగించడం పటుకాదు.

MR. SPEAKER: మీరు చెప్పినదానికే తిరిగి చెబుతున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: [illegible] reading లో ఉంచవచ్చును.

MR. SPEAKER: [illegible] అవసరము లేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: అధ్యక్షా, నేను యింతాక చెప్పినదానిని గురించి మరల తెలిపితే అది III reading లో repetition అవుతుంది గాని నేను ఇంతకుముందు బిల్లుమీద మాట్లాడకుండా III reading లో మాట్లాడినట్లయితే ఇది రిపిటీషను కాదని చెప్తున్నాను. ఒక వెళ్లి పాయింటు ఒక చోట రావచ్చును, అర్గ్యుమెంటు ఒక చోట రావచ్చును. అయినప్పటికి తేడా ఉంటుంది, అందువల్ల నేను మనవి చేస్తున్నాను. [illegible] ఉంటుంది, అందువల్ల [illegible] ఇంకొక పార్టీ [illegible] గతే పట్టుతుందని [illegible] అందువల్ల [illegible] అనేవారు లేకుండా [illegible] ఉంటుందని చెప్పుతున్నాను. దీనికి మాత్రమే నేను వ్యతిరేకిని. అందువల్ల బిల్లును సంపూర్ణముగా వ్యతిరేకిస్తున్నాను. అందులో ఏమీ అనుమానం లేదు.

The HON. SRI A. B. NAGESWARA RAO:— అధ్యక్షా, క్రిందటి సారి శాసనసభలో చెప్పినట్లు ఎన్నికలు జరుగుతాయని చెప్పిన మాట నిజమే. అప్పటికి redistribution of wards జరగలేదు. బిల్లు అమలు అయిన తరువాత ప్రజాప్రతినిధులు అయిన సభ్యులు దగ్గరనుంచి, ప్రజల దగ్గరనుంచి redistribution of wards కావాలని విజ్ఞాపనలు వచ్చిన మీదట ఈ amendment ను తీసుకువచ్చినామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రజాప్రతినిధులయొక్క కోరికలను మన్నించడం కోసమే దీనిని మార్పుచేశామని మనవిచేస్తున్నాను.

MR. SPEAKER:– The question is:

That the Madras District Municipalities (Andhra Second Amendment) Bill, 1955 be passed into law.

The motion was carried and the Bill was passed into law.

The House rose for lunch to meet again at 2-45 p. m.

After lunch (2-45 P. M.)

THE ANDHRA ABSORBED ENCLAVES (HYDERABAD JAGIRDARS COMMUTATION SUM AND ALLOWANCE) BILL, 1955.

THE HON. SRI K. CHANDRAMOULI:—Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Absorbed Enclaves (Hyderabad Jagirdars Commutation sum and Allowance) Bill, 1955 and move that the Bill be taken into consideration.

ఈ బిల్లులో ఉన్నటువంటి ప్రధానమైన విషయాలు రెండు మూడు గౌరవసభ్యులకు వివరంగా మనవి చేస్తాను. మనం ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో ఉండగా హైదరాబాదుకు మనకు కలిసి కొన్నిగ్రామాలు మద్రాసు రాష్ట్రంలో enclaves గా ఉండేవి. హైదరాబాదు రాష్ట్రంలో కూడా కొన్ని enclaves గా ఉన్నవి. Contiguity కోసం administrative convenience కోసము మార్పుచేసుకుందామనే అభిప్రాయంతో అప్పుడు ఇండియాగవర్నమెంటువారి అనుమతితో ఒక చట్టం 1950వ సంవత్సరంలో చేసి ఆవిధంగా మార్పుచేశారు. మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్రరాష్ట్రంగా విడిపోయాము. కాబట్టి మనకు సంబంధించినంతవరకు కృష్ణాజిల్లాలో కొన్నిగ్రామాలు ఇదివరకు హైదరాబాదుప్రభుత్వం క్రిందవున్నవి మనకువచ్చాయి. మనప్రభుత్వం క్రిందవున్న కొన్నిగ్రామాలు హైదరాబాదు ప్రభుత్వానికి పోయినాయి. వారికి Jagirs Abolition Act ఉన్నది. Estates Abolition Act మనకు వున్నది. కొన్నిగ్రామాలు Estates కు సంబంధించినవి మనవి వారికిపోయాయి, వారివి మనకు వచ్చాయి. మన గ్రామాలకు మన చట్టప్రకారం payment చేయవలసివస్తే, ఆ గ్రామాలకు పరిహారం వారు ఇస్తారు. వారి గ్రామాలు మనకు వచ్చినపుడు వారి రూల్సుప్రకారం వారు ఏ ఏ commitments చేశారో వాటిని గుర్తించడం మనబాధ్యత. దీనిలో ఉన్న ప్రధానసూత్రం ఇది. ఇప్పుడు మనకు ఉన్నట్టి గ్రామాలలో, 17 గ్రామాలలో 9 గ్రామాలు మాత్రము Jagirs Abolition క్రిందకు వచ్చాయి. బోరువంచ, పరిటాల, గనియాతుర గ్రామాలు ఉన్నాయి. వీనికిగాను Hyderabad Regulations ను అనుసరించి, ఇతర చట్టాలను అనుసరించి వారికి మనము pay చెయ్యవలసిన మొత్తము compensation అనండి, interim allowance అనండి, ఏ రూపములోఅయినాసరే సుమారు 3,62,225-15-3 అవుతుంది. ఈ డబ్బు ఇప్పుడు మనము వారికి ఇవ్వవలెను. ఇదివరకే కొంత ఆలస్యం జరిగింది. వారికి

ఇవ్వవలసినదాన్ని 3 లక్షల 62 వేలు [illegible]. Jagirs Abolition Act [illegible] Rules [illegible] Jagir administrator ఈ compensation pay [illegible] [illegible]. [illegible] Tribunals [illegible] [illegible] [illegible] [illegible] కాబట్టి మన Tribunals [illegible] [illegible]. Legal [illegible] [illegible] ఈ [illegible] States [illegible] [illegible] Hyderabad Jagirs Abolition Act 1—10—49 తేదీన అమలులోనికి వచ్చింది. కాని వారు ఈ గ్రామాలను మనకు Handover చేసినది 31—3—50 తేదీన 1—10—49 నుంచి 31—3—50 వరకు కాలమునకు ఇవ్వవలసిన మొత్తాలకు మనము బాధ్యులము కాము. Interim allowance వారు చెల్లించి [illegible]. తిరువాతి మాత్రం మనము pay చెయ్యవలెను. తరువాత pay చెయ్యవలసిన interim allowance మాత్రము వారు నిర్ణయించి ఇచ్చినది మనము ఇవ్వవలెను. తరువాత compensation కూడా rules ప్రకారం ఈ మొత్తములో నుంచి pay చేస్తాము. ఇది అంతా పరస్పర అమోదంతో జరిగినట్టిది. పరిపాలనా సౌకర్యముకోసము జరిగినట్టిది. రెండు రాష్ట్రాలమధ్య జరిగిన వ్యవహారము కాబట్టి దానిని గౌరవనీయులైన సభ్యులు అమోదించవలెనని కోరుచున్నాను.

MR. SPEAKER:—Motion moved:

'That the Andhra Absorbed Enclaves (Hyderabad Jagirdars Commutation Sum and Allowance) Bill, 1955 be taken into consideration.'

SRI P. SUNDARAYYA:-మంత్రిగారు చర్చకుముందు కొంత information ఇస్తే బాగుంటుంది. ఈ 12 హైదరాబాదు గ్రామాలకు Estate Abolition Act వర్తింపచేస్తే దానిక్రింద మనము ఇవ్వవలసిన మొత్తము ఎంత ఉంటుంది?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఆ విషయాని సంబంధించిన లెక్కలు నావద్ద లేవు. ఎక్కువ తేడా ఉండదని నా అభిప్రాయము. Details కావలె నంటే చూస్తాను. ఒక నిర్ణయాని ఎప్పుడైతే ఒప్పుకొన్నామో అప్పుడు ఆ షరతుల ప్రకారము ఇవ్వవలెను. అటువోయిన గ్రామాలకు వారు ఏషరతులమీద ఇస్తున్నారో మనము అదే షరతులమీద ఇవ్వాలి. కాని కేవలం డబ్బునుబట్టి మాత్రమే కాదు. గ్రామాల మార్పుజరిగినప్పుడు ఒక గ్రామం చిన్నది, ఒక గ్రామం పెద్దది కావచ్చు. Estates Land Act అన్వయించవచ్చును. కొన్ని గ్రామాలకు అన్వయించదు. ఆ గ్రామాలను వారు తీసుకున్నారు.

27th September 1955.]

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఈ చట్టము మనము enact చేస్తున్నాము. Hyderabad Regulations ఇందులో పెడుతున్నాము.

Mr. SPEAKER :— We are adopting.

Sri PILLALAMARRI VENKATESWARLU:—Hyderabad Regulations మన దగ్గర లేవు. లైబ్రరీలో గూడా లేవు. మేముమాత్రం చూడలేదు. అది ఏదో చూడకుండా, ఆ places ఏవో మనము enact చెయ్యడం సబబా? Can it be the basis of any legislation? దానికి ఏమైనా precedents ఉన్నవా? It is almost re-enacting what they have done. Point of order raise చెయ్యడానికి వీలుఉందో లేదోనని నేను మొదలకుండా కూర్చున్నాను. ఇంకా ఆక్ట్ లోనుంచి తీసికొని ఫలానా regulation దానికి వర్తిస్తుందా అంటే can it be the basis of anylegislation? మీరు అదే adopt చెయ్యదలచుకుంటే ఇక్కడ దానిని వ్రాసి adopt చేస్తున్నామని mention చేసి మనదిగా adopt చెయ్యవలెను. "As mentioned in regulation. so and so we are enacting," అని అన కూడదు.

Mr. SPEAKER :—There is the Hyderabad regulation by which certain compensation is fixed. Now we are providing the machinery for fixing that compensation through our Tribunals.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Machinery మాత్రమేకాదు. వాళ్ల rules ను అమలు పరచడానికి మన Tribunals కు అధికారం ఇవ్వవలెనని మన అభిప్రాయం. మన State లో అమలులోలేని చట్టం మనరాష్ట్రం లోని భాగాలకు ఎట్లా వర్తిస్తుందో తెలియడం లేదు. Law Department ఈ విష యాన్ని examine చేసి ఉండదు. అందువల్ల ఇది examine చెయ్యవలెను. మన State లో వారి regulations అమలులో ఉంటాయా?

The Hon. Sri K. CHANDRAMOULI :- వెంకటేశ్వర్లుగారు చాలా పొర పాటు పడుతున్నారు. అసలువిషయము అర్థంచేసుకోలేదు. చేసుకున్న సభ్యులను confuse చేస్తున్నారు. వారిచట్టములు వీరికి, వీరిచట్టములు వారికి అన్వయించడముకాదు. వారిచట్టముప్రకారం Jagirdars కు మనము పరిహారం చెల్లించవలెను. మనచట్టప్రకారం వారు జమీందార్లకు డబ్బు ఇవ్వవలెను. ఈ విషయమే ఇప్పుడు బిల్లులో ఉంది.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Under what regulations?

THE HON. SRI K. CHANDRAMOULI:—It is a mutual agreement, 1950 Act ఉంది. దాని ప్రకారం మనము ఇవ్వవలెను. ఇకముందు వాళ్ల regulations. మనకు, మన regulations వారికి వర్తించవు. ఒకసారి మన ఉభయ ప్రభుత్వాలు ఒక అంగీకారానికి వచ్చి ఆయా ప్రభుత్వాలు చేసిన చట్టాల ప్రకారం పరిహారం చెల్లించవలెనుకొన్నవి కనుక దానిని మనం మన్నించాలి.

SRI PILLALAMARRI VENKATESWARLU:—కొంచెం clarify చెయ్యవచ్చునేమో. Hyderabad Regulations ప్రకారం మనము ఇస్తున్నాము అన్నారు. కాని ఆ regulations మనవద్ద లేవు. వారి State Regulations ప్రకారము మనము legislate చేస్తున్నాము అన్నమాట. అది సరియైన పద్ధతి కాదు. It is not the proper form for any bill or legislation, Sir. దీన్ని మీరుకూడా examine చేయవలసి వుంటుంది. I think it is the first of its kind in the history of any State

MR. SPEAKER :—Ultra Vires అంటారా ?

SRI PILLALAMARRI VENKATESWARLU:— I am about to say that.

THE HON. SRI K. CHANDRAMOULI:— ఇటువంటిది యితర రాష్ట్రాలలోకూడా జరిగింది.

MR. SPEAKER:—Under the Act of the Government of India we have taken those villages with the regulations in force there. As per those regulations we have to pay. Now the Government is taking the authority from you to make those payments and further we are making a provision as to how that amount is to be paid.

SRI P. SUNDARAYYA:—On a point of order, Sir, ఆ regulations ఏవో శాసన సభలో తెలియచేయకుండా attached క్రిందగాని, ఒక schedule క్రింద గాని, లేక copy అయినా supply చేయకుండా ఈ బిల్లు చర్చకు తీసుకురావడం out of order అవుతుంది. అందుచేత అది supply చేసేదాకా ఈ బిల్లును postpone చేయవలసి యుంటుందని నేను point of order raise చేస్తున్నాను.

MR. SPEAKER:—If you had really felt the necessity you would have got a copy of it.

SRI P. SUNDARAYYA:-అధ్యక్షా, ఇక్కడవచ్చినసమస్య ఏమిటంటే, గవర్నరు గారు వారికితోచినప్పుడు Gazettee లో అది ఎక్కడో ప్రకటనచేస్తారు. అది ప్రకటించి ముందుగా సభ్యుల permission తీసుకున్నట్లయితే మీకు అప్పుడే చెప్పడానికి వీలుండేది. ఆ Gazettee లో ప్రకటించినది ఒక చాటభారతంక్రింద ఉంటుంది. దానికి index ఉండదు. దానిలో ప్రతికాగితం వెతికితేగాని ఏది ఎక్కడుందో తెలియదు.

అన్ని notifications క్రింద ఈ మూలనుంచి ఆమూలకు ఉంటుంది. ఆ Gazettee ను master చెయ్యాలంటే అది ప్రత్యేకంగా ఒక బ్రహ్మాండమైన పని. ఇక్కడకు వచ్చేటప్పటికి ఏ పదిహేను బిల్లులో వరసగా పెట్టేస్తారు. మామూలుగా గవర్నమెంటు చేయవలసిందేమిటంటే, ఈ బిల్లులకు సంబంధించిన యావత్తు సమాచారం regulations తో సహా పెట్టవలసి యుంటుంది. అదేమీ చెయ్యకుండా Hyderabad Regulations ప్రకారమే మేము డబ్బిస్తాం అంటే ఆ Hyderabad regulations ఏవో మాకు తెలియవు. దాని copy supply చేయవలసిన బాధ్యత వారిమీదవుంది. అడిగిన తరువాత కాదు, supply చేయడం. ఆ copy మనముందు పెట్టకుండా అనుమతి ఇవ్వడమనడం ఈ శాసనసభ తనయొక్క హక్కును సక్రమంగా వినియోగించడంలేదన్న మాట. మనం 5వ తేదీవరకూ కూర్చుంటాం కాబట్టి ఈ లోపల ఆ regulations supply చేసి తరువాత తీసుకుంటే బాగుంటుంది.

MR. SPEAKER;—How does it improve matters?

SRI P. SUNDARAYYA:—Improve చేయడం అనేది కాదండి. మేము పదేపదే ఇటువంటి point of order ఎందుకు తీసుకువస్తున్నామంటే ఈ ప్రభుత్వం ఈ శాసన సభయొక్క హక్కులను, గౌరవాన్ని గుర్తించడంలేదు. వాళ్ళు తెలియకుండా అనిష్టంగా చేసియుండవచ్చు. ఏమైనా కావచ్చు. ఈ శాసన సభయొక్క హక్కును నిలబెట్టుకొనే దానికోసం ప్రయత్నంచెయ్యాలి. ప్రభుత్వం పొరపాటుచేస్తే దిద్దుకోమనండి. నాలుగు రోజులున్న తరువాత ఈ బిల్లును తీసుకరమ్మనండి. అంతేకాని ప్రతిపర్యాయం మనం accommodate చేసినకొద్దీ, ప్రభుత్వం ఈ శాసన సభకు ఏరీతిగా గౌరవం, ప్రాముఖ్యం ఇవ్వవలెనో అది ఇవ్వకుండా ఇట్లాగే బిల్లులు gazette లో ప్రకటించెయ్యడం, మనకేమీ సంబంధం లేనట్లు ఇక్కడే ప్రవేశ పెట్టడం, pass చెయ్యడం జరుగుతోంది. మన Acts అయితే మనం చదువుకుందుము. We are expected to know our Acts and the Government of India Acts. అంతేకాని India లో ఉన్నటువంటి 27 రాష్ట్రాలయొక్క శాసనాలూ చదువుకొని ఉండాలని ఏమీ లేదు. అందుచేత ప్రభుత్వం ఈ శాసనసభను చులకనచేయకుండా, మరింత serious గా matters పరిగణించేందుకు ఈ point of order raise చేస్తున్నాను. ఆ regulations supply చేయాలని, ruling ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER:—I will request the Government to take it for future guidance.

SRI PILLALAMARRI VENKATESWARLU:— There is another point for your consideration. Rule 2 లో (2) చూడండి. రెండవ పేజీలో all the terms and expressions in the regulations and rules aforesaid shall have the same meaning that they have in the state of Hyderabad unless otherwise stated in this Act.

MR. SPEAKER:— Hyderabad regulation is an accessible document.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Hyderabad State లో వాటికి ఏమి అర్థం ఉన్నదో ఇక్కడ కూడా అదే అర్థం. How are we going to note and how are you going to allow this ?

MR. SPEAKER:—There is not much difficulty in my allowing this.

SRI PILLALAMARRI VENKATESWARLU:- హైదరాబాదు ఎసెంబ్లీ లో చాలామంది ప్లీడర్లు కూడా ఉన్నారండి. ఈ Law ఏవిధంగా interpest చేయబోతు న్నారో తెలుసుకవస్తారా? ఈ Legislation అంతా court కు పోయినప్పుడు అక్కడ ఏమి meaning తెస్తారో దేనిమీద ఆధారపడి చెయ్యబోతున్నారు, అని నా ప్రశ్న.

MR. SPEAKER:—The point is, if it is a document which is exclusively in the possession of the Government, not accessible to the public, (which public includes M. L. As, also), in such cases I should insist upon the Government to place this paper before this House. But this document is accessible to one and all. You could have asked for a copy of it before. You had plenty of time all these days. So I would request you not to raise this question at this hour.

SRI P. SUNDARAYYA:— అధ్యక్షా! ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఈ శాసనసభను చూస్తున్నదో మీ దృష్టికి తీసుకురావడమే మా point.

THE HON. SRI K. CHANDRAMOULI:— ఆ మాట నేను ఒప్పుకోనండి. ఏమీ నిర్లక్ష్యంగా చూడటంలేదు.

SRI P. SUNDARAYYA:— ఈ శాసన సభలో చాలా బిల్లులు pass చేశాం. వాటికి కావలసిన relevent papers అన్నిటినీ కూడా తెల్లకాగితంమీద print చేసి attach చేశారు. బిల్లులు మాత్రం brown కాగితంమీద అచ్చువేసినా attached papers మాత్రం తెల్లకాగితంమీద అచ్చువేసి ఇచ్చారు. అలా చేసినప్పుడు ఈ బిల్లుకు

సంబంధించిన papers మాత్రం ఎందుకు యివ్వలేదు. ఆ practice లేదు. request చేసినప్పుడే సప్లయి చేస్తాం లేదా లైబ్రరీకి వెళ్ళి చదువుకోవాలి అని చెప్పారా అంటే అదీ లేదు. మన Andhra Act కు సంబంధించినవన్నీ అచ్చువేసి supply చేశారు. అది సరియైన సాంప్రదాయం. ఆ విధంగానే Hyderabad regulations విషయమై ఎందుకు చెయ్యలేదో తెలియకుండా వుంది. Library లో ఉందో, Secretariat లో వుందో లేకపోతే Hyderabad వెళ్ళితే వాళ్ళు యిస్తారనుకోండి. ఒక principle ఉండాలి. ఏదో ఊరకే future guidance కోసం చెబుతున్నాం అంటే వాళ్ళు వినరండి. Technical గా record అయ్యేదానికోసం ఇది supply చెయ్యలేదు. కాబట్టి బిల్లుతీసుకోడానికి వీలులేదు. అవి supply చేసిన మరుసటిరోజున తీసుకుంటామని మీరు ruling యిచ్చినట్లయితే ప్రభుత్వం ఇకముందు ఎటువంటి అజాగ్రత లేకుండా తన ధర్మాన్ని తాను సక్రమంగా నిర్వర్తిస్తుంది. శాసన సభ్యులు కూడా తమ ధర్మాన్ని నిర్వర్తించడానికి వీలుంటుంది. మీరావిధంగా ruling యిచ్చినపుడే వాళ్ళమీద binding గా ఉంటుంది. సలహా క్రింద త్రోసిపుచ్చటానికి వీలులేకుండా వుంటుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— వారుకూడా ఈ వేళ తొందర పడటం లేదండి.

MR. SPEAKER:— In future we shall make such arrangements.

SRI P. SUNDARAYYA:— మీరు ఆ ప్రకారంచేస్తేగాని వారు వినరు.

MR. SPEAKER:— Payment of compensation is already due to them under a law of the Hyderabad State and the Minister has supplied us the necessary information.

THE HON. SRI B. GOPALA REDDI:— Library లో ఈ regulations యొక్క కాపీలు ఉన్నాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU:— వాటినే అచ్చువేసి ఈయమనండి (Interruption— అది పెద్దపుస్తకం)

SRI P. SUNDARAYYA:— ఇంత పెద్దపుస్తకం అని మంత్రిగారు చెబుతున్నారు. నిజమే. ఇక్కడ 196 మంది శాసన సభ్యులు ఉన్నారు. 196 మందికి కాపీలు సప్లయి చేసినారా ?

MR. SPEAKER:— ఇక ముందు supply చేస్తారు.

SRI S. VEMAYYA.— అధ్యక్షా, నేను [illegible] ముఖ్యంగా [illegible] [illegible] భావనంలో దీనిని ప్రజాభిప్రాయానికి పంపించాలని కోరడంలో నాకు కొన్ని సందేహాలు వచ్చాయి. ఇక్కడ ఉన్న ప్రజలకు [illegible] ఎక్కువగా ప్రజాభిప్రాయానికి పోతే ఈ విషయాన్ని తెలుసుకొని, ఇంత వరకు ఈ గ్రామములు ఆంధ్ర రాష్ట్రములోకి రావడం గాని, ఇంతకు ముందు కష్టపడినటువంటి వాండ్లకు నష్టపరిహారం గాని [illegible] [illegible] [illegible] [illegible] అని నేను అభిప్రాయ పడుతూ ఉన్నాను. [illegible] [illegible] [illegible] [illegible] వలసి వుంటుంది అని మంత్రిగారు చెప్పారు. ఇక్కడ [illegible] 'transferred to composite State on the 25th January, 1950' [illegible] 25 జనవరి లో transfer అయినప్పుడు, [illegible] [illegible] స్టేటులో ఉన్నప్పుడు, అప్పటికైనా నష్టపరిహారం ఇవ్వడానికి గాని, ఇక్కడ [illegible] [illegible] ఇంతదీర్ఘకాలం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాలం [illegible] మీ [illegible] [illegible] [illegible] [illegible] విపులంగా చెప్పాలని నేను కోరుతలసి [illegible] [illegible] [illegible] నష్టపరిహారం [illegible] ఈ enclaves, Hyderabad కు సంబంధించిన గ్రామాలు Hyderabad కు పోవడం, [illegible] [illegible] [illegible] గ్రామాలన్ని ఆంధ్ర రాష్ట్రంలోకి రావడమని [illegible] [illegible] [illegible] [illegible] నేను అభిప్రాయపడుతున్నాను. [illegible] [illegible] కావాలని అందరికి [illegible] [illegible] త్వరలోనే విశాలాంధ్ర రావాలని ప్రయత్నపడుతూ ఉన్నప్పుడు [illegible] [illegible] కొన్ని కొన్ని Hyderabad కు అప్పచెప్పడం, కొన్ని తీసుకోవడం విభజన చేసుకొని మనం గ్రామాలను పంచుకోవడం ఇది విశాలాంధ్రకు వ్యతిరేకముగ ఉన్నట్లు ఉంటుంది. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] ప్రాతిపదికకు ఆటంకంగా ప్రజాభిప్రాయానికి [illegible]. అందువల్ల ప్రజాభిప్రాయానికి తప్పక పంపించవలెనని [illegible] [illegible] పెట్టుతున్నాను. ఇక్కడ మనము తీసుకొని [illegible] [illegible] Estate Land Act కు [illegible] 8 (2) d section కు సంబంధించిన ఒక [illegible] [illegible]. దీనిలో not inconsistent with the provisions of this Act అంటే [illegible] [illegible] మంత్రిగారు [illegible] మనకు ఈ Act గ్రామాలకు సంబంధించకుండా Tribunals ద్వారా మాత్రం వాండ్లు చేసుకోవాలని ఒక విషయం చెప్పారు. Hyderabad తీసుకొన్నప్పుడు అది మొత్తం Hyderabad state అంతా కూడా estate గ్రామాలు క్రింద ఉన్నప్పుడు, మరల మనం తీసుకొన్నప్పుడు estate గ్రామాల క్రింద ఉండకుండా ఎందుకు పోయినాయి మన

Estate Land Abolition Act ఎందుకు apply చేయకుండా పోవాలి, అనేది కూడ మంత్రిగారు వివరించాలి. అవి estate గ్రామాలక్రింద మనం తీసుకున్నాం. మేము 9 గ్రామాలు తీసుకొంటున్నాము, మీరంతా దానిని కోర్టులద్వారా పరిష్కారం చేసుకోవాలి అని తగాదా పెట్టడం మంచిదికాదు. ఈ రైతులకు, జాగీరుదార్లకు, ఇనాందార్లకు, తగాదా లకు ఇది దారితీస్తుంది కాబట్టి తప్పకుండా అవి అన్నీ కూడ estate గ్రామాలక్రిందనే పరిగణించేటట్లు చూడవలెనని నేను మనవి చేస్తున్నాను. ఈ Tribunals ఇచ్చేటువంటి ఈ జడ్జిమెంటులు, ఈతగాదాలన్ని, ప్రభుత్వంగాని, ప్రజలుగాని అందరు కూడ చూస్తు న్నాము. అందువల్ల వచ్చేతగాదాలను పరిష్కారం చేయాలంటే, మనకు ఈ section 3 (2) d సవరించితేతప్ప ఈ తగాదాలు సరిగా పోవని మంత్రిగారు పదే పదే చెప్తు తున్నారు. దానికోసం ముఖ్యంగా దీనిని మళ్ళీ కొత్తతగాదాలు తీసుకొని తెచ్చిపెట్టి నట్లు కనబడుతుంది గాని, దీనిని పరిష్కరించుకొనే దానికి ఇప్పుడు ముందుకు పోవడం లేదు. అందుచేత నేను తప్పకుండా పూర్తిగా ప్రతిరేకిస్తున్నాను. దీనిని పూర్తిగ సవరించి మళ్ళీ కొత్తబిల్లు తీసుకొని వచ్చేదాకా, ఇప్పుడు మాట్లాడిన సభ్యుడు తీసు కొని వచ్చిన point of order మీద ఇవి అన్నికూడా మనం వేసే రాష్ట్రము యొక్క శాసనాన్ని ఏమి తెలియకుండా pass చేయడం అనేది ఇందులో glaring గా కనబడుతుంది. అందుచేత దీనిని ప్రభుత్వము ఉపసంహరించుకొని మళ్ళీ కొత్తబిల్లు సరిగా తయారు చేసుకొని ముందుకు వస్తుందని అంటూ "That the Bill be circulated for eliciting public opinion thereon" అనే నా సవరణను ప్రతిపాదిస్తున్నాను.

The amendment was duly seconded.

MR. SPEAKER:- What about the other amendment ? We shall come to it lateron.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఇతర రాష్ట్రంలో చేసి నటువంటి శాసనాన్ని ఇండియా గవర్నమెంటు ఆర్డరు ప్రకారంగా మనకు transfer చేశారు. India Government orders లో ఆ రాష్ట్రములో ఏ విధమైన శాసనాలు ఉన్నా, మేము చేస్తున్న ఈ పాతశాసనాలు ఇందుకు సంబంధించినంతవరకు అమలు జరుగ వలసినట్లు ఉంటేటట్లయితే మనము కొంత ఆలోచించవలసిన అవసరం ఉంది. కాని ఇప్పు డున్న పరిస్థితులలో చూస్తే ఎప్పుడైతే వాండ్లను ఇక్కడ transfer చేశారో వాండ్లకు అంతటితోటి అప్పుడున్నటువంటి Act కు సంబంధించిన అన్యాయం అంతా కాళీఅయినట్లు

తోస్తుంది. బొంబాయిలో చేరనీయండి. లేకపోతే మధ్యప్రదేశములో, లేకపోతే అప్పుడున్న మద్రాసు రాష్ట్రంలో చేరనీయండి. ఏ రాష్ట్రములో చేరినప్పటికిన్ని, ఈ జాగీరుదారునకు సంబంధించినటువంటి Act ఏది చేసి ఉన్నారో అదే శాశ్వతంగా వాండ్లకు అమలు జరుగు తుందనే point ఉండేటట్లయితే, దానిని ఒకసారి చూపించ మని మంత్రిగారిని అడుగుతున్నాను. అది లేదంటున్నారు. లేకపోయినప్పుడు ఏమి అవు తుంది అంటే అసలు Act ను cognizance తీసుకోవలసిన అవసరం లేదు.

THE HON. SRI K. CHANDRAMOULI :— దానికి, ఈ payment కు అసలు ఏమీ సంబంధం లేదు.

MR. SPEAKER :— Are you afraid that the Jagirs would be maintained by the State? They are abolished.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— [illegible] వాండ్లు [illegible] compensation [illegible] ఇచ్చి [illegible] వాండ్లు ఇక్కడకు [illegible] they are covered by the Madras State Act, not by the Hyderadad State Act, [illegible] నేను [illegible]. Hyderabad State Act తోటే వాండ్లను protect చేస్తాం [illegible]. "whatever the Act or Regulation in the province, where they are going to reside may be, but apart from it, the Central Govt. Act will cover and protect them," అని ఉండే టట్లయితే మనం ముట్టుకో డానికి అవకాశం లేదు. అది ఏమి లేకుండా, వాండ్లను మన రాష్ట్రంలోనికి పంపిన తరువాత, తీసివేసిన దేశముఖులు, జాగీరుదార్లు, వాండ్లందరికీ ఏ Abolition Act అన్వయిస్తుందో ఆ జాగీరుదార్ల క్రింది కే వస్తారుగాని వాండ్లు అక్కడ ఉన్నటువంటి Act నాకు ఉన్నది దాని క్రింద నేను protection పొందుతాను అని అన డానికి వీలులేదు. అందువల్ల వాండ్లకు డబ్బు అక్కడ యిచ్చినట్లయితే మనం మాట్లాడేది లేదు. ఆ రోజువరకు వాండ్లకు ఉన్నటువంటిది ఇచ్చారు. ఇచ్చిన తరువాత ఈ డబ్బు ఆ Act ప్రకారంగా చెల్లించవలసిందనే ఒక point నేను clear గా చెప్తూన్నాను. ఎందుకంటే ఈ స్టేటుకు ఏమి అధికారం లేదు. అతనియొక్క interest ను ఆ స్టేటు Act ప్రకారం protect చేస్తామనేటటువంటి immunity of legislation ఇచ్చిఉంటే మనం ముట్టుకొనుటకు వీలు లేదని నేను ఒప్పుకుంటాను. ఎందువల్ల నేను ఖచ్చితంగా చెప్పలేకుండా ఉన్నానంటే కారణం ఆ Act మనదగ్గర లేదు గనుక. ఆఆర్డరు మళ్ళీచూ పించేంతవరకుకూడా దానిని దక్షింపాలనే పద్ధతి వాండ్లు చూపించలేనంతవరకు. వాండ్లు

మద్రాసు రాష్ట్రి పౌరుల క్రిందనే లెక్క. అంటే ఆంధ్రరాష్ట్రి పౌరుల క్రిందనే లెక్క. ఆంధ్రరాష్ట్రి అగ్రహారీకుల క్రిందనే లెక్క. Abolition Act క్రింద నేవస్తారు గనుక Abolition Act apply అవుతుందా కాదా అంటే దాంట్లో section లేదు కనుక కాలేదనవచ్చును. ఇక్కడ ఉన్నపుడు Jagirdar Act ఇక్కడ ఇప్పుడు అమలు జరుగుతూ ఉంటే మాత్రం మనం ఒప్పుకోడానికి వీలులేదు. కాబట్టి ఈ బిల్లును మనం అంగీకరించడానికి వీలులేదని నా అభిప్రాయం.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా ఈ బిల్లుగురించి ఇంతవరకు హైదరాబాదులో ఉన్నటువంటి గ్రామాలకు, మనకు ఇచ్చినటువంటి గ్రామాలకు మాత్రము అక్కడ ఉన్నటువంటి చట్టము ప్రకారము మేము వాటికి నష్టపరిహారము ఇస్తాము అని చెప్పడం జరుగుతున్నది. ఈ నష్టపరిహార చట్టము ఆ గ్రామాలు మన రాష్ట్రింలో వచ్చినప్పుడు చేసినటువంటిది కాదు; అక్కడ ఉన్నటువంటి జాగీర్దార్లకోసం ఈ రద్దు చట్టమనేది చేయడం జరిగింది. ఆ చట్టము వాళ్ళకు వర్తించవచ్చు. దాని ప్రకారము వాళ్ళకు నష్టపరిహారము ఇవ్వటానికి అవకాశముంటుంది. కాని మనం ఇప్పుడు మన రాష్ట్రానికి సంబంధించిన చట్టము చేస్తున్నామంటే ఆ గ్రామాలను మనం కూర్చుకొనేటప్పుడు వాటిని గురించి, ఆ ప్రభుత్వానికి మనకు ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడిక ప్రకారం, మనకు అక్కడనుంచి వచ్చినటువంటి గ్రామాలన్నిటికి హైదరాబాదు చట్టాలు వర్తిస్తాయి అని ఏమైన ఇచ్చినారా ? అట్లు హామీ ఇచ్చిఉంటె ఈచట్టము ఇక్కడకు రావలసినటువంటి అవసరం లేదు. అక్కడ ఉన్నటువంటి చట్టం ప్రకారమే వాటికి నష్ట పరిహారాన్ని ఇవ్వవలసి యుంటుంది. కాని అటువంటిది ఇచ్చినట్లు దీనివల్ల బోధపడటం లేదు. ఈ నాడు మనం ఈ చట్టాన్ని చేస్తున్నామంటే మన క్రిందకు వచ్చినటువంటి గ్రామాలకు, మన రాష్ట్రి పరిపాలనలో ఉన్నటువంటి గ్రామాలకు నైజాను చట్టముల ప్రకారం ఈ నాడు నష్టపరిహారం ఇస్తామనేది సరికాదు అనేది స్పష్టంగా బోధపడుతూంది. దీనికి కారణంగా, ఆ గ్రామాలు మన క్రిందకు రాకపూర్వము ఎప్పుడో చేసినటువంటి ఆ చట్టాలను ఈ నాడు ఎందుకు అమలు పరచాలని చెప్పుతున్నట్లు స్పష్టంగా బోధపడుతున్నది. కాని ఇది సరియైన విధానం కాదు. ఒక వేళ ఆ గ్రామాలు మనకు వచ్చినప్పుడు మన గ్రామాలు వాళ్ళకు ఇచ్చేటప్పుడు ఒక ఒడంబడిక చేసుకోవుంటే, ఏ విధంగా అయితే మనం మద్రాసులోనుంచి విడిపోయేటప్పుడు, అంతకు పూర్వము ఉన్నటువంటి చట్టాలు మనకు వర్తిస్తాయని, వాటికి amendment చేసుకొంటూ ముందుకు పోతున్నామో అదే విధముగా నైజాములో కూడ ఒక చట్టము ఉండి ఉంటే మనం ఇక్కడ ఒక చట్టము చేయకుంటేనే, వాటి ప్రకారమే డబ్బు ఇవ్వడానికి అవకాశముంటుంది, గాని ఈనాడు ఇక్కడ కొత్త శాసనము చేస్తున్నామంటే ఇది సరి కాదని నేను స్పష్టంగా అభిప్రాయ పడుతున్నాను.

రెండవది, ఈ తొమ్మిది గ్రామాలకు 3 లక్షలు, 62 వేలకు పైగా నష్టపరిహారక ఇస్తామని మంత్రిగారు చెప్పుతున్నారు. ఈ మొత్తం చూసేదానికి చిన్న మొత్తంగా నం

పడుతున్నదని అనుకొంటున్నారేమో, కాని నా దృష్టికి అది చాలా పెద్ద మొత్తంగా కన్పిస్తున్నది. కారణమేమిటంటే, ఈ తొమ్మిది గ్రామాలలో ఉన్నటువంటి భూములన్ని వేలం పెట్టి అమ్మించినప్పటికి కూడ 3 లక్షలు, 62 వేలు రావని ఈ శాసనసభలో చెప్పగలను. ఆ గ్రామాలలో ఉన్నటువంటి భూములు గాని ఆస్తులు గాని అన్నీ లెక్క చేసినప్పటికినీ, చాలా తక్కువ మొత్తం మాత్రమే మనకు వస్తుంది. కాని అదికూడ తెలుసుకొని చెప్పు గూపను లేక చూసివద్దు అని మంత్రిగారు సెలవిచ్చారు. కాని అనేక వాటిల్లో మనకు వచ్చే ఆదాయము, అయ్యే ఖర్చు గమనించినట్లయితే, ఈ తొమ్మిది గ్రామాలనుంచి మనకు వచ్చే ఆదాయంకంటె, నష్టమే ఎక్కువ వస్తుందని చెప్పవలసి యుంటుంది. ఆ భూములయొక్క ధరనుబట్టి వాటిని లెక్క కట్టినట్లయితే, వాటినుంచి 3 లక్షలు, 62 వేలు రావని మరొకసారి చెప్పుచున్నాను. కాబట్టి ఇటువంటి గ్రామాలకు ఇంత పెద్ద నష్టపరిహారాన్ని ఇవ్వడమంటే మన డబ్బును తీసుకుపోయి కొద్దిమంది జాగీర్దార్లకు ఊరికే ఇవ్వడం జరుగుతుంది. వీళ్ళయొక్క regulations ఏమిటో తెలుసుకోకుండా మనము ఈ చట్టాన్ని ఆమోదించడం సరియైనది కాదు. కాబట్టి ప్రస్తుతానికి ఈ చట్టాన్ని వాయిదా వేయవలసిందని మీ ద్వారా కోరుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, ఈ పుస్తకము అంతా చూస్తే ఈ బిల్లు మంత్రిగారు అందులో వ్రాసినంత తేలికగా లేదని వారు కూడ అంగీకరిస్తారు. ఏ basis మీద compensation నిర్ణయించారని వారిని అడుగుతున్నాను. దీంట్లో చూస్తే మనము నిర్ణయించిన దానికి మించి చాలా వ్యత్యాసము కనుపిస్తున్నది. మూడు లక్షల పైచిలుకు ఈ కొద్ది గ్రామాలకు ఇవ్వడానికి మనం ఒప్పందం చేసుకొంటున్నాము. పూర్వము ఒక agreement ఉన్నది గనుక ఆ agreement ప్రకారం పోవాలనేటటువంటి సిద్ధాంతం తప్ప ఇంకేమి కన్పడలేదు. Agreement ఉన్నట్లయితే ఈ బిల్లు అనవసరము. ఆ agreement ప్రకారం పోతే సరిపోతుంది. అసలు ఈ విషయాలు discusss చేయడానికి time కావాలనుకుంటాను. ఇప్పుడు దీంట్లో 858 (i) ఎక్కడ ఉందో చదవడానికే time పట్టింది. దీంట్లో కొన్ని కొన్ని regulations మీకు చదివి వినిపిస్తాను. అట్లాంటివి ఎన్నో ఉన్నాయి కనుక ఏమి చర్చించకుండా అవి pass చేయడం మంచిదికాదనుకుంటాను. I request both the Government and you to allow more time for this and takl up this bill afterwards. Let us go to the next Bill.

MR. SPEAKER:—I fell we need not go through it. The question is very simple. Certain property rights which have been secured to certain people of Hyderabad who have since come to us have got to be respected. By change of teritory, the rights accrued to them under certain regulations of Hyderabad will not be defeated. We ought to honour them.

7th September 1955]

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు ఈ regulations లో ఈ విధంగా ఉంది.

"Save with the previous sanction of the Government no civil or criminal proceedings shall be instituted against the Jagir Administrator or any other public servant in respect of any thing or purporting to be done under these regulations అని ఉన్నది.

MR. SPEAKER :— We have nothing to do with that work.

SRI PILLALAMARRI VENKATESWARLU: ఈ పుస్తకములో అన్నీ ఉన్నాయి అని గోపాలరెడ్డిగారు ఇస్తే, మీరేమో ఇది వద్దంటున్నారు.

MR. SPEAKER :— దీంట్లో కావలసినవి ఉన్నాయి అని చెప్పి ఉంటారు.

SRI PILLALAMARRI VENKATESWARLU: అందువల్ల ఈ బిల్లుమీద ఇప్పుడు మాట్లాడుటకు వీలు లేదు. కాని ఇంతకుముందు ఈ బిల్లుమీద మాట్లాడుతూ విశ్వేశ్వరరావు గారు ఒక point చెప్పారు. డబ్బులేదు-డబ్బులేదు అనేటటువంటి గోపాలరెడ్డిగారిచే మూడు లక్షల రూపాయలు ఖర్చు చేయించవలసి వస్తుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు దీన్ని అట్లాగే adopt చేయడం కాదు. We shall discuss it thoroughly. కనుక దీనిని ఇప్పుడు వెంటనే postpone చేసినంత మాత్రాన నష్టము ఏమి ఉండదు. వారు department లో దీని relevant portions మాకు ఇప్పించినా సరే, లేకపోతే వారము రోజులు time ఉంటే దాంట్లో relevent portions ఎత్తి మేమే మంత్రిగారికి ఇస్తాము. అప్పుడు అందరూ చర్చించడానికి అవకాశం ఉంటుంది. ఒకే తడవ ఈ పుస్తకం ఇచ్చి వెంటనే చెప్పమంటే ఏమి చెప్పేది.

SRI P. SUNDARAYYA:—అధ్యక్షా, మంత్రిగారికి కూడ ఈ విషయం సరిగా తెలియపనుకొంటాను. Information కొరకు ఇంతకుముందు నేను వారిని ఒక ప్రశ్న అడిగాను. Estate Land, Abolition Act క్రింద ఇక్కడి భూస్వాములకు గాని, estate holders కు గాని ఇచ్చిన నష్టపరిహారము ఎంత అని ప్రశ్నిస్తే, దానికి మంత్రిగారు నా దగ్గర లెక్కలు లేవు, అంత పెద్ద భేదము ఉండదు అని సమాధాన మిచ్చారు. లెక్కలు లేకుంటే, పెద్ద భేదముండదని ఏ విధంగా చెప్పగలిగారో అర్థంకాదు. ఏదో ఇంత అని సుమారుగా తెలిసియుంటే ఇంత అవుతుంది అని చెప్పవచ్చు. కాని తెలియకుండా పెద్ద భేదము ఉండదు అని చెప్పడం మాత్రం మంత్రిగారు చేయవలసిన పనిగాదు అని చెప్పవలసి యుంటుంది. ఈ regulation గురించి ఏమి చెప్పకపోయినా ఇక్కడ 20 వ page లో రెండు వేల రూపాయలకు తక్కువ ఆదాయము వచ్చేవారికి 30 రెట్లు పెంచాలని ఉన్నది. రెండు వేలనుంచి అయిదు వేలవరకు ఆదాయం

వచ్చే వారికి, దాన్ని 20 తో హెచ్చించి అంతైనా ఇవ్వండి లేక కనీసం 60 వేలైనా ఇవ్వాలని ఉన్నది. ఈ రీతిగా వాళ్ళ లెక్కలు చూస్తున్నప్పుడు, రెండు లక్షలకు పైగా రెవిన్యూ వస్తున్నవాళ్ళకు పది రెట్లు అయినా పెంచండి లేక 25 లక్షలైనా ఇవ్వవలసిందని ఈ రకంగా ఈ బిల్లులో ఉన్నది. అందుచేత, దీని చూచినపుడు మనం ఇచ్చే దానికంటె ఎక్కువగానే నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది.

తరువాత మంత్రిగారు ఈ transfer of enclaves గురించి President's Order ప్రకారం వస్తే, దాంట్లో ఈ villages కు, అంతకుముందు వాళ్ళకు ఎటువంటి హక్కులు ఉన్నాయో, వాటికి ఎటువంటి నష్టపరిహారము ఇవ్వాలి అనే నిబంధన ఉన్నదని అంటూ, ఆ నిబంధన కూడ quote చేయలేదు. ఇప్పటివరకు, enclaves ఒక రాష్ట్రం నుంచి ఇంకొక రాష్ట్రమునకు వస్తే, వాళ్ళకు ఇదివరకు వున్న orders వర్తిస్తాయని ఈ order లో specific గా లేకపోయినట్లైతే, మన agreement చూస్తాము. ఇప్పుడు లింగగిరిలో ఉన్నటువంటి 5, 6 గ్రామాలు వాళ్ళకు ఇచ్చాము. మనకు తొమ్మిది గ్రామాలు వచ్చాయి అనుకోండి. మంత్రిగారు చెప్పారు, డబ్బు సంగతి మేము చూడము, ఎక్కువ డబ్బు మనకు వస్తుందా, తక్కువ డబ్బు వాళ్ళకు పోతుందా అనే సంగతి కాదు అని. ఇప్పుడు కొన్ని లంకలు వాళ్ళకు ఇచ్చాము. కొన్ని గ్రామాలు మనం తీసుకొన్నాము అనుకొందాము. తీసుకొనిన తరువాత మన చట్టాలు వర్తిస్తాయా లేదా? తప్పకుండా వర్తిస్తాయి. మన చట్టాలు వాళ్ళకు వర్తించవు. Hyderabad regulations ఈ జాగీర్దారులకు వర్తిస్తాయి అని President's order లో specific గా చెప్పి ఉన్నట్లయితే ఇప్పుడు మనం దీనిని చర్చించవలసిన అవసరం లేదు. ఇప్పుడు మంత్రిగారు ఈ బిల్లును ఇక్కడకు తెచ్చినారు అంటే, President's order లో అటువంటి rule లేదనే అనుకోవలసి యుంటుంది. అటువంటి rule ఉన్నట్లయితే ఈ బిల్లు అనవసరము, అవుతుంది.

MR. SPEAKER:— So far as the transfer of these villages is concerned, while so doing, they have laid down certain principles which we are carrying out.

SRI P. SUNDARAYYA: ఫలానా జాగీరు merge చేసేటప్పుడు, యీ జాగీర్లకు Jagir regulations వర్తిస్తాయి, మన యాక్టు వర్తించదు అని మంత్రిగారు చెబుతున్నప్పుడు, అక్కడ హైదరాబాదు regulations ఆ జాగీర్లకు వర్తిస్తాయి. వాటిప్రకారమే మనము నష్టపరిహారము యివ్వవలసి వస్తుంది అని చెబుతున్నప్పుడు, ఆ జాగీర్ల విషయములో ఏదైనా conditions వుంటే వాటిని implement

చేయటానికి ఒక tribunal ను వేసుకుంటామో, లేదా యింకొక విధానము అవలంబిస్తామో అది మనము చూచుకోవలసి వుంటుంది. అసలు అటువంటి conditions ఏమైనా వున్నవో లేవో చెప్పమని మంత్రిగారిని అడిగితే, నాకు తెలియదు అని వారు సమాధానము చెబుతున్నారు. అసలు ఆ regulations వేటికి వర్తించాలి అనేది President order లో వున్నట్లుగానే చెప్పడము లేదు. మంత్రిగారు యీ బిల్లులోని implications చూడలేదు. పోనీ శాసనసభ చూడడానికి ఇవ్వలేదు. నేను యిందాకే యిందులోవున్న difficulty చెప్పాను. ఇప్పుడు యీ 3,62 వేల రూపాయలు అంటే యీ 9 గ్రామాలలోను ఎంతమంది జాగీర్దార్లు వున్నారు అని అడిగితే, దానికి సమాధానము చెప్పరు. అక్కడ వున్న తొమ్మిదిమందిన్నీ జాగీర్దార్లేనా అని అడిగితే, దానికి కూడా సమాధానము చెప్పరు. ఎంతమంది అని అడిగితే యిందులో జాగీర్లుగా లేనివాటికి మనము డబ్బు యివ్వకుండా వచ్చినవిగదా అని మంత్రిగారు సమాధానము చెబుతున్నారు. అటువంటివి వస్తే రావచ్చు. కాని యిప్పుడు డబ్బుసమస్య వచ్చినప్పుడు, ఆవిధానముగా వచ్చినవా, లేకపోతే హైదరాబాదువారు మనకు ఊరికేనే యిచ్చారా అనే సంగతి కాదు యిక్కడ. ఈ 9 గ్రామాలలో ఎంతమంది జాగీర్దార్లు వున్నారు, వారినుంచి ఎంత రివిన్యూ వస్తూవున్నది దానికి మనము ఎన్నిరెట్లు నష్టపరిహారము చెల్లిస్తున్నాము అనేది చూడవలసి యుంటుంది. హైదరాబాదు (Regulations) ను మనము ఏమైనా చేసుకోవచ్చు. ఈ 9 గ్రామాలున్నూ యిప్పుడు మన గ్రామాలు అయినప్పుడు, పెద్దవారికి తక్కువ చిన్నవారికి ఎక్కువ compensation యిచ్చేటట్లుగా మనకు వీలుగా వుండే చట్టములు మనము చేసుకొంటున్నప్పుడు, మన యాక్టును వర్తింప జేయటానికి పూనుకొనకుండా హైదరాబాదు రెగ్యులేషన్సు వర్తింపచేయాలి అని మంత్రిగారు తీసుకొని యిచ్చేదానికి ముందు, యీ శాసనసభ దాన్ని అంగీకరించక ముందు మంత్రిగారు యీ విషయములో సమాధానము చెప్పవలసి వున్నది. ప్రెసిడెంటుగారి ఆర్డరులో యీవిధంగా వుంది కాబట్టి, మనకు యింకొక మార్గము లేదు. ఆ Regualation ప్రకారము మనము నష్టపరిహారము యిచ్చితీరవలసిందే అనేది చెబుతారా? అది యేదో చెప్పండి. మరొక విషయము Estates Abolition Act ప్రకారము చూస్తే, మన principles of compensation వాటికి వర్తింపజేస్తే యెంత యివ్వవలసి వుంటుందో తెలుస్తుంది. 3 లక్షల 52 వేలకున్నూ, 3 లక్షల 62 వేలకున్నూ ఎంతో పెద్ద భేదము లేదు కాబట్టి, అదికూడా చెప్పలేక పోతున్నారు. దీనికి ఎందుకు యింత గొడవ అని చెప్పవన్నా మంత్రిగారు చెప్పాలి. నేను అడిగిన దానికి మంత్రిగారు సమాధానము చెప్పలేక పోతున్నారు. 3 లక్షల 62 వేలు అనే ఒక పద్దు తప్ప, ఎంతమంది జాగీర్దార్లు వున్నారు అనేదానికి సమాధానము చెప్పలేక పోతున్నారు. ఎంతమంది వున్నారో చెప్పండి. ఆ జాగీర్లనుంచి

ప్రభుత్వానికి వచ్చే ఆదాయము ఎంత, ఎన్ని గ్రామాలలో వున్నారు, మనము ఎంత యిస్తున్నాము అనేది లేకుండా యిప్పుడు యీ బిల్లు తీసుకొని వచ్చాము గనుక దాన్ని మీరు ఆమోదించండి అంటే, అది మనము intelligent గా మన కర్తవ్యాన్ని నిర్వహించడము లేదు అని తేలుతున్నది. దానియొక్క లోటుపాట్లు తెలుసుకోకుండా, ఏదో 3 లక్షల 62 వేల రూపాయలే కదా, ఈ compensation క్రింద ఎన్నో కోట్లు ఖర్చు పెట్టుతున్నామే, యీ 3 లక్షల 62 వేల రూపాయలు యివ్వటానికేమి, ప్యాసు చెయ్యండి అంటే, అసలు యిచ్చే విషయము అటువుండనివ్వండి. ఇప్పుడు ఒక సామెత, మా పెద్దవాళ్లు చెప్పింది, జ్ఞాపకము వస్తున్నది. మీరు డబ్బు గోదావరిలో పారవేయదలచినప్పటికినీ, దాన్ని లెక్క పెట్టి మాత్రం పారవెయ్యండి అని చెప్పేవారు. అదే మాదిరిగా ఈ 3 లక్షల 62 వేలు అని చెప్పినప్పుడు కూడా యింత సొమ్మును ఎందుకు పార వేస్తున్నాము, ఎందుకు యింత సొమ్ము ఖర్చు చేస్తున్నాము అనే వివరాలు అన్నీ తెలుసుకోవలసి వుంటుంది. ఆ వివరాలు అన్నీ మంత్రిగారు చెప్పవలసివుంటుంది. ఆ వివరాలు తెలుసుకొన్న తరువాత, దాన్ని ఖర్చు చేస్తే అప్పుడు అందులో అర్థము వుంటుంది. అంతేగాని, ఆ వివరాలు ఏమిటో తెలియకుండా యీ బిల్లు ప్యాసు చేయండి అనడం సబబు కాదు. అందువల్ల యీ బిల్లును యింతటితో ఆపుచేసి, రేపు ఎల్లుండి మనము మరల సమావేశ మవుతున్నాము కాబట్టి అప్పటికైనా యీ వివరాలు అన్నీ సేకరించి తెలియబరిస్తే బాగుంటుంది. ఆ విధంగా కాకుండా యిప్పుడు యేదో మంత్రిగారు చాలా simple bill అని చెప్పారు. కాబట్టి దీన్ని ప్యాసు చేయడము జరిగితే, ప్రజలు యీ శాసనసభను గురించి యేమని అభిప్రాయ పడుతారో ఆలోచించాలని అంటున్నాను. హైదరాబాదు regulation చదవకుండానే, దీని వివరాలు మనముందు లేకుండా, అసలు జాగీర్దార్లు ఎంతమంది వున్నారో, ఎవరెవరికి ఎంతెంత యివ్వాలో, యిటువంటి వివరాలు యీ బిల్లుకు సంబంధించినవి తెలియకుండా యీ బిల్లు ప్యాసు చేయడము సబబుకాదు.

MR. SPEAKER :— చదివారు.

SRI P. SUNDARAYYA :— ఎవరు కూడా చదువలేదు. చదివి వుంటే చదివినవారు ఎవరో చేతులెత్తమనండి.

MR. SPEAKER :— I cannot do it.

SRI P. SUNDARAYYA :— మంత్రిగారిని నేను ఒక్క విషయము అడుగుతాను. దానికి సమాధానము చెప్పమనండి. మంత్రిగారు అయినా ఆ regulations అన్నీ పూర్తిగా చదివారా ? చదివి వుంటే దానియొక్క implications అన్నీ work out చేశారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— Board of Revenue వారు చదివారు.

SRI P. SUNDARAYYA :— Board of Revenue వారు చదివినారని యిప్పుడు చెబుతున్నారు, వారు చదివితే చదివి workout చేసి వుండవచ్చు. వారు చదివి workout చేసిఉన్నట్లయితే ఎంతమంది జాగీర్దార్లు వున్నారో చెప్పండి. (Interruption) అదికాదు సంగతి. నేను అడిగిన దానికి సమాధానము చెప్పమనండి.

THE HON. SRI B. GOPALA REDDI:— ఆంధ్రదేశములో ఎంతమంది వున్నారో మనకు తెలియదు. ఇక హైదరాబాదులో ఎంతమంది వున్నారో ఎట్లా తెలుస్తుంది ?

SRI P. SUNDARAYYA :— మన ఆంధ్ర జాగీర్దార్ల రద్దు చట్టాన్ని గురించి చర్చించినప్పుడు, అవి అన్నీ మనము తీసుకోవచ్చు. ఈ రోజున మనము హైదరాబాదులో వున్న యీ జాగీర్లను గురించి చర్చిస్తున్నాము. కనీసము మన Estates Abolition Act ను వర్తింపజేస్తే ఎంత అవుతుందో మంత్రిగారికి తెలియదు అన్నమాట. వివరాలు లేకుండా ప్యాసు చేస్తే దీన్ని గుడ్డితనంగా ప్యాసు చేసినట్లవుతుంది. బిల్లుకు సంబంధించిన వివరాలు ఏవీకూడా లేకుండా గుడ్డితనంగా చేతులెత్తి ప్యాసు చేస్తే, శాసనసభయొక్క గౌరవానికి భంగకరంగా వుంటుంది. ప్రజల అభిప్రాయములో యీ శాసనసభ అంటే యేమీ లేదు, యే బిల్లు వచ్చినా యీ సభ పూరికనే ప్యాసు చేస్తారు, ప్రజల తరఫున నిలబడే వారు వుండరు, ఇక్కడ న్యాయము అనేది యేమీ లేకుండా పోతున్నది, ప్రజల సంగతే విచారించకుండా బిల్లులు ప్యాసు చేస్తున్నారు అనే అభిప్రాయము కలుగుతుంది. ఈ విధంగా చేస్తే శాసనసభ అంటే ఏమాత్రము విలువ వుండదు. అందుచేత యిప్పటికైనా మిగిలిపోయింది యేమీ లేదు గనుక, వీటి వివరాలు అన్నీ తీసుకొనివచ్చి యీ శాసనసభముందు పెట్టి, అప్పుడు ఆ వివరాలు అన్నీ చర్చించిన మీదట యీ బిల్లు ప్యాసు చేస్తే బాగుంటుంది. లేకపోతే శాసనసభ అనే విలువ లేకుండా పోతుంది. గనుక అట్లా చేయడం బాగా లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— On a point of information, Sir, ఇప్పుడు మన Estate Abolition Act యీ జాగీర్లకు వర్తించేటట్లుగా వీలు వున్నదా లేదా? లేకపోతే, అందులో అడ్డము వచ్చే సెక్షను ఏమిటి? ఎందువల్ల వర్తింపజేయటానికి వీలు లేదు. President Order కు కాపీలు తీసి యిక్కడ House లో table మీద పెట్టకపోతే, అసలు యీ బిల్లుకు ఓటు చేయడము కష్టమే. I don't know if I have got right to make the Estates Aboiition Act applicable to these Jagirs.

MR. SPEAKAR :— By an execution order.

SRI PILLALAMARRI VENKATESWARLU :— No Sir, it is by legislation.

MR. SPEAKER :— This is the legislation.

SRI PILLALAMARRI VENKATESWARLU :— No Sir. This is not the legislation.

MR. SPEAKER :— Yes. By a similar order.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అయితే అప్పుడు నాకు ఏమీ అభ్యంతరము వుండదు. Estates Abolition Act ను వాటికి వర్తింప జేస్తామన్నట్లైతే నేను vote చేస్తాను.

ఇప్పుడు హైదరాబాదు ప్రభుత్వము యిచ్చే యాభై రెట్లు, నూరు రెట్లు compensation వారు నిర్ణయము చేసిన procedure ను implement చేయటానికి యీ ప్రభుత్వానికి మనము అధికారము యిస్తున్నాము. ఇది యీ బిల్లులోని విషయము. మన Estates Abolition Act యావత్తు ప్రజానీకానికి వర్తింపచేయటానికి మనకు హక్కు వున్నదా లేదా, లేకపోతే Constitution లో ఏ provision అడ్డము వస్తున్నది, ఇటువంటి విషయాలన్నీ మనము thorough గా discuss చేయవలసిన అవసరము వున్నది. ఈ యాక్టును వర్తింప చేయటానికి అడ్డము వస్తే అప్పుడు మనము చేయగలిగింది యేమీ లేదు. అడ్డము రాదు అని చెప్పితే, ఈ బిల్లును oppose చేస్తాము. అందువల్ల నేను మిమ్ములను రూలింగు యివ్వమని అడుగుతున్నాను. మన Constitution ప్రకారము Estates Abolition Act యీ జాగీర్లకు వర్తింపచేయటానికి వీలు వున్నదా లేదా ? మనయొక్క state laws అన్నీ కూడా (Interruption).

MR. SPEAKER: It is not by a ruling of the Chair that Acts should be applied.

SRI PILLALAMARRI VENKATESWARLU— That is true. కాని మనము యిప్పుడు యీ బిల్లును discuss చేస్తున్నాము, rules and regulations అన్నీ దీనికి వర్తిస్తాయని చెబుతున్నాము. మన Estates Abolition Act ప్రకారము Tribunals ద్వారా డబ్బు పంచిపెట్టటానికి మనము అధికారము యిస్తున్నాము. కాని మనకు అధికారము వుండేటట్లైతే యిది వద్దు మనకు. Estates Abolition Act ను in toto ఆ జాగీర్లకు apply చేస్తూ బిల్లు తీసుకొనిరమ్మని కోరటానికి నాకు అభ్యంతరము లేదు. లేకపోతే నేను యీ మాట చెప్పరాదు.

27th September 1955]

MR. SPEAKER:— You are giving your own ruling Mr. Venkateswarlu.

SRI PILLALAMARRI VENKATESWRLU:— It must be so. Is it not? Estates Abolition Act apply చేయటానికి వీలులేదు అని మంత్రి వర్గము contend చేస్తారా? .

Mr. SPEAKER:— I will explain the position, though not by way of a ruling. It does not require a ruling. The Estates Abolition Act is one method of paying compensation to all estates. These Jagirs are of different tenure: We do not know what that tenure is. There is already a similar Act in Hyderabad for payment of compensation to those Jagirdars. Now our Government wants sanction from you to make that payment which they ought to pay. If they do not pay, they will file a suit and recover it. Certain compensation has been assessed under the legislation of Hyderabad and they have a right to claim it from our Government. Now they are in our State.

SRI PILLALAMARRI VENKATESWARLU:— మన regulations ఆ జాగీర్లకు వర్తింప జేస్తారా లేదా అని అడుగుతున్నాను. ఇప్పుడు మనము చేసే legislation ఆ జాగీర్లకు వర్తిస్తుందా లేదా అని అడుగుతున్నాను. లేకపోతే యీ regulations ప్రకారము assess చేయటానికి గాని, లేక మరేదైనా చేయటానికి గాని ఆఫీసరుకు కూడా ఎవరికీ హక్కు లేదనేది యీరోజున అమలులో వున్నదా?

MR. SPEAKER:— We are concerned with only payment of compensation.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అది సరేనండి. ఈ regulation ను వర్తింప జేయదలిస్తే అవి ఎందుకు వర్తించవు అని అడుగుతున్నాను. ధీనిలో ఏమి ఉన్నదంటే "Save with the previous sanction of the Government, no civil servant can take criminal proceedings" అని వున్నది. అంటే వారిమీద అమలు జరపటానికి వీలులేదుఅని ఆ regulation లో వున్నది ఇంతవరకు యీ regulation ద్వారా కొన్ని హక్కులు అనుభవిస్తున్నారు, ఈరోజున కూడా వారికి ఆ హక్కులు వున్నవనా మీరు చెప్పేది? కాదు అని నేను అంటున్నాను.

27th September 1955]

MR. SPEAKER: That is beside the point. It does not require elucidation from me now. The Hon. Revenue Minister will clarify the position if need be.

SRI PILLALAMARRI VENKATESWARLU :— And so, the position I feel is this. ఇప్పుడు మన State లో వుండే ప్రతి legislation అమలు జరపటానికి మనకు హక్కున్నది. Hyderabad State లో వారికి కొన్ని prerogative rights వుంటే వుండవచ్చు. అటువంటి right మన State లో యివ్వబడలేదు. ఇవన్నీ మనము adopt చేయలేదు. మనము చేసేవి ఏవో అవి వారికే వుంటాయి. ఏవి adopt చేయడము, ఏవి చేయకపోవడము అనేదిమనమీద ఆధారపడివుంటుంది. ఇప్పుడు Hyderabad Estate Rules and Regulations ప్రకారము అయితే మనకు చాలా తీసేటంత compensation వారికి యివ్వవలసివస్తుంది. ఆ గ్రామాలద్వారా వచ్చే ఆదాయానికి కొన్నిరెట్లు ఆ జాగీర్దార్లకు compensation క్రింద pay చేస్తున్నాము. ఇది చాలా అక్రమముగా వుంటుంది. ఇక్కడ మనజమీందార్లకు compensation తక్కువగాయిచ్చి అక్కడ జాగీర్దార్లకు ఎక్కువగా యిస్తే, అది తక్కువగా యిచ్చినవారికి అన్యాయము చేసినవారమవుతామేమో ఆలోచించవలసివస్తుంది. కాబట్టి వారికి యివ్వబోయే compensation ఏ regulations క్రింద యివ్వవలసి వుంటుందో మరల ఆలోచించాలి. ఇందులో discripancies చాలావున్నవి. ఇవి వున్నప్పుడు మన Estates Abolition Act వారికికూడా apply అయ్యేటట్లుగా మనము legislation ఎందువల్ల తీసుకొనిరాకూడదు? ఈ ప్రశ్నలకన్నింటికి మంత్రిగారు సమాధానము చెప్పకుండా, యీ బిల్లు ఏదో చాలా simple bill అని చెప్పి, మేము చెప్పినది త్రోసివేయమని అంటే కానివ్వండి.

(Sri Vavilala Gopalakrishnayya rose to speak.)

MR. SPEAKER: — I think you already had your turn.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:- Statement of objects and reasons లో " Further, the Hyderabad Government made certain provisional payments to the ex-jagirdars towards the interim allowance as well as commutation amounts due to them even after the 25th January, 1950, although after the said date such payments fell to be made by the Madras (now Andhra) Government. " అన్నారు. నన్ను అడిగితే "such payments fell" అన్నపుడు ఏ సెక్షను క్రింద fell" అయిందో చెప్పమని కోరాను.

MR SPEAKER:— దీనికి జవాబు ఇదివరకే మంత్రిగారు చెప్పారు.

SRI B. V. SUBBA REDDI:— MR. Speaker, Sir, as you have rightly observed, though it is no. strickly irregular or illegal to allow discusssion in the absence of a copy of the Hyderabad regulation or a copy of the exchange order, still, I very much doubt, whether we are really wise in discussing on a subject of some importance in the absence of a copy of the regulations or the exchange order. If this discussion is postponed just for a day or two and if a copy of the Hyderabad regulation and the exchange order is made available to the members, I think heavens are not going to come down and I think we will be wise in postponing this discussion just for a day or two when a copy of regulation can be made available and the implication of which can certainly be gone through by the members and then you allow discussion. Thank you Sir.

SRI R. B. RAMAKRISHNA RAJU:— ఇది అంతా విషయం ఫలానిది అని తెలియకుండా పోతోంది. ఆ రూల్సు ఇక్కడ ఈ రూల్సు అక్కడ apply కావలసిన ఆర్డర్లు అన్న స్పష్టంగా వుంటే మనము దానిని మార్చడానికి గాని, దానిని గురించి చర్చించడానికి గాని మనకేమీ అధికారము లేదు. అది వున్నదని మంత్రిగారు చెప్పినట్లయితే ఇదే ప్రకారముగా ఆమోదించడానికి మా కేమీ ఆక్షేపణ లేదు. అది కనుక కాకపోతే అప్పుడు మంత్రులు చెప్పినటువంటి ఆర్గ్యుమెంటు ప్రకారంగా ఈ రూల్సు ఇక్కడ అప్లయి చేయవలసిందని Government of India వారి order లేకుండావుంటే మనకు అధికారం ఉన్నది. ఏ రూల్సు apply చేయాలో తెలిస్తే మనం తీర్మానం చేయవచ్చును. అది స్పష్టముగా అందులో ఉన్నట్లయితే మనము దానిని గురించి చర్చించడానికి సాధ్యంకాదు. ఆ రూల్సు ప్రకారం ఇప్పుడు ఎంత మొత్తము నిర్ధారణ అయిందో ఆ మొత్తం వారికి ఇవ్వడంలో అధికారము ఉన్నది. ఆ మొత్తం సభ్యులచేతికి ఇచ్చిన తరువాత ఏవిధముగా పంచవలసినది, మన Abolition Act ప్రకారము పంచవలసి వున్నదా, లేక హైదరాబాదు Act ప్రకారము పంచవలసి వున్నదా, అనే విషయము మాత్రము వారు చెప్పినటువంటి పద్ధతి ప్రకారము, ఈ రూల్సు ప్రకారము చెయ్యండి. ఇది కాకుండా మనకు వచ్చినటువంటి enclaves లో మన రాష్ట్రములో ఏ ఏ చట్టాలు వున్నవో ఆ చట్టాలన్ని వారికి కూడా వర్తిస్తున్నవి. Original orders లో ఏమి వున్నదో మంత్రిగారు మనకు ముఖ్యముగా చెప్పవలసి వున్నది. ఆ రూల్సే ఇక్కడ అప్లయి చేయవలసి వున్నట్లయితే మనము దీనిని చర్చించే పని లేదు. సులభంగా ప్యాసు చేయవచ్చును. Order, apply అవుతున్న order లో వుంటే మనకు చాలు.

SRI S. K. V. KRISHNAVATARAM:— అధ్యక్షా, ఇప్పుడు ఈ సబ్జెక్టు మీద అనవసరమైన confusion తీసుకురాబడిందని నా అభిప్రాయము. ఇప్పుడు హైదరాబాదు స్టేటులోని కొన్ని జాగీర్లు మనకు రావడము జరిగింది. జాగీర్దార్ అబాలిషను యాక్టులో వున్న రేట్లను అమలు జరుపవలసిఉంది. లేనియెడల ఈ గ్రామములో ఉన్న ప్రజలకు rate of compensation కట్టడానికి హక్కు లేదనే సమస్యమీద చాలామంది పెద్దలు మాట్లాడినారు. అందులో కొంతమంది మిత్రులు, రాజుగారు కూడా దానిమీద మాట్లాడినారు. ప్రెసిడెంటు ఆర్డరులో ఆ డబ్బు ఇప్పుడు ఇవ్వవలసిందని, ఈ villages ను ఆంధ్ర స్టేటులోకి తీసుకొన్నపుడు అవే వుండవలసిన అవసరము లేదని మనవి చేస్తున్నాను. ఏ రేటునైతే ఈ గ్రామములను తీసుకోవడమనేది జాగీర్దార్ అబాలిషను యాక్టు అక్కడవచ్చిందో దానిని బట్టి అది వచ్చిన రోజున వారికి కొన్ని హక్కులు సంక్రమించినవి. ఆ గ్రామములను మనము తీసుకోవడము దానిని తీసుకొన్నపుడు ఏ హక్కులైతే వాళ్ళకు సంక్రమించినవో ఆ రూల్సు ప్రకారము ఆ హక్కులు వాళ్ళకు వున్నప్పుడే approve అయినవి. దాని ప్రకారము దానికి డబ్బు చెల్లించవలసిన బాధ్యత మన స్టేటు తీసుకొన్నపుడు ఇప్పటికికూడా అక్కడ వున్నదని స్పీకరుగారు చాలా స్పష్టంగా చెప్పు వున్నారు. కాబట్టి దానిమీద ఎటువంటి సందేహాలు వుండవలసిన అవసరం ఇప్పుడు లేదు. ఆ బిల్లును యెంతమాత్రము ఇక ఆలస్యం చేయడం మంచిదికాదు ఎందుచేతనంటే ఇప్పటికి మన స్టేటు అసంతృప్త పరిస్థితిలో వుండటము వల్ల, అప్పటికే హైదరాబాదుకు మనం అన్యాన్ని క్రింద pay చేయవలసిన మొత్తము కొంత pay చేయడమనేది వాళ్ళ స్థితిగతులను అభివృద్ధి చేయడమనేది జరిగింది కాబట్టి ఈ బిల్లును ఎంతమాత్రము కూడా ఆలస్యము చేయకుండా ప్యాసుచేయుడము మంచిది. వాళ్ళు మన రాష్ట్రంలోకి వచ్చి మన తోటివాళ్ళయినారు. వారియందు మనం సుహృద్భావంతో వుండాలి. ఇవ్వాళ మనం ఎంత మొత్తం pay చేయాలో ఎంతమంది జాగీర్దార్లువున్నారో అనే వివరాలు తెలుసుకోవలసివుంది.

THE HON. SRI K. CHANDRAMOULI:— అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని విషయాలను వూహించుకొని వాటిమీద ఇంకా మళ్ళీ వూహాలుచేస్తే అంతా confussion గానే వుంటుందని నేను మొదటనే మనవి చేశాను. అందు మనం కేవలం మన ఆపోహాలమీద పోకూడదు. ఇండియా గవర్నమెంటు ఒక Act చేసి సుందరయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు. వారికి వున్నటువంటి అనుమానాలు నాకు తెలిసినంతవరకు స్పష్టముగానే చెబుతాను. దాని ప్రకారము చట్టంలో వున్నది. ఈ గ్రామాలు మీరు తీసుకొంటే ఆ గ్రామాలు వారికి ఇవ్వండి. ఇచ్చేటప్పుడు అక్కడి act వారికున్నది. ఇక్కడి act వీరి కున్నది. ఆ రూల్సు ప్రకారం మీరు డబ్బు

pay చేయండి. సుందరయ్యగారు ఒక విషయం చెప్పారు. మనకు Estates Abolition Act వచ్చి ఎన్నాళ్ళు అయిందో వారు చెప్పగలరు. ఇంతవరకు వున్నవాటిని గురించి చెప్పమనండి? ఎవరికి compensation ఇవ్వాలో చెప్పమనండి! అవన్నీ తరువాత వస్తాయి. నేను చెప్పలేను వారు చెప్పలేరు. ఇవన్నీ కూడా ట్రిబ్యునల్సు నిర్ణయించాలి. దానికి వున్నటువంటి సిద్ధాంతాలు మనము చెబుతాము. ఈ జాగీర్దారులు ఎవరు ? ఎవరి వ్యవహారము? అనేవన్నీ అడిగారు అంటే నేను ఎక్కడా కూడా ఇటువంటి ప్రశ్నలు వినలేదు. నాకు ఆశ్చర్యంగా వున్నది.

SRI P. SUNDARAYYA:— Estates Abolition Act ను మద్రాసు శాసనసభలో చర్చించినప్పుడు మొత్తం ఇన్ని ఎస్టేట్లు ఉన్నాయని, ఇంతమంది జమీందారులు ఉన్నారని సుమారు 12½ కోట్లు రూపాయలు నష్టపరిహారం ఇవ్వవలసి ఉంటుందని ఉదహరించారు. తరువాత ట్రిబ్యునలుకు వెళ్ళినప్పుడు ఇంత ఇవ్వవలసి వుంటుందని కూడా అంచనా వేశారు. చివరకు 3 కోట్లు ఎక్కువ కావచ్చు, అరకోటి తక్కువ కావచ్చును దానిని చెప్పమంటే చెప్పలేను అంటున్నారు. అదే వచ్చిన సమస్య.

THE HON. SRI K. CHANDRAMOULI:— Abolition చేసినపుడు కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. Tribunals దగ్గరకు వెళ్లినపుడు మనం estates అని అంటే కాదని వారు అంటున్నారు. దీనికి ఏమి చెబుతారు సుందరయ్యగారు? కొన్ని సిద్ధాంతాలు చేశాము. ఇందులో పెద్దసిద్ధాంతాలు ఏమీ లేవు. కొన్ని గ్రామాలు వచ్చాయి. కొన్ని రైత్వారీ, కొన్ని జాగీర్ గ్రామాలు, కొన్ని estate గ్రామాలు, వీటికి compensation pay చేయవలసి వున్నది. మన గ్రామాలకు మన రూల్సు apply చేసి వాళ్లు ఇస్తారు. వాళ్ళ గ్రామాలకు వాళ్ల rules apply చేయాలి. అంతా అయిపోయింది. Administration జరుగుతోంది. ఇంక శేషయ్యగారు ఆశ్చర్యకరమైన విషయం ఒకటి చెప్పారు, ఇప్పటికికూడా estate rules అమలు జరుగుతున్నాయని. ఇవ్వన్నీ రైత్వారీ గ్రామాలు అయిపోయాయి. Estate villages, jagir villages అని అనడానికి లేదు. మనం తీసుకోగానే రైత్వారీ గ్రామాలు అయిపోయినాయి. Act లోని relevant portion గౌరవనీయ సభ్యులకు చదువుతాను "All rights, liabilities, obligations whether arising out of a contract or otherwise of the Hyderabad Government in relation to enclaves, shall, as from the appointed day be the rights, liabilities, obligations respectively of the Government of the absorbing province except such of the rights, liabilities and obligations as are relatable to the Central Government

సుందరయ్యగారు అడిగింది ఖచ్చితంగా చెప్పడానికి లేదు. సుమారుగా చెప్పాను. శ్రీమన్నల్లు దగ్గరకు పోయినప్పుడు ఒకొక్కరికి ఎప్పుడు ఇవ్వవలసి వుంటుందో, ఎవరి ఆధీనంలో ఉన్నారు, ఎంత ఇవ్వాలి ఇవన్నీ details. అందుచేత ఈ [illegible] ఏవో చట్టాలు పోతున్నాయి అని, regulations ignore చేస్తున్నాం అని [illegible] పొరపాటు. Confusion గా ఉన్నదంటున్నారు అంతా సరిగానే జరుగుతోంది. ఇప్పుడేం మారిపోయింది అని చెబుతున్నారు కొంచెం చెప్పవలసింది గారు. అక్కడే భేదం.

SRI P. SUNDARAYYA:— నాని ప్రక్కన ఉండే 7వ Clause కూడా చదువుతాను. Clause 7 says: That all laws in force in the enclave immediately before the appointed date, shall, as from that date, cease to be enforced in that enclave and all laws enforced in the absorbing province shall as from that date extent to and be in force in that enclave:

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఇన్ని లేకపోయిన ఉన్నవి. వాళ్లకు ఉండే prerogatives కూడా పోతాయి. ఈ Abolition Act వచ్చాక వాళ్లను arrest చేయడానికి కూడా previous sanction కావాలా? అవన్నీ పోతాయి. అవి పోయి ఇవి వస్తాయి. Laws కాకపోతే regulations అంటారు వీటిద్వారా కొన్ని rights కొన్ని liabilities వచ్చాయి imminent గా వచ్చినవి కావచ్చు ఒక చట్టంద్వారా కొన్ని rights వస్తే ఆచట్టంలోనే rights liabilities పోతాయా పోవా? మనకు ఉండే చట్టాల్లో మార్పుచేస్తే rights పోతాయా, లేదా? Detention Act క్రింద మార్పు లేదా? What is the meaning of this clause? ఇప్పటివరకు enclaves లో ఉండే చట్టాలు వీనిలోనికి వచ్చాక రద్దు అయిపోతాయి అని జాగీరుల Abolition Act రద్దు అయి Estates Abolition Act అమలులోనికి వస్తుందని lawyers కూడా నాతో ఏకీభవిస్తున్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI:— అవునుకాదు. కాని దీనిపై further discussion చేసేదానికన్న ఒప్పుకోవడం మంచిది.

MR. SPEAKER:— So now I put Mr. Vemayya's amendment motion, to the vote of the House.

The question is:—

"That the Bill be circulated for eliciting opinion thereon"

The Amendment was lost.

SRI S. VEMAYYA:—I am not moving the other amendment:

[27th September, 1955

MR. SPEAKER.— The question before the House is:—

"That the Andhra Absorbed Enclaves (Hyderabad Jagirdars Commutation Sum and Allowance) Bill, 1955" be taken into consideration.

The motion was carried.

CLAUSE (2).

THE HON. SRI K. CHANDRAMOULI:— Sir, I move;— "In clause 2, in lines 8 to 10, omit the words "so far as they relate to the determination and apportionment of the interim allowance and commutation sum payable to jagirdars and others"

The amendment was put to vote and carried.

Clause 2 as amended was put to vote and carried.

CLAUSE (3).

SRI S. VEMAYYA:-Sir, I move 'In clause 3, in lines 2 and 3 for the words "deposit in cash", substitute the words "keep bonds",

మంత్రిగారు 3.62 లక్షలు రూపాయలు ఇవ్వాలని చెబుతున్నారు. నేను ఇచ్చిన సవరణ ఏమిటంటే ఈ డబ్బు ప్రస్తుతం ఇచ్చుకునే స్థితిలో లేము కనుక Central Pay Commission సిఫార్సులు ఒప్పుకుంటున్నాము కనుక, దీనిని bonds రూపంలో ఇవ్వడం సమంజసమని, చిన్న జాగీరుదారులకు మాత్రం ఇవ్వవలసింది ఇవ్వ వచ్చునని, నష్టపరిహారం 10,20, ఏళ్లు వరకు ఇవ్వాలి కనుక దానిని bonds రూపంలో ఇస్తే మన ఆర్థికపరిస్థితి బాగుపడిన పిమ్మట క్రమేణా డబ్బు చెల్లించుకుంటాము. ఈ చిన్న సవరణను ప్రభుత్వంవారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU.— I second it, Sir.

MR. SPEAKER:— The question before the House is:—

"In clause 3, in lines 2 and 3, for the words "deposit in cash" substitute the words "keep bonds."

The motion was lost.

Clauses 4,5,6,7,8 and 9 were put to vote and carried.

The schedule was put to vote and carried.

Clause 1 was put and carried.

The preamble was put and carried.

27th September, 1955]

THE HON. SRI K. CHANDRAMOULI:— Sir, I move that the Andhra absorbed enclaves (Hyderabad Jagirdars Commutation Sum and Allowance) Bill, 1955 be passed into law.

The motion was carried and the Bill was passed into law.

THE MADRAS PROPRIETARY ESTATES' VILLAGE SERVICE AND HEREDITARY VILLAGE OFFICERS (ANDHRA AMENDMENT) BILL, 1955. (contd.)

CLAUSE 2.

MR. SPEAKER:-The general discussion is already over. We shall now take up clauses.

MR. SPEAKER:— The motion before the House is:

"That clause 2 do stand part of the Bill"

THE HON. SRI K. CHANDRAMOULI:—Mr. Speaker, Sir, I move

"For the words 'discharge the duties' in line 6. substitute the words "discharge the duty".

MR. SPEAKER:—Amendment moved:-

"For the words 'discharge the duties' in line 6, substitute the words 'discharge the duty."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:— Sir, I move:

"Substitute the following paragraph for the existing paragraph in clause 2.

> "The District Collector or Revenue Officer aforesaid may place any village-officer under suspension pending inquiry into charges against him of physical or mental incapacity to discharge the duties, and shall make a record of his reasons for so doing in writing and furnish a copy of the same to the proprietor and to the village-officer concerned."

SRI S. VEMAYYA:- I second the amendment.

27th September 1955]

MR. SPEAKER:- If the intention of the Hon. Member is to omit certain words, it should have been so worded. The Hon. Member has adopted all the words except "misappropriation, gross neglect of duty, disregard of lawful orders, tampering with records" and "or any act likely to involve breach of peace" I think the Hon. Member has no objection to modify his amendment accordingly.

SRI VAVILALA GOPALAKRISHNAIAH:- Yes, Sir.

MR. SPEAKER:- Amendment moved:

"Omit the following words in clause 2:

'misappropriation, gross neglect of duty, disregard of lawful orders, tampering with records' and 'or any act likely to involve breach of peace'."

SRI P. SUNDARAYYA.- Mr. Speaker, Sir, I move:

"In clause 2, line 7 after the words 'village-officer' insert the following words 'except the village watchman'",

SRI PILLALAMARRI VENKATESWARLU:- I second the amendment, Sir.

MR. SPEAKER:- Amendment moved:

"In clause 2, line 7, after the words 'village-officer' insert the following words 'except the village watchman'."

SRI M. NAGI REDDI:- Mr. Speaker, I move:

"In clause 2, line 7, after the words 'village-officer' insert the following words 'except the village servants' (i.e.) Watchman, Mohatad Vetti, Talari, Neeruganti.

MR. SPEAKER:- The word 'watchman' is already covered in the amendment moved by Sri P. Sundarayya. I hope the Hon. Member Sri Nagi Reddi has no objection to omit the word 'watchman' in his amendment.

SRI M. NAGI REDDI:- I have no objection, Sir.

MR. SPEAKER:- Amendment moved.

"In clause 2, line 7, after the words 'village-officer' insert the following words 'except the village servants (i.e.) Mohatad, Vetti Talari, Neeruganti."

SRI P. SUNDARAYYA:- Mr. Speaker, Sir, I move:

"In clause 2, line 8, after the words 'pending inquiry into' insert the following words 'but only after giving an opportunity to the person to explain either in writing or in person of,"

SRI PILLALAMARRI VENKATESWARLU:- I second the amendment, Sir.

MR. SPEAKER:- Amendment moved:

"In clause 2, line 8, after the words 'pending inquiry into' insert the following words 'but only after giving an opportunity to the person to explain either in writing or in person of."

SRI M. NAGI REDDI:- Mr. Speaker, Sir, I move:

"In clause 2, line 8, after the words 'pending inquiry into, insert the following words 'but only after conducting preliminary inquiry and giving an opportunity to the person to explain either in writing or in person of."

MR. SPEAKER:- The words 'after giving an opportunity to the person to explain either in writing or in person of' are already covered in the amendment moved by Sri P. Sundarayya. I want to know if the Hon. Member agrees to restrict the amendment to insert the words 'but only after taking preliminary inquiry.'

SRI. M. NAGI REDDI:- I have no objection for the modification Sir. The amendment was duly seconded.

MR. SPEAKER:- Amendment moved;

"In clause 2, line 8, after the words 'pending inquiry into' insert the following words 'but only after conducting preliminary inquiry."

So, all the above amendments are before the House.

SRI. M. NAGI REDDI :- అధ్యక్షా, ఈ బిల్లుమీద general discussion జరిగినప్పుడు కొన్ని వివరములు తీసికొని రావడం జరిగింది. అందుమీద ఆలోచించి అయినా సరే మంత్రి వర్గం ఈ బిల్లును ఉపసంహరిస్తారనుకున్నాను గాని మళ్లీ ఈ బిల్లును తీసు కొనిరావడము జరిగింది. విలేజి ఆఫీసర్సు విషయములో ఒక ప్రక్కన వారు గౌరవ ప్రద మైన ఉద్యోగస్థులు Honorary Jobs అంటూ జీతాలు పెంచమని పనిమీద వెళ్లితే బత్తా ఇవ్వమని అన్నప్పుడుగాని వారిని శిక్షించవలసి వచ్చినప్పుడు ఏచిన్న నేరం చేసినా ఆఫీసరు చెప్పినది వినకపోయినా వారిని శిక్షించడానికి ప్రభుత్వం తయారు అని స్పష్టముగా తెలుస్తుంది. N. G. O. మాదిరి చూడవలెనంటే వీలులేదంటారు.

(At this stage Mr.Deputy Speaker occupied the Chair) Honorary Job అని అంటారు వారిని శిక్షించడానికి enquiry కూడ చెయ్యకుండా suspension చెయ్యడానికి అధికారము ఇచ్చేదానికి ఈ అమెండు మెంటులో తీసుకొని వస్తున్నారు. అందులో ముఖ్యముగా కారణములు చెప్పరు. Misappropriation, gross neglect of duty, disregard of lawful orders, tampering of records, physical or mental incapacity to discharge duties or any act likely to involve breach of peace, అని కొన్ని కారణాలు చెప్పారు. Misappropriation అంటే డబ్బు అపహరణ చేసినప్పుడు శిక్షించడం బాగానే ఉంది గాని disregard of lawful orders, gross neglect of duties, tampering of records అంటే అర్థంలేనిమాట. ఇప్పుడు వారిని Land census తియ్యమంటున్నారు వారికి Whole time worker కంటే ఎక్కువ పని ఇస్తున్నారు, ఏ చిన్నపని అయినా సరే విలేజి ఆఫీసరు చెయ్యవల సినదే. Sales Tax, Prohibition, Police, Revenue వీరిలో ఏ అధికారి వచ్చినా వారు బద్ధులై ఉండాలి.

Land Census ఇవ్వమన్నారనుకోండి. అది వారంరోజులలోనో, 10 రోజుల లోనో, 15 రోజులలోనో కాలేదు. అంత పెద్దలెక్క తయారు చెయ్యలేదు. అప్పుడు అది gross negelect of duty అని అంటే ఎలాఉంటుంది? మనం ప్రొద్దుట pass చేసిన Municipalities Bill లో ఎన్నికలు జరపడానికి ఆరునెలలు time చాలదన్నారు. ఇంతపెద్ద department ఉంది. Inspector to Local Boards, Regional Inspectors, Local Board Inspectors, Deputy Panchayat Officer లు, District Panchayat Officer లు మంత్రివర్గం, సెక్రటరీలు, Deputy Secretaries ఇంత staff ఉన్నప్పుడే మాకు 6 నెలలు చాలదు. ఎన్నికలు జరపడానికి అనేటటు వంటి వీరు గ్రామంలోఉండే మనుసులు కరణం వాళ్లిద్దర్ని తొందరగా లెక్కలు ఇవ్వమని అడిగితే, ఇవ్వకపోతే gross neglect of duty క్రింద వాళ్ళనుశిక్షించటం న్యాయమా? ఈ village officer లకు ఇచ్చేది 18, 20, లేక 13 రూపాయిలు వాళ్ళమీద ఎంతో భారంపెట్టి అపనివాళ్ళకిచ్చి నటువంటి సమయంలో చేయలేక పోయేటప్పటికి gross neglect of duty అనివాళ్ళని suspension లో పెట్టడానికి ప్రభుత్వం తయా-

Sri M. Nagi Reddi] [27th September, 1955

ఏవుతుంది. జమాబంది కార్యక్రమం వచ్చినప్పుడు రెండు నెలలు మూడు నెలలు కూర్చున్నా వాళ్ళకు పనికాదు. జమాబందికి 15 రోజులు ముందు వెళ్ళాలి 15 రోజులు ముందు నడిచే వాళ్ళకు T. A. ఏమీ ఇచ్చేది లేదు. వాళ్ళకి మూడు రూపాయిలో నాలుగు రూపాయిలో D.A. ఇస్తారు. వాళ్ళు ఎల్లా పని చేయగలరు? ప్రతి చిన్న పని వద్దనుంచి ప్రభుత్వానికి కావలసిన సమాచారం సేకరించే పెద్ద పెద్ద పనుల నుంచి ప్రతి చిన్న పని కూడా village officer చెయ్యాలి. అటువంటి వాళ్ళను ఏదో చిన్న కారణం చూపించి శిక్షించడమనేది చాలా అన్యాయం. వాళ్ళ బాధ్యతలు నెరవేర్చడానికి వాళ్ళకు ఎంతవరకూ అవకాశం ఇస్తున్నాం? వాళ్ళ ఆర్థిక పరిస్థితి ఏమిటి? అటువంటి బాధ్యతలు వారిమీద పెట్టి ఏదో స్వల్ప కారణాలకైనా వారిని suspension లో పెట్టే అవకాశం officer లకు కల్గచేయడం ఏమీ సమంజసంగా లేదు. ఈ పని గ్రామోద్యోగస్థులు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఒకే ఒక కారణం ఉంది. వారికి heriditary అనే ఆశ చూపించి పని చేయించుకుంటున్నారు. వాళ్ళకిచ్చేటటువంటి జీతాలకూ వాళ్ళు చేసే duties కు ఎక్కడా సామ్యం లేదు. ఈ చిన్న చిన్న కారణాలు చూపించి వాళ్ళని suspension లో పెట్టాలనేటటువంటిది చాలా అన్యాయం అని చెప్పక తప్పదు. వాళ్ళని శిక్షించాలంటే ఇదివరకున్న అధికారాలు కూడా ఇప్పుడు తీసుకువచ్చిన దానిలో enquiry చేయకుండా, వాళ్ళ దగ్గర statements ఐనా తీసుకోకుండా R. D. O. కాని కలెక్టరు గాని వాళ్ళని suspension లో పెట్టడానికి అవకాశం ఇస్తున్నారు. గ్రామోద్యోగస్థులకు Revenue Inspector 5, 6, మైళ్ళ దూరంలో ఉంటారు ఏదైనా ఇలాంటిదే వచ్చినపుడు వెంటనే వారు విచారించి report పంపి నిజంగా ఏదైన misappropriation జరిగినపుడు వాళ్ళని suspension లేక dismissal చేయడానికి అధికారం లేదా? ఎక్కడో ఏమూల ఏజన్సీ ప్రాంతంలో ఉంటున్నారా అందుబాటులో లేరనడానికి? 5, 6 మైళ్ళ దూరంలో Revenue Inspector ఉంటున్నారు. 10 మైళ్ళ దూరంలో తహశీల్దారు గారుంటున్నారు. నోరు మెతక వాళ్ళు influence లేనటువంటి వాళ్ళమీద తీవ్రమైన చర్యలు తీసుకొనడాని- వాళ్ళను నిర్బంధానికి గురిచేసే చర్యగా కనిపిస్తోందితప్ప వేరు కాదు. ఇతర ఉద్యోగస్థుల విషయంలో ప్రభుత్వం ఏ దృక్పథంతో ఉన్నదనే దానికి ఒక ఉదహరణ చెబుతాను. వాళ్ళమీద ఇన్ని rules pass చెయ్యడానికి తయారైన ప్రభుత్వం ఒక Police Head Constable ఒక కేసులో Sessions Judge తీవ్రంగా వ్రాసిన విషయం ఒకటి మనవి చేస్తాను.

(At this stage, Mr. Deputy Speaker occupied the Chair)

"In regard to the evidence of the H. C. (P.W. 14) it is to be noted that the committing Magistrate in page 15 of the committal order passed severe stricutres about the conduct in this case and his behaviour to the

27th September 1955] [Sri M. Nagi Reddi

committal court. He exhibited more or less the same tendency in this court and I feel no hesitation in endorsing the remarks passed by the Learned Magistrate in this case. It was suggested that in collusion with P. W. 2, he allowed the first information report to be prepared late. On his own admission he came and gave a report earlier that there was likely to be a breach of peace in the mosque which was within a stone's throw from the police station and which could be seen through the window of the police station." అని చెబుతారు.

"It would appear from the evidence of this witness that he was under suspension for a period of one year but that seems to have had little effect upon him. I feel it is necessary and in public interest that this Head Constable should be prosecuted and steps should be taken accordingly by the Public Prosecutor " అని ఇంత గట్టిగా Sessions Judge వ్రాస్తే అట్లాంటి ఆయనకు Promotion ఇచ్చి Sub Inspector గా ఐనవోలు పంపారు. వాళ్ళను ఏమీ చేయలేరు. కాని village officers అందరకూ ఏదైన mental గా disable ఐతే doctor దగ్గరనుంచి mental గా unfit అని ఉద్యోగంలోంచి పంపి వెయ్యడానికి ఏమీ ఆక్షేపణ ఉండదు. అట్లాంటివి కాకుండా ఏదో gross neglect of duty, disregard of lawful orders అనే కారణాలతో విచారణ లేకుండానే punish చేయడం ఏవిధంగా చూచినా న్యాయం కాదు. Revenue Inspector ల దగ్గర నుంచి తహశీలుదారు దగ్గర నుంచి వీళ్లు మామూళ్లు ఇచ్చుకోవడంలో ఎంత బాధపడుతూ ఉంటారో ఆ మామూళ్లు వసూలు చేయడానికి ఊళ్లో ప్రజల నెత్తిన వీళ్ళు ఎలాగా చెయ్యి పెడుతుంటారని నేను ప్రతిపాదించినవాడనే, ఒకానొకప్పుడు ఎప్పుడైతే ఆ Revenue Inspector కూ, ఆతహశీలుదారుకు మామూళ్లు ఇవ్వక పోతే gross neglect of duty అనే మిషతో suspend చెయ్యడానికి లేక ఇంకొక రకంగా చర్య తీసుకోడానికి అవకాశం ఇస్తోంది. Influence ఉన్నవాడిని ఏమీ చేయలేక పోతున్నారు. మనం ఈ Act pass చెయ్యడం అంటే అధికారంలో ఉన్నటువంటి వాళ్లు వాళ్లను influenec చేయగలిగిన గ్రామోద్యోగస్థుల జోలికి పోయేది లేదు. అధికారులు పిలిస్తే కూడా రానటువంటి కరణం మునసబులు ఇంకా ఎంతో మంది ఉన్నారు. వాళ్ళని ఏమీ చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంటుంది. ఎవరైతే లోకువగా ఉంటారో, ఎవరైతే అధికార ప్రాబల్యాన్ని సంపాదించలేరో అటువంటి మునసబు కరణాల మీద తీవ్ర చర్యలు తీసుకోడానికి ఇది వినియోగిస్తుంది. అందువల్ల దీన్ని ఏవిధంగానూ pass చెయ్యడానికి వీలులేదని నేను మీ ద్వారా మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను. Village servants ను గురించి కూడా నేను amendment ఇచ్చాను. Village servants ను కూడా ఇందులో కలిపే ప్రమాదం ఉంది. వెట్టి, మోగావి, నీరుగంటి, తలారి వీళ్ళకు, గ్రామోద్యోగస్థుల క్రింద ఉన్న వాళ్లకిచ్చే జీతం కరువు భత్యంతో 18 రూపాయిలు. వీళ్లు మునసబు కరణాల ఇళ్ళ దగ్గర పనులు

చేయకమేకాకుండా పై అధికార్ల పనులన్నీ చేయవలసిన అవసరం ఉంది. ఈ amendment వాళ్ళకు కూడా వర్తింపజేస్తే వాళ్లు ప్రభుత్వపనిసక్రమంగా చేస్తూ తప్పక అధికార్లస్వంత పనులు చేయలేకున్న నెపంతో ఎప్పటికప్పుడు వీళ్ళమీద report లు పంపడానికి లేదా వాళ్ళని suspension లో పెట్టడానికే ఈ amendment అవకాశం ఇస్తుంది అనే విషయం కూడా నేను మీకు మనవి చేస్తున్నాను. దీనివల్ల లంచగొండి ఉద్యోగస్థులకు మంచి ఆయుధాన్ని చేతికిచ్చినట్లవుతుంది. ఏనాడు వాళ్ళపని చేయకుండా ఉంటారో ఆనాడే gross neglect of duty అని suspension లో పెట్టించడానికి మంచి ఆయుధంగా వినియోగిస్తుంది. ఉదాహరణంగా ఒక విషయం చెబుతాను. మునసబు కరణాలు శిస్తువసూలు time లో జనవరినుంచి మార్చివరకూ మూడు నెలలూ చాలా కష్టపడి పని చెయ్యవలసియుంటుంది. ఒకవైపు వసూలు చేస్తూ రెండోవైపు చిట్టా వ్రాసుకోవడం చాలాకష్టమైనపని. వాళ్లు శిస్తులు వసూలు చేసుకుంటూ ఎప్పుడిది అప్పుడు చిట్టా వ్రాయాలంటే అది సాధ్యమయ్యే విషయం కాదు. Engineering Department లో contractor లకు March 31కి Bills pass చెయ్యాలి లేకపోతే డబ్బు allotment లో మిగిలిపోతుంది. అందువల్ల Sub Treasury లో కూడా April 10 తారీకు వరకూ Stamp మార్చకుండా March 31 తేదీ ముద్రవేసి ఇచ్చేటటువంటి విషయం మనకందరకూ తెలుసును. ఇదిచాలినా బాగ జరుగువంటి సత్యం. అటువంటిది మునసబు కరణాలు మూడు నాలుగు నెలల్లో శిస్తులు వసూలు చేసే పరిస్థితిలో ఎప్పటికప్పుడు చిట్టా వ్రాయడం కష్టసాధ్యమైనపని. అలాంటప్పుడు ఏ రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగారికో తహశీలుదారుగారికో కావలసిన కోళ్లు కోడిగుడ్లు పంపకపోతే "ఏ చిట్టా తీయి" అని అది సరిగాలేనప్పుడు misappropriation అని చిట్టాకు ఎందుకుజమకట్టలేదని action తీసుకుంటారు. ఆచరణలో జరిగేదిది, జమాబంది వచ్చినపుడు ముందుగా మార్చిని తయారుచేస్తుంటారు. అందువల్ల ఈ Act లో ఈ amendment వల్ల వాళ్ళపనిలో ఏ చిన్న లోపం ఉన్నా పైలంచగొండి ఆఫీసర్లు వీళ్ళమీద కఠిన చర్యలు తీసుకొనడానికి కారణమవుతుంది తప్ప మరొకరకంగా పనికిరాదు. శిక్షించడానికి ఇప్పుడున్నటువంటివి చాలు.

అందువల్ల ఇటువంటివి ఏదోవున్నది. దీని ప్రకారం శిక్షించవలసినంత వరకు శిక్షించుతూనే ఉన్నారు. ఇంకావాండ్లు ఏమో చేయవలెనని ఒక వైపున గౌరవనీయమైనటువంటి పద్ధతులు అని చెప్పేటి వంశపరంపరంగా వచ్చేహక్కు—అని చెప్పతూ రెండోవైపు వాండ్లమీద శిక్షించవలెననే పరిస్థితి వచ్చేటప్పటికి మాత్రం విపరీతమైనటువంటి హక్కులనుపైనఉండే తహశీలుదారు Revenue Divisional Officer కలెక్టరు, వాండ్లందరికీ ఇవ్వడం అంటే ఇది చాలా చిన్న ఉద్యోగులు అయినవాండ్లకు అన్యాయం చేయడం తప్ప మరిఒకటి ఏమికాదని, మీరు, సొంత్తంగా మంత్రి పదంగాని, పునరాలోచించి—అందులో ముఖ్యంగా గౌరవనీయులు అయినటువంటి సభ్యులు అనేకమంది మునసబు కరణం పనిచేసినవాండ్లు, కష్టనిష్టురాలు, జీతాల బాధలు తెలిసిన ప్రభుత్వ పక్షములో ఉన్నటువంటివారు కూడ, దీనిని పునరాలోచించవలసిన అవసరం ఉంది.

ఒక్కొక్కటిగా చూస్తూంటే పంచాయితీబోర్డు President లు, గ్రామమునసబులు, గ్రామ కరణాలు మిమ్మలను బలపరచి మీకోసం ఎక్కువ కృషి చేశారని అంటు వాళ్ళని వాండ్లకే మీరందరుకూడా ఎసరుపెట్టే ఒక్కొక్క Act ను తీసుకొనివస్తూ పంచాయతీ బోర్డులకు గ్రామ ప్రజానీకానికి ముఖ్యంగా ద్రోహంచేసే ప్యాసుచేస్తున్నాం. అన్యాయం కలుగ చేస్తున్నాం అని చెప్పవలసియున్నది. ఒక్కొక్కటి ఒక్కొకపూట లో ప్యాసు చేస్తూ నిన్నవచ్చేటప్పటికి పంచాయితి బోర్డులకు వచ్చే ఆదాయాలలో తగ్గింపును మూడునిమిషాలలో మనం ఆక్టును ప్యాసుచేశాము. ఈవేళ మళ్ళీ గ్రామోద్యోగస్తులు చిన్న ఉద్యోగస్థులు వచ్చేటప్పటికి గ్రామంమీద వచ్చేఆదాయాన్ని వీటి అన్నిటినికూడా పోగొట్టుతూ ఎవరికైతే నమ్మి గ్రామానికి వీరు సేవచేస్తారు అని పంపారో వాండ్లకే నిజంగా అన్యాయం జరిగే పరిస్థితులలో చేస్తున్నారు. ప్రభుత్వపక్షసభ్యులంతా ఆలోచించవలసిన అవసరంఉంది. ఇది ఏదో మన మెజారిటీ పార్టీ తెస్తున్నాము. మన మంత్రి వర్గం తెచ్చారు కాబట్టి మనం pass చేస్తున్నాం చేయక తప్పదు అని చెప్పేటటువంటి పరిస్థితులలో లేకుండా ఉండాలని కోరుతున్నాను. ఎందుకంటే నిన్న ప్రభుత్వ పక్ష సభ్యులు కూడ కొంతమంది బయటకు వచ్చిన తర్వాత ఇదిఏమిటి? పంచాయితీ బోర్డుల ఆదాయాన్ని తగ్గించేందుకు చేసేయత్నం, అన్యాయమనే చెప్తున్నారు. కాబట్టి తర్వాతవచ్చేది ఏమిఉండదు. ఇప్పుడైనా సరే వారు పునరాలోచించవలసిన అవసరం ఉన్నది. వారుకూడ ప్రభుత్వపక్షం అయినప్పటికి ఇది ఏదో mandateగ వస్తూఉందని, ఓటుచేయడం అనేదికాకుండా వారుకూడా అందరు పాల్గొని మాట్లాడి వాండ్ల హక్కులను కాపాడేందుకు, ప్రస్తుతమంత్రివర్గం దీనిని ఉపసంహరించుకొనేందుకు అందరుకూడా సవరణను వ్యతిరేకించి ఉపసంహరించుకొనేటట్లు చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాక చిన్న గ్రామ నౌకర్లకు ఉపయోగించకుండా చేయవలెనని, దీనిని వ్యతిరేకించవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

SRI B. SANKARAIAH :— అధ్యక్షా, ఇప్పుడు ఈ గ్రామ ఉద్యోగస్తుల మీద అసలు ఈ చట్టంలేకుండానే అనేక మందిని suspend చేయడం జరుగుతోంది. ఇది రహస్యంకాదు. ప్రభుత్వం తరఫున తెలియజేసి ఉంటారు. అందువల్ల దానిని మేము legalise చేయడానికి ఇది తీసుకొని వచ్చాము అనికూడా చెప్పుతూ ఉంటారు. కాని ఇప్పుడు అవిరంగా suspend చేయటంలో ఏరకంగా జరుగుతుందో! ఇప్పుడు నిజంగా duty సరిగా చేయనటువంటి వాండ్లను, డబ్బును అపహరించినటువంటి వాండ్లను నిజంగా suspend చేస్తుంటూరా, లేక అసలు ఎవరికి ఈ రకమైన అన్యాయం జరుగుతూంది, అసలు ఎందువల్ల ఇది జరుగుతుందని ప్రభుత్వం వారు ఇతరంగా ఆలోచించి ఉంటే కనీసం కొన్ని సవరణలు అయినా తెచ్చేవారు. ఇది వరకు ఈ చిన్న సంపర్భంలోనే అనేకమంది తెలియజేశారు. ఇప్పుడు జరిగేటటువంటి

ఈ suspensions అని ఏదో ఒక సాకుపెట్టి అంపలో గ్రామఉద్యోగస్థులలో కూడా వెట్టి, తలారి అటువంటివాండ్లమీదకూడ ఎక్కువగ జరుగుతుందని వాండ్లకు వచ్చేటటువంటి జీతములను 2, 3 నెలలకు కూడా ఇవ్వకుండా ఉన్నారని ఇటువంటివి అన్ని తెలియజేశాం. తరువాత duty సరిగా చేయక ఉండడానికి మొట్టమొదట అన్నిటికన్నా hereditary అనేది తీసివేస్తేనే తప్ప అసలు నిజంగా గవర్నమెంటు ఇచ్చేటటువంటి ఆజ్ఞలను వారుపాటించరు. ఇపుడు ఒకవేళ dismiss, suspend చేసినప్పటికి కూడా ఇంకా ఎవరో తన కొడుకో ఇంకెవరికో ఉద్యోగంవస్తుందనే guarantee ప్రభుత్వం ఇచ్చినంతవరకు కూడ అసలు ఇటువంటి చట్టాలు ఎన్ని చేసినప్పటికి కూడ డ్యూటి చేసేవాండ్ల మీదనే ఈ ఉద్యోగస్థులు చర్యతీసుకోనడానికి తోడ్పడుతుంది గాని, ఇతర విధంగా కాదు. పోయిన చర్చ అయిన తరువాత ఈ రెండు నెలల్లో కూడా అనేక ఉదాహరణలు నేను చూపిస్తాను. నా నియోజకవర్గంలో అలగాని పాడు అనే గ్రామం వుంటే ఎరువులకు అప్పుల ఫారంమీద కరణం సంతకం చెయ్యాలి, సంతకం చేస్తే గాని ఎరువులకు అప్పు ఇవ్వరు అని ఉంది. గ్రామ గ్రామమంతా కూడా ఆపార్టి ఈపార్టీ అనక అన్ని కుటుంబాలు కరణం దగ్గరకు పోయి అడిగినప్పటికి కూడ నేను సంతకం చెయ్యను ఏమి చేస్తారో చేసుకో, పో అన్నాడు. అటువంటివాండ్లకు hereditary right మీరు పెట్టినంతవరకూ మీరుచట్టాలవల్ల అటువంటివారిని ఏమి చేయడంలేము. చేసేవాండ్లంతా కూడా వ్రాటుకూరులో మాకు మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, మమ్ములను ఎందుకో suspend చేశారనేటటువంటి వాండ్లమీద మీరు చర్యలు తీసుకొంటుంటారు. కాదా అని చెప్పి అడిగినప్పటికి కూడ ప్రభుత్వఉద్యోగస్థులు పోయి చెప్పినప్పటికికూడ Tahsildar చెప్పినప్పటికికూడా, ఏమంటారు? నీవు ఆర్డరు ఆవిధంగా వ్రాసిపంపివేస్తే చేస్తాను లేకుంటె నేను చేయను మీరు ఏదైనచేస్తే నేను కోర్టుకు పోతానని చెప్పుతూ ఉంటారు. ఇటువంటివి మీరు తీసుకోనందువల్ల ఆవిధంగా వాండ్ల బాధ్యతను మీరు సరిగా చేయించలేరు. ప్రభుత్వ దృష్టిలోకి ఈ విషయాలు ఎన్నో తీసుకొనివచ్చాము. ఎంతోమంది కావాలని deliberate గా కూడ ఈ విధంగా open గా వచ్చి Collector ముందుకూడా చెప్పుతూ ఉంటారు. ఈ బాధ్యత నిర్వహించవలసిన అవసరం మాకులేదని అటువంటి వాండ్లమీద ఏమైనా చర్యతీసుకున్నారా? మళ్ళి ఇంతఅయిన తర్వాత మీరు అప్పుల ఫారం మీద సంతకం పెట్టండి అని మళ్లి Tahsildar ఒక ఆర్డరు పంపించాడు. ఇంతవరకు రెండు సంవత్సరములనుంచి ఆ గ్రామంలో ఒక రైతుకూడా ఈ ఎరువుల క్రింద అప్పుతీసుకొనే దానికి వీలులేకుండా ఉంది చివరకు ఈ రెండుసంవత్సరాలు ఎంతమంది ఎన్ని గ్రామాలలో చేయగలరు? మొత్తం రైతులంతా ఈ విధంగా రెండు సంవత్సరాలు Collector దగ్గరకు Agricultural Officer దగ్గరకు గ్రామం అంతా కలసి

రెండు సంవత్సరాలు కృషి చేస్తే, ఇపుడు మీరు సంతకం చేయండి అని ఇచ్చారు. ఇటువంటిది ఆ గ్రామంలో ఎంతమంది రైతులు చేయగలరు? అటువంటివి జరగాలంటే వాండ్లు అవిధంగా గవర్నమెంటుకు ఇచ్చిన ఆర్డరులు సరిగా చేయాలంటే వాండ్లు చేయవలసిన విధులు క్రమంగా చేయడానికి ఈ heriditary అనేది అన్నిటికన్నా పెద్దదిగా ఉంది? అందుకు దానిని తీసివేయవలెనని government duty సరిగా నిర్వహించే వాండ్లకే అటువంటి ఉద్యోగాలు ఇవ్వాలి. ఆ ఉద్యోగాలు ఇచ్చినపుడు న్యాయంగా తప్పు చేసినపుడు తప్పును చూపించి ముందుగానే తప్పును నిరూపించకుండా ఏమిలేకుండానే మీరు suspend చేస్తామని తీసుకొంటే పై ఉద్యోగస్తులు అన్యాయం చేయడానికే తోడ్పడుతుంది గాని వాండ్లు duty సరిగా చేసేందుకు తోడ్పడదు. అందువల్ల యీ విషయంలో అన్నిపార్టీలూకూడా government కు సలహాలు ఇచ్చి కనీసం ఇప్పుడైనా వాయిదా వేయించి తరువాత ఆలోచించేటట్లు చేస్తారని కోరుతూ ఉన్నాను.

SRI. N. C. SESHADRI:— అధ్యక్షా, ప్రస్తుతం Revenue మంత్రి గారు తీసుకొనివచ్చిన యీ సవరణను కొంచెం ఈ సమస్యను అంతను ఆమూలాగ్రంగా పరిశీలించి ఈ సవరణ తీసుకొనివచ్చివుంటే బాగుండేదేమోనని అనిపిస్తుంది. ఎందుకంటే ఈ సవరణలలో కొన్ని భాగములు చాలా vague గ ఉండిపోయినాయి. మీరు, గ్రామ ఉద్యోగస్తులు మన సామాన్య ప్రభుత్వ ఉద్యోగస్తుల స్థాయిలో లేకపోయినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ క్రమాన్ని గురించి నటువంటి నిబంధనలను వారికికూడా అనువర్తింపచేయుచున్నారు. అయితే ఇదివరలో గ్రామ ఉద్యోగస్తులను గురించి మాట్లాడినపుడు heriditary rights ఉన్నాయి అని, వాండ్ల పంథా వేరు తరువాత ఈ ప్రభుత్వఉద్యోగస్తుల పంథా వేరు అని చెపుతూ వచ్చారు. అయితే వీరికి ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే అనుకూలాలు లేకుండా శిక్షణ చర్యలు మాత్రం తీసుకొని రావడం అనేది కొంతమట్టుకు అన్యాయమేమోనని తోస్తోంది. అంతే కాకుండా వారికి right of appeal అనేది కూడలేదు. సామాన్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఏదైన శిక్షవిధించినట్లయితే law courtకు appeal చేసుకోడానికి హక్కు ఉన్నది. అయితే గ్రామోద్యోగస్థులకు ఆవిధంగా law court కు పోయే right of appeal లేదు. కలెక్టరు try చేయడం దానిపైన appeal చేసుకుంటే Revenue Board try చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి Revenue Board ఏమి hearing లేకుండానే dispose of చేయడం జరుగుతుంది. కాబట్టి అటువంటి సందర్భములో ముందు ఈ గ్రామోద్యోగస్తుల చట్టమును సవరించి తరువాత ఈ సవరణను తీసుకొనివచ్చి వుంటే బాగుండేది అని నేను భావిస్తున్నాను. రెండవది ఈ amendment కు సంబంధించినంతవరకు ఈ క్లాజులో "the District Collector or the Revenue Officer aforesaid may place any village officer under suspension, pending enquiry" అని ఉన్నది. దీనిప్రకారం District Collector గాని Revenue officer గాని

వీళ్ళను try చేస్తున్నారన్నమాట. వీరే గనుక వాళ్ళను try చేసినట్లైయితే prejudice కావడానికి ఎన్నో అవకాశాలున్నాయి. Revenue department వాళ్ళే charges frame చేసి దాన్ని ఒక Revenue Divisional Officer గాని, కలెక్టరుగాని try చేసినట్లయితే case prejudice కావడానికి అవకాశాలున్నాయి. కాబట్టి "District Collector or Revenue Officer aforesaid may అన్న తరువాత.

MR. DEPUTY SPEAKER:— మీరేమైనా amendment move చేస్తారా లేక............

SRI N. C. SESHADRI:— I am only just suggesting

MR. DEPUTY SPEAKER:—అదంతా ఎందుకు ఇప్పుడు. సమయానికి కావలసింది చెప్పండి.

SRI N. C. SESHADRI:-దానిని hypotheticial గా ఉంటేటే చెప్పుచున్నాను కాబట్టి 'after making a preliminary enquiry satisfying himself that a prima facie case has been made out'' అనేది ఇక్కడ ఉండి ఉంటే బాగుండేది అని నేను భావిస్తున్నాను.

అటు తరువాత "gross neglect of duty disregard of lawful orders'' అని ఇదివరకే ప్రతి పక్ష సభ్యులు మాట్లాడారు ఈ 'gross neglect of duty అనేది ఈ గ్రామోద్యోగస్థుల విషయంలో సరిగా లేదు దానికిగాను ఇప్పుడు Rule 81 under Section 20 of the Act లో "such other duties as they may be required to perform from time to time and maintain such other accounts as may be required by the competent authority from time to time'' అని ఉన్నది. ఇది indefinite గా ఉన్నదన్నమాట. వాళ్లు ఏ duty చెప్పినా చేయవలసి ఉంటుంది. ఈ amendment నేను వ్యతిరేకించడంలేదు గాని ఈ amendment ను తెచ్చేదానికి ముందు ఈ Act ను సమగ్రంగా పరిశీలించి కొన్ని మార్పులు తీసుకవచ్చి వాళ్ళ duties ఏవో, ముందు clear గా define చేసి ఉంటే బాగుండేదని నేను భావిస్తున్నాను. అటు తర్వాత "tampering of records, physical or mental in capacity to discharge the duties or any act involved in breach of peace. అనే దానికి బదులు "Criminal breach or misappropriation and canceal- mént and tampering of records'' అని పెట్టి ఉంటే ఏదో ఒక particular instance ను మనం refer చేసినట్లు ఉంటుంది. ఈ తొందరలు ఏమీ లేకుండా ఉండేది. కాబట్టి ఈ అభిప్రాయాలన్ని మీరు చక్కగా యోచించి ఈ సవరణలు తీసుకవచ్చేటప్పుడు ఇప్పుడు ఈ సవరణలను ప్రతిపాదించి నప్పటికినీ, ఇకముందైనా ఈ Village

Officers Actను సమగ్రంగా పరిశీలించి ఒక comprehensive Act తీసుకువస్తారని ఆశిస్తున్నాను.

SRI L. LAKSHMANA DAS:- అధ్యక్షా, ఈనాడు ఈ రెండవ amendment చూచినప్పుడు నాకు కొంచెము ఆశ్చర్యం కలిగింది. ఎందుకంటే ఈనాడు గ్రామోద్యోగస్థుల పరిస్థితులను మనం జాగ్రత్తగా చూచుకోవలసిన అవసరమున్నది. ముఖ్యంగా Revenue Department, Revenue Board తమ పెత్తనం నడిపించడానికి తమ అధికారాలు చలాయించుకోడానికి ఇవి తీసుకువచ్చారేమో అనే అనుమానం కలుగుచున్నది. అందుచేత ఈ గ్రామ ఉద్యోగస్థుల గురించి వీళ్ళయొక్క duties ఏమో, వాళ్ళపరిస్థితులేవో అవలంబాగమనించి దానికి తగినశాసనముగాని, సవరణ గాని తీసుకురావలసియుంటుంది. ఈబిల్లులో Revenue Departmentలో ఉన్న తాశీల్దారుకు గాని, కలెక్టరుకు గాని వాళ్ళమీద సర్వాధికారాలు చలాయించడానికి అనేక అవకాశాలు కల్పిస్తున్నారు. "gross neglect of duty" అనేది define చేయడం చాల కష్టమైనది. ఏ పెద్ద అధికారికిగాని తనకు ఇష్టంలేనపుడు ఎవరినైన suspensionలో పెట్టవచ్చును. ఉదాహరణకు ఈమధ్యనే మా ప్రాంతంలో జరిగినటువంటి సంగతి చెప్పుతాను. జమీందారీ ఊళ్లో ఉన్న ఒక గ్రామోద్యోగస్థుడు ఈ సంవత్సరం ఆ జమీందారి area గవర్నమెంటుకు వచ్చిన తరువాత ఆ ఊళ్లో 30 వేల రూపాయలు వసూలు చేస్తే, ఇంకా 5 వేలో 10 వేలో రావలసింది వసూలు చేయలేదని, వసూలు సక్రమంగా జరగలేదని రెండు సంవత్సరాలు suspend చేశారు. ఈ కారణంతో అతనిని suspend చేశారంటే చాలా ఆశ్చర్యము, విచారము కలుగుచున్నది. డబ్బు ఏదైన తినిఉంటే తప్పకుండా జైలుకు పంపించవచ్చు. లేక ఇంకేదైన తప్పుచేసి ఉంటే శిక్షింపవచ్చు. కాని అటువంటిదేమి లేకుండా నే ఈవిధంగా suspend చేయడం అనేది ఏ మాత్రం న్యాయమనిపించుకోదు. కనుక కేవలం వాళ్ళను ఉపయోగించుకొని వాళ్ళమీద తమ పెత్తనాన్ని చలాయించడానికే ఇటువంటివి చేస్తున్నారేమోఅనిపిస్తుంది. నిజంగా ఈ గ్రామోద్యోగస్థులు ఆ ఉద్యోగం చేస్తున్నారంటే వారికిచ్చేటటువంటి జీతాన్ని బట్టికాదు. వాళ్ళ తాతలకాలమునుండి వస్తున్న ఉద్యోగం అని అభిమానంతో చేస్తున్నారు. ఈ సందర్భములో ఒక విషయం గమనించండి గ్రామానికి ఏ అధికారి వెళ్ళినప్పటికికూడ ఏ డిపార్టుమెంటువారు వెళ్ళినా ఆగ్రామంలో అతనికి భోజనం మొదలుకొని ప్రతి ఒక్కటి జరుగుతున్నది ఆ గ్రామోద్యోగస్థుని ఇంటివద్దనే అనే సంగతి మరచిపోకూడదు. వారికి ఇస్తున్న జీతమెంత, వాళ్ళు ఎంత ఖర్చుపెడుతున్నారు ఎక్కడనుంచి తీసుకొని వస్తున్నారు, అనేది మనం గమనించాలి. ఇంత వాళ్ళు చేసికూడ, దాంట్లో ఉద్యోగులకు ఏమాత్రం కష్టంగా ఉండినా, వారిని suspensionsలో పెడుతున్నారు కనుక ఇప్పుడు ఈ సవరణ తీసుకొని వస్తున్నారంటే, వాళ్లమీద ప్రభుత్వానికి ఒక అదుపు కలుగ జేయడానికి Revenue Departmentవారికి అవకాశము

కల్గిస్తున్నదనీ మనవిచేస్తున్నాను. ముఖ్యంగా Revenue Divisionnl Officer వారిని suspension లో పెడుతున్నారు. మరల ఆ అధికారే enquire చేయడం జరుగుచున్నది. ఇదిన్యాయమైనపనికాదు. Suspension చేసిన ఆఫీసరు enquiry చేయకూడదు. అతడు విచారించకుండా చేయాలి. ఎందుకంటే, తరువాత ఏదైన case prove కాకుండా ఉంటే ఆ ఉద్యోగస్తుని ఉద్యోగంనుంచి తీసివేస్తే చాలా కష్టాలు వస్తాయి. ఈనాడు ముఖ్యంగా ఒక విషయం గమనించుకోవాలి. గ్రామోద్యోగస్తునికి, తన ఉద్యోగంబట్టి అతనికి పలుకుబడి ఉండడంకాదు. అతడు, గ్రామనాయుడనో, రెడ్డి అనో ఆ ఊళ్లో అతని పలుకుబడి ఉన్నదిగాని అతని ఉద్యోగం బట్టికాదు కనుక అతనికి ఉద్యోగం పోయినంతమాత్రానే అతనికి పలుకుబడిపోతుంది. దానిమూలంగా విచారణతో న్యాయం జరుగుతుంది అనుకోవడం పొరబాటు. కాబట్టి ఈ గ్రామోద్యోగస్తుల విషయం గురించి మనం ఒక సమగ్రమైన శాసనం తీసుకురావడం చాలా అవసరము. ఈనాడు గ్రామోద్యోగస్తులయొక్క duties ఏమో ఖచ్చితంగాచెప్పి, వాళ్ళకుఅధికారరీత్యాఉన్నసంబంధ బాంధవ్యాలు చెప్పాలి. ఈనాడు ఒకటి జరుగుతున్నది. అయిదు మైళ్లుదాటి గ్రామోద్యోగస్తులు వెళ్ళనక్కరలేదని చెప్పుచున్నారుగాని, 10 మైళ్లు, 15 మైళ్ళువరకు వారిని పిలుస్తూంటారు. గాని వారికి T. A. గాని మరేమి allowance గాని ఇవ్వడం లేదు. ఇలాంటి పరిస్థితులలో మనం చాలా జాగ్రత్తగా ఈ గ్రామోద్యోగస్తుల పరిస్థితులను పరిశీలించి సమగ్రమైన విచారణ జరిపించి వారికి ఏ విధమైనటువంటి అన్యాయం జరుగకుండునట్లు ఒక సమగ్రమయిన శాసనాన్ని తీసుక రాకపోవడంచేత వాళ్ళలో ఒక విధమైన నిరాశ, నిస్పృహ కలుగుతున్నది. ప్రభుత్వంపైవాళ్ళకు వ్యతిరేకత కలిగించడాని మధ్యన ఉన్న ఉద్యోగస్తులు కారణభూతులు అనేది గ్రామాలలో తిరుగుతున్న మాలాటివాళ్ళకు తెలుసు. అందుచేత దీన్ని యీరోజునఆమోదిస్తున్నాము. కాబట్టి దీనికి సక్రమమైన శాసనము తయారు చేయటానికి అందు యీ దేశకాలపరిస్థితుల దృష్ట్యా, మనము ఆ విచారణ చేయవల్సివున్నది. బ్రిటిషువారి నాటి నుండో అంతకుముందునుంచో ఉద్యోగస్తులనందరిని తప్పించి అధికారాల నంతటిని తమ చేతులలో పెట్టుకొని వ్యవహారాలు నడిపించారు. అందుచేత మన దేశకాల పరిస్థితులనుబట్టి ప్రజాస్వామ్య సిద్ధాంతముపైన జరుగుతున్న వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని యేవిధంగా యీగ్రామోద్యోగస్తుల పరిస్థితులు బాగు చేయాలి అనేదానికి ఒక సమగ్రమైన శాసనమును తీసుకొనివచ్చి వెంటనేదాన్ని అమలులో పెట్టటానికి ప్రభుత్వము పూనుకోవాలని అంటున్నాను. ప్రభుత్వం యీవిషయములో అశ్రద్ధ చేయరని ఆశిస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

SPEAKER:—Sir, I am sorry to say that we are placed in a rather bad predicament. That is why the whole trouble.

SRI D. KONDAIAH CHOWDARY :— అధ్యక్షా, ఈ బిల్లులోని రెండవ క్లాజును సవరణను గురించి చెప్పడములో ప్రభుత్వానికి కొన్ని సూచనలు మనవి చేయవలసి వున్నది. ఈ క్లాజును draft చేసినవారికేమీ అర్థము కానట్లుగా కన్పిస్తున్నది. ఆ draftsman యొక్క ఉద్దేశ్యముచూస్తే, గ్రామోద్యోగస్తులు కూడా honorary ఉద్యోగస్తులు కారని వారుకూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానమయిన సేవకులన్నే అభిప్రాయముతో యీక్లాజును draft చేసినట్లు కనబడుతున్నది. దీనియొక్క effect ఏమిఅవుతున్నదంటే గవర్నమెంటు ఉద్యోగస్తులకు సర్వీసులలో ఏవిధమైన నిబంధనలు వున్నవో అదేవిధమైన నిబంధనలు యీగ్రామోద్యోగస్తులకు గూడా పొందుపరచ బడివున్నవి. అలాంటప్పుడు పదే పదే వారిజీతాలు హెచ్చించాలని యితర ప్రభుత్వోద్యోగస్తులతోబాటు సమానమైన సౌకర్యాలు కల్పించాలని అడుగుతున్నపుడు కనీసము యీగ్రామ ఉద్యోగస్తుల బిడ్డలకు N. G. O. లతోబాటు వైద్య, విద్యా సౌకర్యాలు కల్పించాలని అన్నపుడు కూడా, అయ్యా, మీరు గవర్నమెంటు ఉద్యోగస్తులతో సమాన status గలవారుకారు మిమ్మలనందరిని గౌరవ ఉద్యోగస్తులుగా చూచుకుంటున్నాము, మీఅందరికిచ్చే జీతము నామమాత్రపు జీతమే, Honorary గా ఏదో allowance క్రిందమీకు నెలనెలకుయిస్తున్నాముఅనేజవాబును యీ ప్రభుత్వము యిస్తున్నది. అట్టి సందర్భములో కేవలము whole time servants కు ఉండే service conditions యీ గ్రామోద్యోగస్తులకు కూడా కల్పించుతూ దీన్ని ఒక శాసనముద్వారా స్థిరపరచడము సబబు కాదని మనవి చేస్తున్నాను. గ్రామోద్యోగస్థులు ఎప్పుడైనాసరే తప్పు చేస్తే ఆయనమీద చార్జిషీటు పెట్టేది ఎవరు అనేది ఆలోచించాలి. గ్రామఉద్యోగి తప్పుచేస్తే Charge Sheet పెట్టేది యింతవరకు జరిగేది it is not the Tahsildar or any other officer but the R. D. O. R. D. O. నోటీసు ఏమని యిస్తారంటే "show cause why you should not be suspended or dismissed" అని ఒకే పర్యాయము మొదటనే నోటీసు యిస్తాడు. తరువాత result ఏ విధంగా వున్నప్పటికిన్నీ యీకార్యక్రమం అంతా ఆయనే చేస్తాడు చార్జిషీటు యిచ్చేది ఆయనేpunish చేసేది అంతాఆయనే చేస్తాడు లేకపోతే ఆయన gross neglect of duty అనిగూడా యిస్తాడు. gross neglect of duty అంటే యీ విషయములో ఒకసంగతి చెప్పదలచాను. 'Duty' అంటే ఏదైనా duty క్రిందకేవస్తుంది. Notice యిచ్చేది ఆయనే. Suspend చేసేదిఆయనే. Enquiry చేయడము ఆయనే తప్పును నిర్ణయించుకోవడము ఆయనే. తీర్పు చెప్పడముగూడా ఆయనే. ఈ కార్యక్రమము అంతా ఒక్కరే జరపడము ఏమాత్రము సబబుగాని, న్యాయముగాని లేదని అంటాను. ఆ ఉద్యోగస్థుని punish చేసినప్పుడు ఆయనకు అపీలుచేసుకోటానికి అవకాశము లేకుండా చేశారు. అదికాకుండా యీబిల్లులోని ప్రతిక్లాజుగూడా ఎంత ambiguous గా యున్నదో చూడండి ఎట్లాగంటే పై అధికారి పిలిస్తే రాలేదు అనేది ఒక neglect of duty

Sri D. Kondaih Chowdary] [27th September 1955.

క్రిందతీసుకోవచ్చు. డబ్బువసూలు చేయకపోతే దానిని neglect of duty క్రింద తీసుకో వచ్చు. ఏ చిన్న పని చెప్పినా చేయకపోతే అది గూడా neglect of duty అనవచ్చు. పై అధికారి prejudice తో ఏ చిన్నపనికి గూడా neglect of duty క్రింద treat చేసి punish చేయవచ్చు. కాబట్టి యీ clause అంతా ambiguousగావున్నది. ఆగ్రామ ఉద్యోగికి mental capacity లేదని R. D. O. భావించినంతమాత్రానగూడా ఆయనను suspend చేయవచ్చు. ఒక వేళ R. D. O. కే mental capacity తక్కువగా ఉండి ఉండవచ్చు. గ్రామ ఉద్యోగికి నిజంగా mental capacity వున్నదా లేదా అనేది తెలుసుకోలేనంతస్థితిలో యీ R.D.O. కే mental capacity లేకుండా ఉండవచ్చు. R. D. O. చెప్పినంత మాత్రముచేత యీ గ్రామ ఉద్యోగిని suspend చేయడమేనా? గ్రామ ఉద్యోగికి mental capacity, physicial capacity ఉన్నదా లేదా అనేది పరీక్షించిచెప్పేది medical officer గాని R. D. O. కాదు. అలాంటిది ఈ R. D. O. putting himself in the position of a doctor. ఆ గ్రామ ఉద్యోగికి mental capacity లేదని తానే నిర్ధారణచేసిpunish చేస్తాడు. ఇటువంటివి జరగడమువల్ల గ్రామఉద్యోగిఒక్కొక్కప్పుడు suffer కావలసినపరిస్థితియేర్పడుతున్నది. కాబట్టి యిటువంటి అన్యాయాలు జరగటానికి అవకాశము యిచ్చే అధికారము యిస్తూన్నారన్నమాట. ఈ R. D. O. ఆగ్రామ ఉద్యోగిని డాక్టరు వద్దకు పంపించినప్పుడు ఆయన పరీక్షచేసి certificate యిస్తే అప్పుడుఆగ్రామ ఉద్యోగిని Mental Hospital కు పంపించడముకద్దు. అట్లాంటిది యీ R. D. O. కు బుర్రలో ఆలోచన లేకుండా రాత్రి పన్నెండు గంట లప్పుడో తనకు ఆ విధంగాతోస్తే ఆఉద్యోగిని వెంటనే ఆలోచనచేయకుండా డాక్టరు వద్దకుపంపి సర్టిఫికేటు తెప్పించకుండానే suspend చేయడము జరిగితే యిది చాలా అక్రమము అంటున్నాను. ఇటువంటి స్వేచ్ఛాధికారము R. D. O. కు ప్రభుత్వము యిస్తున్నారు. ఈవిషయము ప్రభుత్వము గుర్తించాలని అంటున్నాను.

తరువాత యింకొక రకమైన charge పెట్టుతున్నారు. 'Any act likely to involve breach of peace' అని ఉన్నది. ఈనాడు గ్రామాలలో అనేక పార్టీలున్న సంగతి ప్రభుత్వానికి తెలియకపోలేదు గ్రామ ఉద్యోగస్థులకు ప్రజలతో ఎక్కువ సంబంధము వుంటుంది. కమ్యూనిస్టులతో మాట్లాడితే "అదిగో యీ ఉద్యోగి కమ్యూనిస్టుల సహచరుడు" అని ఎవరైనా ఒక పిటిషన్ పెట్టితే, దానికి యే enquiry లేకుండానే suspension order రావడము లేదా, కాంగ్రెసువారి వల్లనో, లేక యితరులవల్లనో గ్రామాలలో అనేక కక్షలు ఉన్నందున అటువంటి పరిస్థితులలో కాంగ్రెసు వారితో మాట్లాడితే కమ్యూనిస్టులకు కోపము. కమ్యూనిస్టులతో మాట్లాడితే కాంగ్రెసు వారికి కోపము. ఈ విధంగా ఉండడమువల్ల యీ గ్రామ ఉద్యోగులు ఈ పార్టీల మధ్యన యిరుక్కుని యిబ్బంది పడుచున్నారు. పై అధికార్లు గ్రామాలలో కక్షలు

సాధించుకోటానికి యీ గ్రామ ఉద్యోగస్థుల మీద లేనిపోని పిటిషనులు పెట్టుతూ ఉంటారు కాబట్టి గ్రామములో ఎవరితో మాట్లాడినా ఏపార్టీ వారితో మాట్లాడినా గ్రామాలలో ఉన్న కక్షదార్ల influenceమూలంగా R. D. O. యీ గ్రామ ఉద్యోగిమీద విచక్షణ లేకుండా prejudice అయి, అన్యాయముగా suspend చేయడము జరుగుచున్నది. ఈగ్రామఉద్యోగి గ్రామములో ఏ పనిచేసినను 'act likely to cause breach of peace' అనేదానిక్రింద చార్జిషీటుయివ్వడము జరుగుచున్నది. గ్రామఉద్యోగి అయినప్పుడు ప్రజలతో సంబంధము పెట్టుకోకతప్పదు, లేకపోతే ప్రభుత్వకార్యములు నెరవేరవు. అందువల్ల ఏవిధంగా చూచినా యీగ్రామ ఉద్యోగిమీద పైఅధికార్ల విరుచుకొనిపడడం, suspendచేయడంజరుగుచున్నది ఈవిషయములో నిజస్థితివిచారించవలసిన బాధ్యత యీ పై అధికారి R. D. O. మీద ఉంటుంది. అలా విచారించక అక్రమ ఆర్డర్లు పంపితే యీ గ్రామఉద్యోగి నష్టపడతాడు. ఈవిషయము ప్రభుత్వము గుర్తించాలి. ఏవేళప్పుడు అయినా ప్రభుత్వ కార్యములకొరకు గ్రామఉద్యోగి కమ్యూనిస్టు పార్టీకి సంబంధముగలవారితో మాట్లాడితే అదిగో నీవు కమ్యూనిస్టుపార్టీ వారితో తిరుగుచున్నావు 'such act may likely to cause breach of peace' అని ఆయనను suspend చేస్తున్నారు. కాబట్టి యిటువంటి స్వేచ్ఛ సర్వాధికారములు sweeping power సామాన్య రెవిన్యూ అధికార్లకు యిస్తూ యీ రూల్సులు frame చేస్తే యిది ఏమాత్రము సబబుకాదని అంటున్నాను. ప్రజలకందరికి అనుగుణంగావుండటానికి, గ్రామాలలో పార్టీలు వుంటున్నప్పుడు యీ గ్రామఉద్యోగులకు సాధ్యముకాదు. ప్రభుత్వ కార్యకలాపాలు ఒక్కొక్కప్పుడు ప్రజలను financial effect అయ్యేవిగా యీ ఉద్యోగి నిర్వహించవలసి వచ్చేసమయములు వుండకపోవు. అప్పుడు ఆఉద్యోగి మీద పిటీషను పెట్టితే న్యాయాన్యాయాలు, నిజానిజాలు తెలియకుండా గ్రామాలలో వున్న వారి influenceవల్లఈరివెన్యూఅధికారి యీగ్రామఉద్యోగిని punishచేయడముఅనేది అన్యాయమని అంటాను. కాబట్టి యీ క్లాజు సరియైనది కాదని నా అభిప్రాయము.

మరొకవిషయము. సాధారణంగా ఒక criminalకేసులో argueచేసేటప్పుడు మొదట preliminary enquiry జరిపినతరువాత, ఆ కేసు విచారణలో రుజువు అయితే నిందితుడుగా నిర్ధారణచేసి శిక్షించడము న్యాయము. అలాకాకుండా ఒక prima facie case రుజువు అయిన తరువాత ఆఉద్యోగిని suspension లో పెట్టడము న్యాయముగా వుంటుంది. కాని ముందుగానే suspension లో పెట్టితే అది ఒక bad effect గా కూడా అవుతుంది. సాధారణంగా క్రిమినల్ కేసులలో యిచ్చే అవకాశము కూడా యీ Village Officersకు యివ్వడములేదు. ప్రభుత్వం యీవిషయమును గమనించాలని అంటున్నాను. బిల్లులో తరువాత 'gross neglect of duty'అనివున్నది.అంటేఏమిటి ఆduty? ఇక్కడ 'duty' అంటే ఏమిటి define చేశారా? Village officers కు

duties define చేశారా? తరువాత యింకా కొన్ని మాటలువున్నవి. అవియేమిటంటే such other duties as may be called upon by the government to do అనేమాటలు వుంచి యీ యాక్టు ప్యాసు చేయబోతున్నారు. Duty అంటే ఏదైనా duty యే. పైఅధికారి పిలిస్తే రాకపోతే, అది duty క్రిందకురావచ్చు. 'duty' అంటే ఏ చిన్నపని అయినా duty క్రిందకే వస్తుంది. పై అధికార్లు ఏదిచెప్పినా చేయవలసిందే కదా. చేయకపోతే అప్పుడు ఏ చిన్నపనికి అయినను duty క్రింద లెక్కకట్టి punish చేసేఅవకాశముఉంది. చేయకపోతే suspension or dismissal. ఇవిరెండే Village Officer మెడమీద axes లాగు చూపబడేవి. కాబట్టి యిటువంటి will and sweeping powers R. D. O. కు యిచ్చివేస్తున్నారు. ఇందులో Revenue officerఅని ఉన్నది. అంటే Revenue Inspector కావచ్చు, Tahasildar కావచ్చు. ఈవిషయములో నేనుచెప్పేది యేమిటంటే R.D.O కు chargesheet పెట్టటము suspendచేయడముdismissచేయడము యీఅధికారాలన్నీ ఒక్కరికే యివ్వటము అవుతున్నది. Charge sheet పెట్టిందిమొదలుకొని enquiry చేసి dismiss చేయటమువరకూ powers యిస్తే ఆయనకు తగినంత mental capacity వున్నదా లేదా అనేది కనుక్కోటానికి పై అధికారి ఉండాలని అంటున్నాను. ఇక్కడ డాక్టరు చేయవలసినపని కూడా ఆయనే చేస్తున్నాడు కాబట్టి, యిటువంటి sweeping powers యివ్వడము అన్యాయమని అంటున్నాను. ఇన్ని యిబ్బందులకు గురిఅవుతున్న యీ village officersకు తగినంత జీతము యివ్వడములేదు. ఇతర ఉద్యోగస్థులతోబాటు village officers కు యిచ్చి, N. G. Os కువున్న conditions of service పెట్టితే అప్పుడు ఫరవాలేదు. ప్రభుత్వము వీరిని honorary ఉద్యోగి అంటూ వీరికి పెట్టే నిబంధనలు N. G. Os. తో పాటు పెట్టుతున్నారు. ఇదిఅన్యాయమని అంటున్నాను. గ్రామంలో గ్రామఉద్యోగస్థులు ప్రభుత్వము వారు యిచ్చే స్వల్పవేతనములతో గౌరవముగా జీవనములు గడుపుకుంటూ ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. తగినంత జీతముయివ్వండి అప్పుడు యేconditions of service వారిమీద ప్రయోగించినను సబబే. కాబట్టి ప్రభుత్వము యీ విషయములో తొందరపడి దీన్ని శాసనము క్రిందకు మార్చుతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పారంపర్యముగా వారు ఉద్యోగాలు నిర్వహిస్తూవస్తున్నప్పుడు యిందాక వారు చెప్పినట్లు ఆకాశము ఊడి పడడములేదుకనుక యిప్పుడు ముంచుకుపోయింది యేమాత్రము. charge sheet పెట్టినప్పుడు ఎత్తుకోవడముతోటే suspension లో పెట్టకుండా వారియొక్క సంజాయిషీకిఅవకాశముయివ్వాలి. తరువాత సంజాయిషీనిపరిశీలించి విచారణచేయవచ్చు రుజువు అయితే punish చేయడము అన్యాయముకాదు. ఈ గ్రామఉద్యోగస్థులు గ్రామాలలో ప్రజలలో ఉండేపార్టీలతో యేవిధంగా కష్టములకు గురిఅవుతున్నారో విచారణ చేయించండి. ఈ బిల్లువారికి ప్రయోగించ తగినదికాదు కాబట్టి యీనిబంధనలు చాలదారుణముగావున్నవి. గనుక యీ నిబంధనలు మార్పు చేయించవలసివున్నది.

నిజానికి enquiry చేసిన తరువాత dismiss చేయటానికిగూడా అధికారము వారిచేతుల లోనేయున్నది. కాబట్టి ఎటూ Village Officer's Actనుగురించి hereditary మొదలైన హక్కుల విషయములుగురించి నిబంధనలకొరకు ఒక సమగ్రమైన బిల్లునుతీసుకొని రావటానికి ప్రయత్నాలు చేయబోతున్నారుగనుక అలాంటి సందర్భములో అన్ని విషయములు చర్చించి, అవసరమైన మార్పులతో ఒకబిల్లుతీసుకొని రాదలచాము కాబట్టి యీబిల్లును ఆపుజేయాలని అధ్యక్షులవారిద్వారా మంత్రిగారికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU:— అధ్యక్షా, ఈ బిల్లు విషయములో మన సోదరులు ఒకవిధమైన అభిప్రాయ భేదములలో పడ్డారని నామనవి. ఈ బిల్లులో ఏమి వున్నదంటే 'District Collector or Revenue officer aforesaid may place any village officer under suspension pending enquiry into charges against him of misappropriation' అని మూడు సెక్షనులలోకూడావుంది. Charges వచ్చిన తరువాత suspension లో పెట్టమని ఉన్నది. చార్జస్ అనేది ఎప్పుడు వస్తుంది? మాగ్రామ Village Munsiff డబ్బుతిని వేస్తున్నాడని నేను వ్రాస్తే అప్పుడు వెంటనే వారిని suspension లో పెట్టుతారా? మామూలుగా ప్రభుత్వమువారికి పిటిషనులు వస్తే దాన్ని వారిక్రింద వుద్యోగస్థులకుపంపి, విచారిస్తారు. prima facie కేసు ఏర్పడితే ఈ విధంగా నీమీద చార్జి ఏర్పడింది "This is the charge against you" అని ఆయనకు నోటీసు పంపిస్తారు. ఆ charge తో కూడా suspension చేస్తారు (Interruption) ఇందులోవున్నది చెబుతున్నాను. మీరువిని దాన్నిగురించి ఏమిచేయాలో చెయ్యండి. "pending enquiry into the charge against him" అది మరచిపోతున్నారు. ఎప్పుడువస్తుంది యీ charge? Enquiry చేయకుండా charge వస్తుందా? అప్పుడు some preliminary enquiry must be made Is it not? కాబట్టి ఏదో enquiry అనేది చేస్తారుగదా? (Interruption) enquiry చేయకపోతే enquiry ఎందుకు చేయలేదో వారినిఅడగండి. నాకు తోచినంతవరకు యీ సెక్షనులో వున్నదేమిటంటే-preliminary enquiry ముందుచేయాలి. Enquiry చేసిన తరువాత charge పెట్టాలి. ఆ chargeతో కూడా "అయ్యా నీమీద charge వచ్చింది కాబట్టి నిన్ను suspend చేశాము" అని చెప్పాలి. దానితరువాత మరల enquiry చేయాలి. Suspend చేసి ఆతనిమీద charge పెట్టిన తరువాత ఆయనకు నోటీసు యిస్తారు. Explanation తీసుకొంటారు. సాక్షులను విచారిస్తారు. వీరి సాక్షులను వారి సాక్షులను అందరినీ విచారిస్తారు. అందుమీదట యదార్థంగా నేరము ఏర్పడితే అప్పుడు ఏదైనా punishment అంటే dismissal గాని reduction గాని ఏదైనా ఒకటి చేస్తారు. నాకు తోచినంతవరకు దీని అర్థము నేను

చెబుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వమువారి అభిప్రాయము చూస్తే charges వున్నవా, లేవా అనేది ఏదీ యోచించకుండా, preliminary enquiry చేయకుండా, ఎవరైనా బాపత్యుగారివంటివారుఒక petition వ్రాస్తే immediate గావారిని suspension చేయడముగా కనబడుతున్నది. ఇదేగనుక గవర్నమెంటువారిఅభిప్రాయమే అయినట్లైతే ఆ అభిప్రాయము తప్పు అని అంటున్నాను. కాబట్టి మంత్రిగారు యీవిషయము చక్కగా స్పష్టముచేస్తే ఈఅభిప్రాయభేదము అంతా పోతుందని అంటున్నాను.

SRI A. VENKATRAMA RAJU: — అధ్యక్షా, మంత్రిగారు తీసుకువచ్చినటువంటి ఈ బిల్లును చాలామంది ఉభయపక్షాల సభ్యులు కూడా చర్చించి, అందులో ఉన్న సాధకబాధకాలను వివరంగా తెలపడము జరిగింది. మనము బడ్జటును చర్చించే సందర్భములో ఈ ఉద్యోగస్తులయొక్క సాధకబాధకాలను, వీరి జీతాలను గురించి మంత్రి గారికి తెలియజేయడము జరిగింది. అయితే 3, 4 సం॥లకు పూర్వము నుంచికూడా ముఖ్యముగా పంచాయితీ బోర్డులలో ex-officio members గా వీరిని మార్పు చేస్తామనిగాని, లేకపోతే వారికి form of functioning లో అసలు ఇవాళ గ్రామోద్యోగస్తులను పెట్టవలసిన అవసరము వున్నదని గాని, ఇదివరకు పద్ధతులు కాకుండా ఒకరకమైనటువంటి democratic functioning కు వీళ్ళను తీసుకరావలసి ఉంటుందని గాని అనేక రకములైనటువంటి అభిప్రాయాలను ప్రభుత్వము తీసుకరాబోతుందని 2,3 సం॥లుగా మనముందుకురావడము జరిగింది. కాని అది ఒకప్రతిపాదనరూపంలోగాని బిల్లురూపంలోగాని మనముందుకురాలేదు. అసలు వంశపారంపర్యంగా ఏర్పడినటువంటి వారిహక్కును సడలించి, ఒక రకమైనటువంటి ఈప్రజాస్వామిక పద్ధతినవాళ్ళుకూడాఆ గ్రామోద్యోగి తన జీవితాన్ని నిర్వహించవలసినటువంటి విధానాలలో మార్పుచేయాల నే దృష్టిని లోపల పెట్టుకొని ఈ స్వరూపంతో దానిని బయటకు తీసుకువచ్చారు అనే అనుమానము ఈబిల్లు కలిగిస్తున్నది. అన్నీ అనుమానాలతోనే దీనిని తీసుకువస్తున్నాము అని మంత్రిగారు అనవచ్చును. కాని నిర్దిష్టమైనటువంటి కారణము చెప్పకుండా, సామాన్యమైనటువంటి హక్కుకూడా వాళ్ళకు ఇవ్వకుండా, అసలువాళ్ళమీద విచారణ జరగకుండా, జరిగిన చర్యను తీసుకువచ్చి, మీముందు పెట్టినప్పుడు తప్పకుండా కొన్ని వూహాలను కలిగించే పరిస్థితులు వారు తీసుకువచ్చేటటువంటి material వల్ల కలుగుతుందని నేను చెబుతున్నాను. గ్రామోద్యోగుల జీవితాల్లో అనేక రకములైనటువంటి అరాచకము లేదు అనేది మేము ఇవాళ చెప్పడానికి సిద్ధంగా లేము. ఉదాహరణకు "రోజులు మారాయి" అనే సినిమాలో కరణముగారినిచిత్రించారు. దానికి బ్రహ్మాండమైనటువంటి సానుభూతివచ్చింది. అలాంటి పరిస్థితులు ఆంధ్రదేశములో వున్నాయా లేవా అంటేవున్నాయి. ఆరకమైనటువంటి అరాచకముకూడ జరుగుచున్నది. ఇవాళ వారు తీసుకువచ్చింది ఈ రోజున ముక్కుకు నూటిగా పోయే ఆఫీసర్లమీదే పని చేస్తుంది అనుకుంటాను. పై ఉద్యోగులు

చేస్తున్నఅక్రమాలను, అరాజకాన్ని ప్రోత్సహించేటటువంటి కొన్నిపద్ధతులకు ప్రయత్నము చేస్తున్నప్పుడు వాటిని అవలంభించే ఉద్యోగి ఎవరైతే ఉంటారో వారికి మాత్రమే ఈ రోజు మీరు ఇచ్చేటటువంటి నిరంకుశమైన అధికారము R. D. O. ల దగ్గరనుంచి ఉపయోగపడుతోందీ అనేది ఈ సందర్భంలో మీ దృష్టికి తీసుకురావలసి అవసరము ఉన్నది. దానికి లొంగి ప్రవర్తించే వాడికి మాత్రం ఇది పనికివస్తుంది లొంగకుండా నికార్సుగా బ్రతకాలనుకొని ఏదో 'చింతచచ్చినా పులుపు చావలేదు' అని పురాతనంగా వున్నవాళ్ళ యొక్క ప్రిస్టేజి కొఱకు ఎవరైనా బ్రతకదలిస్తే వారిమీద R.D. O గారు ఈ ఆయుధాన్ని ఉపయోగిస్తే మాత్రము అందరూ దిగజారే పరిస్థితి మీరుతీసుకొని వచ్చిన సవరణవల్ల ఏర్పడుతుంది. అందుచేత దీనిని చాలా జాగ్రత్తగా పునః పరిశీలించి ఆ ఉద్యోగస్తులు ప్రజాస్వామికపద్ధతిలో functionచేసి గ్రామీణ జీవితంలో ఒక భాగముగా బాధ్యతను నిర్వహించేటటువంటి కొన్ని పద్ధతులు చేయాలి, పంచాయితీలో ఎక్స్ అఫీషియో మెంబర్లుగా లేదా ఏదో ఒక రకమైన బాధ్యత ఉండేటట్లు మార్పుచేయలేమంటే ఇటువంటి Act తీసుకు వచ్చి మీరు చర్చించడము బాగుంటుంది, తప్పితే ఈ రకంగా నిరంకుశమైనటువంటి అధికారాన్ని R. D. O. ల చేతుల్లోపెట్టి అసలు ఇప్పుడు వున్నటువంటి విచారణ చేసుకొనేటటువంటి పద్ధతి సరిగా లేదని నా ఉద్దేశ్యము. R. D. O. చర్యతీసుకుంటాడు, డిప్యూటీ కలెక్టరు దగ్గరకు ఇది అప్పీలుకు పోయిన తరువాత రివెన్యూ బోర్డుకు కూడా పోయి వచ్చిన తరువాత మాత్రమే ఇది పబ్లిక్ కోర్టుకు వెళ్ళాలి అన్నమాట. ఆరకంగా ఉన్నప్పుడే ఏఉద్యోగులైతే, ఏ డిపార్టుమెంటు అయితే చర్యతీసుకుంటారో ఆడిపార్టుమెంటు దగ్గరే మూడు రకములైనటువంటి చర్యలు అపీళ్ళు చేసుకొన్నతరువాత ఇంకా బోర్డుకు పోయేటటువంటి హక్కు, అధికారము. బాధ్యత, అర్హత, ఎంతవరకు వున్నదో చూచుకోవాలి. ఈ పరిస్థితిలో చూచినప్పుడు ఈ రోజున గ్రామోద్యోగులకు ఎంతవరకు స్తోమతువున్నదని మనము పరిశీలిస్తే ఆరకమైనటువంటి అవకాశాలు కూడా దృష్టిలో పెట్టుకున్నప్పుడు చాలా జాగ్రత్తగా పరిశీలించకుండా తొందరపడి దీనిని వెంటనే pass చేయడానికి ఏ మెజార్టి దృష్టిలో పెట్టుకొనో ప్రొద్దుటినుంచి గధ చక్రము దొర్లిపోతోంది కాబట్టి ఇదిమాత్రం ఆగేదేమిటని ఈ పరిస్థితిని ఆలోచిస్తే మాత్రము అసలు ఆంధ్ర దేశములో వున్నటువంటి గ్రామీణజీవితంలో ఒక ప్రధానమైనటువంటి crisis ను మీరు తీసుకువచ్చి పెట్టుతారని, అందువల్ల మంత్రిగారిని తీవ్రంగా పునరాలోచించమని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా, నాముందు చాలామందిసభ్యులు, ప్రతి పక్షమునుంచి ప్రభుత్వ పక్షమునుంచికూడా మాట్లాడినారు. అసలు న్యాయోజ్ఞన ఈ demand ను ప్రతిపాదిస్తున్నారు అంటే గ్రామ కరణములను మునసబు

Sri K. V. S. Padmanabha Raju] [27th September 1955

లను ముందు suspend చేస్తూ తరువాత enquiry చేస్తాము అనేటటువంటిది మనకు బాగా గమనించి ఆలోచిస్తే ఇది మన fundamental rights కు చాలా వ్యతిరేకమని చెప్పి నేను ప్రభుత్వదృష్టికి తీసుకరావలసిన అవసరము ఉన్నది. ప్రాథమికంగా మన పౌరసత్వ హక్కులకుకూడా ఎవరు అయినా ఒకవ్యక్తి తప్పు చేసినప్పుడు ముందు enquiry చేసిన తరువాతనే శిక్ష వేయాలన్నట్లయితే న్యాయంగావుంటుంది కాని తప్పు చేశాడని ముందు శిక్ష వేసి, suspension చేసి, శిక్ష వేసినట్లయితే తరువాత ఎప్పుడో enquiry జరుగుతుంది అని, ప్రభుత్వం చేతులో అధికారము ఉన్నదికదా అని ఇటువంటి పౌరసత్వ హక్కులకు భంగము కలిగిస్తూ ఇటువంటి చర్యలు తీసుకోవడము అనేది చాలా పొరబాటు అని నేను మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దివి కొండయ్యగారు, లక్ష్మణదాసుగారు వారు ప్రభుత్వ పక్షసభ్యులు అయినప్పటికికూడా, చాలా యదార్థమైనట్టి విషయాలను సభముందుకు తీసుకువచ్చారు. నిజముగా గ్రామాలలో జరుగుతూవున్నటువంటి పరిస్థితులు వారి గ్రామాలలో కరణములు, మునసబులు ప్రజలను పెడుతున్న బాధలు వారికి తెలుస్తవి. ఈరోజుల్లో వారు ప్రభుత్వముయొక్క రికార్డులను పాడుచేస్తున్నారని, ప్రజలదగ్గర డబ్బు తినివేస్తున్నారని, మనము వారిని suspend చేయడానికి కారణములు చెబుతున్నాము. ఒకటి మాత్రము మీరు బాగా ఆలోచించాలి. సభ్యులందరికికూడా ఆవిషయముబాగా తెలుసును. ఈరోజు ప్రజలడబ్బు తినేస్తున్నది ఎవరు? 100 వంతులు ప్రజలు డబ్బు పోతోందిఅంటే, అందులో 10 వంతులు మాత్రమే వీళ్లు తినవచ్చునుకాని 90 వంతులు మాత్రం ఈ వేళ వాళ్ళపైనవున్నటువంటి ప్రభుత్వ యంత్రాంగములో జరుగుతున్నటువంటి లోటువల్ల పోతోంది. ఇది ఇవాళ వాస్తవముగా జరుగుతున్నటువంటి విషయం. అందరికికూడా తెలిసినదే. అమాయకంగా ఇవాళ 18 రూపాయలు, 20 రూపాయలు తీసుకు నేజీతగాళ్లు అయినటువంటి గ్రామకరణములు, మునసబుల మీద ఇటువంటి నిర్ణయము ఎందుకు జరుపబోతున్నారో నాకు అర్థము కావడములేదు. వారు చాలా గౌరవనీయమైనవారనియు, చాలామర్యాదగల వారనియు, వారికి ఆనరోరియం క్రింద ఈ రు. 18 లు ఇస్తున్నాముకాని, మరేమీకాదని మన రెవిన్యూ మంత్రిగారు దగ్గరనుంచి అందరూకూడా చెప్పారు. ఇలా వాళ్ళమీద ఇటువంటి చర్యతీసుకునే బదులు వారి వారసత్వపుహక్కును రద్దు చేయండి. ఆవిధంగాచేస్తే నేను చాలా సంతోషించేవాడిని. కాని ఇటువంటి నిర్ణయాన్ని తీసుకోవడము అనేది మాత్రము చాలా అన్యాయమని, మరొక పర్యాయము మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరుఅయినా ఒకరు ఖూనీ చేశారు అనుకోండి, అటువంటి ఖూనీకోరు అయిన వాడిని 'దేశద్రోహ నేరముక్రింద కోర్టుముందుపెట్టి enquiry చేసి సాక్ష్యము దొరికిన తరువాత prosecute చేసి శిక్ష వేయాలిగాని, ఆవిధంగా కాకుండా అతనిమీద చెయ్యి వేయడానికి ప్రభుత్వమునకు హక్కు లేదు. ప్రభుత్వ యంత్రాంగములో పనిచేస్తున్నటువంటి సబార్డినేటు తనహక్కును కోల్పో

తుస్నాడు. ప్రభుత్వము ప్రజాస్వామిక సిద్ధాంతాలకు ఎంతదూరము అయిపోయిందో అనేది ఒకటి మాత్రము మీరుఆలోచించండి. ఇందాక దివి కొండయ్యగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. వారు ఈ బిల్లును drop చేశారు అని చెప్పారు. వారు ఒక పాయింటు చెప్పారు. అది చాలా బాగానేవున్నది. వారి దృక్పథములో ఒకటి వుండవచ్చును. గ్రామ కరణాలు, మునసబులు అనే పదాలు చాలాగౌరవనీయమైనవని మన మంత్రిగారు చెబుతున్నారు. వాళ్ళకు జీతాలు హెచ్చించవలసిన అవసరములేదని చెబుతున్నారు. అందుచేత వారిని మనయంత్రాంగములోనుంచి తప్పించేందుకు ఈ రకమైనబిల్లులు పెడితే తేలిగ్గా వెళ్ళిపోతుంది అని అనుకొనిఉంటారు. కాబట్టి వాళ్ళు drop చేసేవ్యక్తి ఎవరు అయినా వుంటే ఇటువంటి నిర్ణయములు జరగడము అనేదీ మంచిపనికాదు. గ్రామాలలో వున్నటువంటి కరణములు, మునసబులు ఈనాడు ఎంతమంది పేదవాళ్ళువున్నారు ఎంతమంది తిండిలేక మల మల మాడుతున్నవారు ఉన్నారు. ఇవాళ కృష్ణాజిల్లా, గోదావరి జిల్లాలలో ఎంతోమంది, గ్రామకరణములు మునసబులు, డబ్బు వున్నవాళ్ళు వున్నారు గాని, విశాఖపట్టణము శ్రీకాకుళం జిల్లాలలో చాలాపేదవారు ఉన్నారు. ఇక్కడ వున్నవారికి ఒకపూటవుంటే రెండవపూట తినడానికి తిండిలేక అనేక బాధలు పడుతున్నవారు అనేకమంది వున్నారు. మనకు వున్నటువంటి పౌరసత్వహక్కులను కాపాడడానికి మీరు ప్రయత్నముచేయాలి. గాని, ఇటువంటి నిర్ణయములను తీసుకోవడము ఎంతమాత్రము సమంజసము కాదని చెబుతూ దీనిని విరమించుకోవడము చాలా మంచిదని చెప్పి ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, గ్రామోద్యోగులు (Full time) అధికారులు కారని ఒక్కొక్కప్పుడు చెబుతున్నాము. ఒకవైపువారు part time officersఅని చెబుతున్నారు. Full time officers అని ఎవరైతే వుంటారో వాళ్ళపైన విధించినటువంటి నిబంధనలు కూడా కొన్ని రెస్ట్రిక్షన్సు వీరిపై వుపయోగపరుస్తున్నాము. అక్కడ ఈగ్రామోద్యోగులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనే విషయము నాకు తెలుసు. దీనిని సరిదిద్దడానికి మార్గము మాత్రము ఇదికాదు, దానికి ప్రధానముగా వారికి ఇచ్చేటటువంటి జీతాలు ఎంత అని ఆలోచించాలి. తరువాత వాళ్ళకు ఇస్తున్నటువంటి పని ఎంతని ఆలోచించాలి. ఇప్పుడు గవర్నమెంటులో ఎన్నో మార్పులువచ్చాయి. ఎన్నో డిపార్టుమెంటులు ఎక్కువ అయాయి, ఎంతమందో అధికారులు ఎక్కువ అయారు ఇవన్నీచూస్తే ప్రతిపర్యాయము వారిని లెక్కలు పంపమని అడుగుతారు. ఈ సరాసరి లెక్కలు పంపమని అడిగితే ఏ మాత్రము ఆలస్యము చేసినా అతనికి వెంటనే నోటీసు ఇస్తారు. తొలగిస్తామంటారు? Patent గాతయారుచేయాలన్న భూఖామందువారిభూముల లెక్కవిషయం చెబుతున్నాను. ఏ ఆఫీసరు కూర్చున్నా లెక్కలు తయారు చేయాలంటే వాళ్ళు వ్రాసే లెక్కలు అంకెలు వేయడానికి దాదాపు 8 రోజులు పడు

Sri Vavilala Gopalakrishnayya] [27th September 1955

తుంది. దానికి వారికి గుర్తులు ఇస్తాము అంటున్నారు. జమాబందీ దగ్గర కూర్చున్నప్పుడు విన్నాను. 25వ తారీఖునకు లెక్కలు తయారుచేయకపోతే మూడు నెలలు suspend చేస్తాము అని దానిక్రింద సంతకం చేయవలెనన్నా చేశారు. దానిని ఒప్పుకున్నాడు అన్న మాట. కేసుకూడా prove అయినదన్నమాట. Negligence of duty కు మరొకటి అట్లా అనేక points వస్తాయి. నేనుచెప్పాను ఏమయ్యా, మీ మరణశాసనంమీద ఇప్పుడే సంతకం పెట్టుకొంటున్నారేమాఅని, ఇప్పుడు సంతకం చేయకపోతే ఇప్పుడే ఉద్యోగం పోతుంది కాబట్టి సంతకం చేస్తున్నాము అన్నారు. దీనివల్ల కనీసం రేపు ఉద్యోగం పోతుంది అంటున్నారు. ప్రధానమైన కారణం suspend చేయడానికి పిచ్చి ఎక్కింది అని కాని, శారీరకంగా హాజరు కావడంలేదని కాని అంటున్నాను. కొండయ్యగారు చెప్పారు. పిచ్చిఎక్కింది అని ఎవరు నిర్ణయిస్తారు అని మేము అతనిని తొలగించాము అంటున్నారు, దానిని నిర్ణయించే విషయంకూడా ఉన్నది, నిజంగానే పిచ్చిఎత్తి బజారులో తిరుగుతున్నాడనుకోండి, దానికి కావలసిన Section పెట్టుకోవచ్చు. mental incapacity అని, సామర్థ్యం లేక ముసలివాడు అయితే వేరే నేరాలకు జైలులో వుంటే physical incapacity అనికూడా పెట్టుకోవచ్చు Incapacity అనేది ముసలితనం వల్లనైనా రావాలి; పిచ్చిఎత్తడంవల్లనైనా రావాలి, Age limit వాళ్ళకులేదు. Physical in capacity అన్నప్పుడు ఏదైనా కేసులో ఇరుక్కుని జైలుకుపోతే, ఈ సంబంధం లేకుండా, విచారణలేని కారణంగా జైలులోకూర్చుంటే మా లెక్కలకు రావడంలేదు. కాబట్టి ఉంచడమా తీసివేయడమా అంటే ఈలోపుగా enquiry కావాలా, ఇవన్నీ అయితే కాని కాదంటే చిక్కురావచ్చును. అప్పుడు తాత్కాలికంగా తొలగించడానికి ఉపయోగించవచ్చును కాని, అసలు మొత్తంగా all pervading power సర్వాధికారాలు రివెన్యూ ఆఫీసర్లకు ఇస్తే చాలా కష్టంఅవుతుంది. ప్రతి నిమిషము ఒక ఆఫీసరు వెడుతుంటాడు. ఉదాహరణకు Prohibition officer వస్తాడు. కరణంగారిని పిలిచి కుండలు ఎక్కడఉన్నాయి, లెక్క చెప్పమంటాడు. Agricultural officer వచ్చి మీ ఊళ్ళో పంట ఎంత పండినదో లెక్క చెప్పమంటాడు. Central Excise officer వచ్చి పొలం ఎవరిది, పంట ఎంత చెప్పమంటాడు. పోలీసువాడువచ్చి మీ ఊళ్ళోదొంగతనంజరిగింది; ఇల్లు ఎక్కడో చూపించమంటాడు. ఈ లోపుగా ఎవడైనాచస్తాడు. ఇదంతా సంవత్సరంలోగా కాదు. నాకు ఒక ఉదాహరణ తెలుసును. శ్రీనాధుడు చెప్పిన పద్యం అంతా అక్షరాలా అమలు జరిగింది. పిల్లలు పుట్టడం, పశువులమేత, జబ్బు అన్నీ ఒకేసారి వచ్చినాయి అందరూ వచ్చి కూర్చున్నారు. ఒక ఆఫీసరు తరువాత మరొక ఆఫీసరు ఆయన పైకి రిపోర్టు వ్రాస్తాడు. రెవిన్యూ ఇనస్పెక్టరు చెప్పాకుంటే అయినా వింటారు, కాని ఈయన రిపోర్టు వ్రాస్తాడు పైకి, నేను వెళ్ళేటప్పటికి ఎవరూ లేరు, నా duty నేను చేయలేకపోయినాను అని. కనుక తన అసమర్థత అంతా మూటకట్టి వీరినెత్తిన వేస్తారు. వెంటనే డిప్యూటీ కలెక్టరు, ఆలోచనలో ఉన్నది; suspend చేస్తున్నాను

అంటారు. Administration మారుతోంది. మారవలసిందే. పెరుగుతోంది; పెరగవలసిందే. East India Company రోజులలో మాదిరిగా తాసిల్దారు, సబ్ రిజిస్ట్రారు, కలెక్టరు అందరూ ఒకరుగా ఉండే రోజులుకావు ఇవి. అనేకమయిన ఆఫీసులు వస్తున్నాయి. ఇవన్నీ వస్తుంటే lower strata లో మనుష్యులు పెరగడంలేదు. మనుష్యులు పెరగకపోతేమానిరి; ఉన్న వాళ్ళ జీతాలైనా పెరగలేదు. ఇతరులజీతాలు పెరిగాయి, కాని వీరవి పెరగడంలేదు. జవాబుదారీ అంటారు. అంతా unwritten laws క్రింద పనిచేస్తున్నాయి. ఏశాసనంఉండదు. వచ్చినఆఫీసరు మాటవినలేదు కనుక negligenceఅంటాడు, రెండుమార్లు నుంచిరిపోర్టువస్తే మూడవమాటు gross negligence అని suspension అంటారు. ఇప్పుడుఉన్న structure లో గ్రామోద్యోగుల ఇబ్బందులను సమన్వయం చేసుకుని ఏవిధంగా చేస్తే బాగుంటుందో శాసనం తీసుకురావాలి. Free hand ఇచ్చేసి ౩ లక్షలుతీసుకున్న మునసబుగారిని ఏమిచేయకుండా దండంపెట్టి వదలాలని చెప్పడానికి నేను సంసిద్ధంగాలేను. డబ్బుతీసుకువస్తుంటే నడుంగా తీసుకుని జేబులోవేసుకుని పోయినదన్న వాళ్ళను ఏమీచ్చేయవద్దని చెప్పను. రైతులదగ్గర లెక్కతీసుకొని చీటీలు ఇచ్చి అవి ఇచ్చామని వారుకూడా పొరపాటుగా చూపిస్తూ తప్పించుకోడానికి చూసే వారినివదలాలని చెప్పను, వీటన్నింటిని మీరుఏమీచేయలేరు. వారు powerfulగా వున్న చోట్ల వారిని ముట్టుకోరు ఎన్ని లోపాలున్నా అభిమతం కూడా అన్ని చోట్ల మరమేకులు బిగించుకొని కూర్చుంటాడు ఆఫీసరుకూడావచ్చి వారిఇంటికివెళ్ళి భోజనాలుచేసి వెళ్ళిపోతాడు. ఎవరైనా అమాయకుడు, పలుకుబడి లేనివాడు అతని duty అతను చేసుకుంటుంటే, ఆతని నెత్తిన భారం పడుతుంది. ఎవరైనా బయటవాళ్ళు కలుగచేసుకుంటే you must be away from the administrative affair, అంటారు. ఒక ఉద్యోగస్థుని తీసిపారేస్తే రెండవవాడు వచ్చి పలుకడానికిలేదు. క్రిందివాడు చెప్పింది పైవాడు మాత్రం కాదంటాడా? రివెన్యూ ఆఫీసర్ల విషయంలో ఒకటి ఉన్నది, క్రొత్తగా వచ్చిన వాడికి administration తెలియదు. Board's Standing orders వాళ్ళదగ్గరలేదు. కరణాలు మునసబుల్లో వాటిని పాతాలు వప్పచెప్పేవారున్నారు. మీరు ఆపాయింటు చెప్పారు; అట్లాకాదు ఇట్లా వ్రాయాలని చెబుతాడు. ఊళ్ళో శిస్తువేయాలా లేదా అనే సమస్య వస్తే ఎక్కడవున్నా ఎక్కువ మేరకు రేటు వేయాలని అన్నారు. తగ్గిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉన్నది. ఆలోపు మెరక రేటువస్తే unsurveyed గ్రామంలో ఊరిమొత్తం బ్లాకుమొత్తానికి వస్తుంది ఆత్రాపురేటు వేస్తున్నారు. నేడు assessment మార్చకపోయేటప్పటికి డిమాండు అంతా సంతకం చేస్తారు. దాన్ని మారిస్తే administrationలో నాకు మీకుకూడా చిక్కువస్తుంది. ఈఅంకె పొరపాటు పడితే-జిల్లా మొత్తంమీద ఇదివరకే మీరు అంకె పంపించినారు—అందులో పొరపాటు వస్తే tampering అని అనవచ్చు. ఇవన్నీ ఒక్కొక్కసారి, క్రొత్తగా వచ్చిన రివెన్యూ ఇనస్పెక్టరుకు అర్థంకావు. నేను చదువుకొని వచ్చాను,

SriVavilala Gopalakrishnayya] [27th September 1955

పై అధికారిని, నాకు వ్యతిరేకంగా చెబుతావా అని చెప్పి ఆఫీసర్లను disobey చేస్తున్నాడని వ్రాశారు. కాగితం తాసిల్దారు దగ్గరకు పోయింది. తాసిల్దారుకూడా experience లేనివాడే, నిజమేనన్నాడు. డిప్యూటి కలెక్టరు పాతవాడు దొరికాడు ఆయన ఓపికగా చూశాడు. అతడు చెప్పింది కరక్టేనన్నాడు ఎట్లా కరెక్టు అంటే మీరు క్రొత్తగా వచ్చారు; కుర్రవాళ్లు అని బ్రతిమాలి కాగితం తీసివేశాడు. ఈ పద్ధతిలో ముందు ఉద్యోగం నుంచి తీసివేస్తారు, తరువాత విచారణ అంటే ఎవరు లోపలకు రానిస్తారు; మునసబ్ అంటే ఆఫీసులోనికి రానిస్తారు. ఇతరులు గావస్తే వినేవాడుంటాడా? All parties వస్తే ఏ పార్టీలను లోనికి రానిస్తారు? అధికారులలో లంచగొండి అధికారులు ఉంటే విచారణ కోసము తీసివేయాలి అని చెప్పాము, దానికి, దీనికి తేడా చాలావున్నది. అన్నింటిని సరిచేసుకున్న తరువాత అక్కడ కూర్చుని తన బలాన్ని ఉపయోగిస్తాడు. గ్రామాధికారులకు నేను ప్రతితడవ చెబుతున్నాను. గ్రామస్థులతో అన్యోన్యంగా ఉండి వారి క్షేమానికి ఉపయోగపడుతూ వారికి dedicate కాకపోతే, మీ మీద గవర్నమెంటు దెబ్బలు కొడుతుంటే అందరూ సంతోషంగా చూస్తారు, మీరు వారికి కావలసిన లెక్కలు ఇవ్వాలి; వారిలో తలలోనాలుకగా వ్యవహరించాలి; వాళ్ళదగ్గరలంచాలు తీసుకోకూడదు; దానినిమానుకోవాలని ప్రతి plat-form మీద చెబుతున్నాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ సభ ద్వారా, అధ్యక్షులద్వారా వినిపిస్తున్నాను. శిక్షలు వేయడంలో వారితాహతు కూడా చూడాలి. రివెన్యూ డిపార్టుమెంటు లెక్కలలోనే అనేక పొరపాట్లున్నాయి. ఉదాహరణకు ఒకటి చెబుతాను. మా జిల్లాలలో ఒకతను రివెన్యూ తీసుకునేందుకు చీటీ ఇమ్మన్నాడు. "నాపొలం ఇంత ఉన్నది; ఇంత కట్టాలని రశీదుఇస్తే ఆ ప్రకారం డబ్బు ఇస్తాను" అన్నాడు. కరణం చాలా intelligent. నీకు S. No. 196 లో 6 ఎకరాలున్నది దానికి మించుమలే ఇంతడబ్బు ఇచ్చినట్లు వ్రాస్తే ఇతని గొంతుకకు పట్టుకుంటుంది. పొలం లెక్క ప్రకారం ఆరు ఎకరాలన్నీ కొలత ప్రకారం Ac. 5-40 మాత్రమే ఉన్నది. నా దగ్గర తీసుకున్నపుడు ఒప్పుకున్నావు 6 ఎకరాలని; కొలిచి యియ్యాలంటాడు. ప్రక్కవాడి పొలం కొలిస్తేనేకాని ఆరెకరాలు కాదు, సర్వే లెక్కలలో పొరపాట్లున్నాయి. మనకు తెలుసు. రశీదు ఇవ్వనన్నాడు తాసిల్దారు, డిప్యూటి కలెక్టరు ఇవ్వాల్సిందే అన్నారు. ఉద్యోగమైనా మానుకుంటాను కాని ఈ విధంగా వ్రాసి ఇవ్వడానికి వీలులేదు అన్నాడు. ఇస్తే మీరు ఎక్కడా కనిపించరు, మరొక డిప్యూటికలెక్టరువచ్చి 6 ఎకరాలు ఎట్లాఇచ్చావు అని అడుగుతాడు, నాకు పొలంకూడాలేదు తెచ్చి ఇవ్వడానికి అన్నాడు. డిప్యూటి కలెక్టరు, తాసిల్దారు చెబుతున్నా వినడు; dismiss చేస్తాము అన్నారు. అతనిమీద charges ఇంకా ఉన్నాయి. ఈవిధంగాఉంటే పేదసరంగా ఉన్నవాళ్లున్నారు కొందరు అంటారు. ఇది అధికారులు బాగా చూడాలి క్షుణ్ణంగా తెలిసినవారు

న్నారు రివెన్యూ డిపార్టుమెంటులో. వీరందరి సహాయం తీసుకొని administration మొత్తం మార్చడానికి వారి intelligence ఉపయోగించుకోవాలి. ఆ మాదిరి చేయాలి కాని all powerful అధికారాలు ఇవ్వడం న్యాయం కాదని, అవసరమయితే mental and physical incapacity వరకు తీసుకోవలసిందే కాని అంతవరకు ఎక్కువగా తీసుకోవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బిల్లును oppose చేస్తున్నాను.

SRI P. SUNDARAYYA :— ఇప్పటికే 5–10 అయింది. Adjourn చేస్తే బాగుంటుంది.

MR. DEPURY SPEAKER :— ఈ నాటికి సభ వాయిదా వేస్తున్నాను. 29 వ తేదీ ఉదయం 11 గంటలకు సభ సమావేశమౌతుంది.

The House then adjourned.

Appendix.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE (VIDE ANSWER TO CLAUSE (a) OF THE L. A. Q. (STARRED No. 282) S. No. 463.

---

1. Asbestos and Barytes in the Cuddapah, Kurnool and Anantapur Districts;
2. Ceramic materials in the Nellore, Cuddapah, East and West Godavari and Kurnool Districts;
3. Coal in the East and West Godavari Districts;
4. Copper and Lead in the Nellore, Kurnool and Guntur Districts.
5. Diamonds in the Anantapur and Krishna districts;
6. Gold in the Chittoor district;
7. Graphite in the East and West Godavari and Visakhapatnam districts;
8. Gypsum in the Nellore district;
9. Iron-ore in the Krishna district;
10. Kyanite in the Nellore district;
11. Limestones in the East and West Godavari, Guntur, Krishna and Ceded districts;
12. Manganese-ore in the Srikakulum district;
13. Mica in the Nellore, Visakhapatnam and West Godavari districts;
14. Natural gas in the East Godavari district;
15. Slate at the Kurnool and Nellore districts; and
16. Tile clay in the Srikakulam district.

APPENDIX

(*VIDE*:—ANSWER TO UNSTARRED QUESTION No. 883 S. No. 33 BY SRI M. RAJESWARA RAO, M. L. A.)

Clauses (*a*), (*b*), (*c*)—

(a):—Statement showing total length of (i) State Highways and (ii) National Highways in each of the districts as on 31st March 1953 and 31st March 1955.

Serial number and Name of district.	State Highways as on 31st March 1953.	State Highways as on 31st March 1955.	National Highways as on 31st March 1953.	National Highways as on 31st March 1955.
(1)	(2)	(3)	(4)	(5)
1. Srikakulam ...	38	38	134	134
2. Visakhapatnam ...	...	...	129	129
3. East Godavari ...	37	37	85	85
4. West Godavari ...	47	47	47	47
5. Krishna ...	78	78	94	94
6. Guntur ...	108	108	99	99
7. Nellore ..	102	102	136	136
8. Cuddapah ...	161*	161*	...	...
9. Kurnool ...	327	418	54	54
10. Anantapur ...	253	253	106	106
11. Chittoor ...	121	121	53	53
Total ...	1,272	1,363	937	937

* Inclusive of one mile of Cuddapah District Board.

(b):—Statement showing the total length of (i) State Highways and (ii) National Highways in each of the Taluks of Krishna district as on 31st March 1953 and 31st March 1955.

Serial number and name of taluk.	State Highways as on		National Highways as on	
	31st March 1953.	31st March 1955.	31st March 1953.	31st March 1955.
(1)	(2)	(3)	(4)	(5)
1. Bandar ...	18	18	...	...
2. Gudivada ...	29	29	...	...
3. Divi ...	2	2	...	...
4. Nuzvid ...	1	1	5	5
5. Gannavaram ...	16	16	13	13
6. Kaikalur ...	...	...	...	...
7. Vijayavada ..	12	12	28	28
8. Nandigama ..	...	...	48	48
9. Tiruvur ...	...	..	...	...
Total ...	78	71	94	94

(c):—Statement showing the total amount spent on (i) State Highways and (ii) on National Highways in each of the districts during the financial years 1953-54 and 1954-55.

Serial number and name of district.	State Highways.		National Highways.	
	1953—54.	1954—55.	1953—54.	1954—55.
(1)	(2)	(3)	(4)	(5)
1. Srikakulam	1,22,886	1,21,402	4,56,434	5,47,269
2. Visakhapatnam	...	...	12,25,947	3,46,067
3. East Godavari	3,25,239	1,04,284	5,19,943	3,49,712
4. West Godavari	5,36,775	1,15,839	3,14,874	2,27,063
5. Krishna	9,66,369	3,68,006	6,98,909	4,35,679
6. Guntur	4,82,725	2,94,118	8,09,061	3,40,835
7. Nellore	4,81,431	3,77,691	15,31,569	7,41,830
8. Cuddapah	5,07,955	6,11,523	...	..
9. Kurnool	10,02,037	12,53,793	6,85,461	4,80,309
10. Chittoor	2,78,416	5,53,966	32,643	5,88,659
11. Anantapur	3,39,357	6,40,020	1,74,996	6,91,602
Total ...	50,43,190	44,40,642	64,49,837	47,49,025

Clause (*d*):—Information is not readily available as the accounts are not maintained talukwise.

APPENDIX.

Comparative Statement showing the number of Boarding grants sanctioned in 1953—54 and 1954-55 (Grants in 1953—54) Krishna District.

Vide answer to items (a) and (b) of the Legislative Assembly Question No. 962 (S. No. 35) Unstarred.

Serial number.	Name of the Hostel.	Grants in 1953—54.						Grants in 1954—55.				
		Scheduled castes.		Backward classes.								
		Number.	Grants.	Number.	Grants.	Total	Amount.	Scheduled Castes.	Backward Classes including addl. Grants.			Total.
(1)	(2)	(3)	(4) Rs.	(5)	(6) Rs.	(7)	(8) Rs.	(9)	(10)	(11) Rs.	(12)	(13) Rs.
1.	Adimavasula Boys Hostel, Vijayawada,	35	5250	—	—	35	5250	35	—	—	35	5250
2.	Yerukula Boys, Girls Hostel,	49	7350	—	—	49	7350	49	5	—	54	8100
3.	St. Francis Aid Andhra Boarding Home, Masulipatnam,	44	6600	—	—	44	6600	44	—	—	44	6600
4.	Sri Thakkarbaba Adivasi Hostel, Nandigama.	16	2400	—	—	16	2400	16	3	—	19	2850

APPENDIX.

[*Vide*—Answer to unstarred Question No. 974 (S. No. 36) by SRI M. RAJESWARA RAO., M.L.A.]

STATEMENT I.

Particulars of Co-operative Societies of all kinds in Andhra State as on 30th June, 1954.

Name of the district. (1)	Total number of co-operative societies of all kinds. (2)	Membership of the societies shown in column (2) (3)	Total assets of the societies shown in column (2). (Rupees in thousands). (4)	Total working capital of the societies shown in column (2) (Rs. in thousands). (5)	Reserve Fund invested by societies in the Central Banks (Rs. in thousands). (6)
1. Anantapur ..	704	76,090	19,105	21,373	606
2. Chittoor ..	712	83,392	4,59,146	57,154	739
3. Cuddapah ...	744	52,383	19,629	13,237	137
4. East Godavari.	1,541	275,001	40,507	44,235	1,185
5. West Godavari	990	179,364	26,052	30,664	648
6. Guntur ..	1,349	146,677	30,753	31,102	530
7. Krishna ...	1,466	180,454	65,558	88,515	956
8. Kurnool ..	835	72,189	11,094	11,590	239
9. Nellore ..	1,040	79,899	19,149	18,729	275
10. Srikakulam ...	791	79,844	14,077	11,181	164
11. Visakhapatnam	864	130,302	31,139	33,630	1,023

STATEMENT II.

Particulars of Harijan and other Backward class societies in Andhra State as on 30th June, 1954.

Name of the District. (1)	Total number of societies in the State. (2)	Membership of these societies. (3)	Total assets of these societies (Rupees in thousands). (4)	Total working capital of these societies (Rupees in thousands). (5)	Reserve fund invested by the societies in the Central Banks. (6)	Lands leased out to these societies (in acres). (7)
1. Anantapur ..	26	1,407	45	73		...
2. Chittoor ...	10	432	13	20		..
3. Cuddapah ...	6	285	19	27		...
4. East Godavari.	323	33,129	272	328	Not available	5,554
5. West Godavari	66	9,000	757	137		2,827
6. Guntur ...	285	23,277	79	248		29,697
7. Krishna ...	334	31,373	31	88		8,965
8. Kurnool ...	15	1,168	29	41		...
9. Nellore ..	120	6,161	73	143		1,352
10. Srikakulam ...	32	10,390	74	122		...
11. Visakhapatnam	21	8,319	103	155		..

APPENDIX

[Vide answer to unstarred Question No. 1131 (S. No. 40) at Page 247 supra.]

47 Miscellaneous Department a Labour I Harijan Welfare De-Department.	Allotment for 1954—55. Rs.	Total Balance. Amount surrendered. Rs.
(i) Postwar Reconstruction schemes included in the Five Year Plan.		
A. DIRECTION :		
Voted.		
Travelling Allowances to mebers of the Harijan Welfare Committee.		
Total A Direction.		
B. DISTRICT STAFF :		
(1) Pay of Officers.		
(2) Pay of Establishment.	9705	Nil.
(3) (a) Allowances.		
T. A. and other compensatory allowances.	12600	205— 8—0
(b) Dearness Allowance.	3567	Nil.
(4) Office contingencies.	..	..
Service Postage.	..	..
Other charges.	760	Nil.
Dearness allowance to Menials.	260	50— 3—0
Total B. District staff :		
C. Communities eligible for help by the Harijan Welfare Department —Education—Voted.		
(a) Pay of Establishment.	43449	Nil.
(b) Travelling allowances T. A. and O. C. A	941	255—11—0
(iii) Dearness allowance	17960	Nil.
(3) Office contingenciss and other charges.		
Rents.	1800	Nil.

Books and Periodicals. Other charges midday meals.	64100	7466—11—0
(4) Construction and repair of school buildings.	1920	Nil.
(5) Scholarships and schooling charges.		
Scholarships and stipends including scholarships of other departments.		
(i) Converts.		
(ii) Non-converts.		
Clothing of Boys and other schooling charges :		
(i) Converts.		
(ii) Non-converts.		
Payment of examination fees :		
(i) Converts.		
(ii) Non-converts.		
Schooling charges.		
Compensation to Universities. Secondary Schools Elementary Schools.		
(6) Equipments for schools.	2450	Nil.
(7) Maintenance of Hostels, Girls Hostel at Anantapur. ..	7990	Nil.
Pay of Establishment. T. A. and O. C. A. Dearness Allowance. Dearness Allowances to menials.		
(8) Grants in aid.		
Boarding grants. (i) Converts. (ii) Non-converts.		
Total C communities eligible for help by the H. W. Department Education:		

	Allotment for 1954-55. Rs.	Amount surrendered. Rs.
D. Communities eligible for help by the H. W. Dept, Public Health voted.		
(1) Construction and repair of wells, pathways, Burial grounds ..	4250	Nil.
(2) Grants towards half the cost of acquisition of house sites-for Adi-Dravidas ...	30,000	19,950—8—5
F. Reclamation of Sugalis and Yenadies:		
(1) Pay of Establishment T. A. and O. C. A., Dearness Allowance.	1720	478—0—0
(2) Construction and repair of school buildings.		
(3) Scholarships, schooling charges and contingencies.	5366	1,413—3—0
Total F. Reclamation of Sugalis and Yenadis.		

II. CONCESSIONS TO BACKWARD CLASSES SCHEMES INCLUDED IN THE FIVE YEAR PLAN.	Allotment for 1954-55. Rs.	Amount surrendered. Rs.
Scholarships.		
Compensation to Universities.		
Examination Fees.		
Boarding Grants.		
Discretionary grants.		
Total II concessions to Backward Classes.		

APPENDIX

[Vide answer to Unstarred Question No. 39 (710) asked by Sri Pragada Kotaiah at the Meeting of the Legislative Assembly held on 27th September 1955, page 250 supra.]

Statement showing details of the Cess Schemes sanctioned in the state.

(a) During 1955-56 a sum of Rs. 10 lakhs was sanctioned for the scheme for payment of rebate on sales of handloom cloth.

(b) Note on the progress made in the implementation of the Cess Fund Schemes during 1953-54 and 1954-55—

(1) *Scheme No.* 1 :—Admission of more weavers into co-operative fold ;

Up to 31 March 1955, 14,858 outside weavers were admitted into weavers' co-operatives as against 15,000 weavers proposed to be admitted under the Revised Scheme for 1953-54 and 1954-55 by advancing Rs. 3,62,485 towards share capital loans.

(2) *Loans towards working capital of Primary Weavers' Co-operative Societies* :— The entire amount of Rs. 25,00,000 sanctioned by the Government of India has been placed at the disposal of the Andhra Co-operative State Bank to Finance Weavers' Co-operative Societies through Central Banks at a rate not exceeding Rs. 200 per new loom admitted.

(3) *Loan to the Andhra Handloom Weavers' Co-operative Society*:—The sum of Rs. 19 lakhs sanctioned to the Andhra Handloom Weavers' Co-operative Society by the Government of India was disbursed to the Society.

(4) *Loan to the Andhra Co-operative Spinning Mills, Ltd., Guntakal*:—The question of modification of the conditions governing the disbursement of the loan of Rs. 10 lakhs sanctioned by the Government of India to the Andhra Co-operative Spinning Mills, Ltd., Guntakal, is under consideration of the Government of India.

(5) *Expansion of the organization of the State Society for Marketing Propaganda* :—Up to 31st March 1955, 71 selling units within the State, six Central Depots and four Inter-State Depots were opened. Four mobile vans were purchased and placed at the disposal of the Andhra Handloom Weavers' Co-operative Society for the popularization of handloom fabrics. Four Regional Marketing Officers were appointed for the promotion of marketing.

Publicity for handloom fabrics is being done by means of advertisements in newspapers, participation in exhibitions and elocution competitions, etc.

(6) *In roduction of techinical improvements* :—Standardization committees for all the districts have been constituted, six technical assistants have been appointed, 2,994 standard reeds, 42 sets of devices to regulate picks, 22 warping machines, 309 fly shuttle looms and 48 pedal looms have been distributed to selected societies.

(7) *Starting of Dyeing Units* :— Orders have been placed for purchase of machinery required for two modern dye units proposed to be opened at Yemmiganur in Kurnool District and Eluru in West Godavari District.

(8) *Awarding of prizes for best designs*.— The Andhra Handloom Weavers' Co-operative Society incurred an expenditure of Rs. 1,260 on this item.

(9) *Pattern making factories* :—Three factories have been opened at Mangalagiri, Pullampet and Eluru and places for the opening of the remaining five factories have also been selected.

(10) *Peripatetic demonstration parties*:—Seven demonstrators have so far been appointed.

(11) *Rebate on sale of handloom cloth*:—A sum of Rs. 9,96,948 was sanctioned up to 31st March 1955 to Primary Weavers' Co-operative Societies, the Andhra Handloom Weavers' Co-operative Society and Fair Ptrice Shops towards reimbursement of rebate allowed by hem on sales of handloom cloth.

(12) *Supervision*:—Six Senior Inspectors have been appointed for the organization and supervision of Weavers' Societies.

(13) *Subsidy for housing colony for weavers* :— A subsidy of Rs. 50,625 was paid to the Yemmiganur Weavers' Co-operative Society to cover 50 per cent of the subsidy admissible in respect of 81 houses already completed.

(14) *Subsidy to the Andhra Co-operative Spinning Mills*:- The amount of Rs. 58,551-9-0 sanctioned by the Government of India as subsidy was paid to the Andhra Co-operative Spinning Mills, Limited, Guntakal.